నవతెలంగాణ

1

మెదక్, సంగారెడ్డి, సిద్దిపేట

బుధవారం 25 జనవరి 2023

కంటి వెలుగు కార్యక్రమ సందర్శన



నవతెలంగాణ-అక్కన్నపేట

అక్కన్నపేట మండలం రామవరం గ్రామంలో ఎంపీటీసీ లింగాల శ్రీనివాస్ కంటి వెలుగు కార్యక్రమాన్ని మంగళవారం సందర్శించారు. ఈ సందర్భంగా కార్యక్రమ విశేషాల గురించి డాక్టర్లను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కంటి వెలుగు పేద ప్రజల బతుకుల్లో వెలుగుగా మారిందని అన్నారు. ఈ కంటి వెలుగును తప్పనిసరిగా ప్రజలకు ఉపయోగించుకోవాలని తెలియజేశారు. ఏదైనా కళ్ల సమస్య ఉన్నవారు పరీక్షలు చేయించుకొని డాక్టర్ల సూచన మేరకు కళ్లద్దాలు వాడాలని అన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ వినోద్ రెడ్డి, ఏఎన్ఎం జ్యోతి, ఆశాలు, తదితరులు పాల్గొన్నారు.

యునాని వైద్య శిబిరానికి విశేషస్పందన



నవతెలంగాణ-పుల్కల్

సంగారెడ్డి జిల్లా పుల్కల్ మండలం సింగూరు ప్రాథమిక ప్రభుత్వ పాఠశాలలో మంగళవారం యునాని వైద్య శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు వైద్య పరీక్షలు నిర్వహించారు. యునాని వైద్యులు డాక్టర్ రజాక్ 150 మంది విద్యార్థులకు వైద్య పరీక్షలు నిర్వహించి 38 మంది విద్యార్థులకు మందులు అందజేశారు. కార్యక్రమంలో యునాని ఫార్మసిస్ట్ డి. జ్యోతి, పాఠశాల హెడ్ మాస్టర్ దయాకర్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

8వ వార్డులో పాఠశాలను ప్రారంభించిన మంత్రి



నవ తెలంగాణ-సిద్దిపేట

రాష్ట్ర ఆర్థిక, వైద్య ఆరోగ్య శాఖ మంత్రి హరీశ్‌రావు 8వ వార్డ్‌లో నూతన ప్రాథమిక పాఠశాల భవనం ప్రారంభోత్సవం చేయడం సంతోషంగా ఉందని వార్డ్ కౌన్సిలర్ వరాల కవిత సురేష్ అన్నారు. మంగళవారం ఆమె మాట్లాడుతూ 8వ వార్డ్ లోని సంతోష్ నగర్, ఎన్జీవో స్ కాలనీ లు కలిపి సుమారు రూ.50 లక్షల బీటీరోడ్లకు నిధులు మంజూరు చేసి, శంకుస్థాపన చేశారని తెలిపారు. వార్డ్ ప్రజల తరుపున మంత్రికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

ఎల్లమ్మ కల్యాణంలో పన్యాల



నవ తెలంగాణ-దుబ్బాక

అక్బరుపేట భూంపల్లి మండలం పోతారెడ్డిపేట గ్రామంలో జరుగుతున్న రేణుకా ఎల్లమ్మ, జమదగ్ని కల్యాణ మహోత్సవంలో టీపీసీసీ ఉపాధ్యక్షుడు డా.పన్యాల శ్రవణ్‌కుమార్‌రెడ్డి మంగళవారం పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆయన వెంట కాంగ్రెస్ జిల్లా నాయకులు ఏలూరి కమలాకర్,అందె రాజిరెడ్డి కొత్త దేవి రెడ్డి ఉన్నారు.

దేవాలయాలకు విరాళం



నవతెలంగాణ-మద్దూరు

మండలంలోని రేబర్తి గ్రామంలో నిర్మిస్తున్న బీరప్ప గుడికి రూ.50 వేలు, మాతమ్మ గుడికి రూ.25 వేలు విరాళంగా అందించినట్లు రేబర్తి, వంగపల్లి గ్రామాల ఎంపీటీసీ కూరెల్ల రాజు గౌడ్ మంగళవారం విలేకరులకు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామంలో నిర్మిస్తున్న బీరప్ప, మాతమ్మ దేవాలయాలకు తనవంతు విరాళంగా రూ.75 వేలు ఇచ్చినట్లు తెలిపారు. కార్యక్రమంలో మాజీ ఎంపీపీ బెల్లపు యాదయ్య,మాజీ సర్పంచ్ బొమ్మగాని శివయ్య గౌడ్, బిజెపి పార్టీ మద్దూరు మండల అధ్యక్షుడు నాలుసాని భాస్కర్ రెడ్డి,కురుమ సంఘం నాయకులు ఉప్పలయ్య, ఓజ్జల రాజయ్య ఈరి యాదయ్య, ఈరి లింగయ్య, కూరెల్ల కిరణ్, తదితరులు ఉన్నారు

పవన్ కల్యాణ్‌కు స్వాగతం



నవ తెలంగాణ-సిద్దిపేట

కొండగట్టుకు రాజీవ్ రహదారి నుంచి వెళ్తున్న జనసేన అధ్యక్షుడు పవన్ కల్యాణ్‌కు జనసేన పార్టీ సిద్దిపేట నియోజకవర్గ కోఆర్డినేటర్, పవన్ కళ్యాణ్ ఫాన్స్ రాష్ట్ర అధ్యక్షులు దాసరి పవన్ ఆధ్వర్యంలో రంగదంపల్లి చౌరస్తా వద్ద పూల మొక్క ఇచ్చి స్వాగతం పలికారు. పవన్ కళ్యాణ్ వస్తున్నడని తెలుసుకున్న కార్యకర్తలు, అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. అభిమానులకు పవన్ అభివాదం చేస్తూ వెళ్లిపోయారు.

ఘనంగా మార్కేండయ జయంతి



నవతెలంగాణ-బెజ్జంకి

మండల కేంద్రంలోని మార్కేండయ ఆలయంలో ఆయన జయంతి వేడుకలను మంగళవారం స్థానికులు వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్ ద్యావనపల్లి మంజుల దంపతులు ప్రత్యేక పూజలు చేసి దర్శించుకున్నారు.


ఉప సర్పంచ్ చెక్ పవర్ రద్దు



నవతెలంగాణ-నంగునూరు

గ్రామ పంచాయతీ బిల్లుల చెల్లింపుల చెక్కులపై సంతకం చేయుటకు ఇబ్బందులకు గురి చేస్తున్నందున నంగునూరు ఉపసర్పంచ్ దాసరి చంద్రకళ చెక్ పవర్ రద్దు అయిందని ఇంచార్జి ఎంపీడీవో వేణుగోపాల్ తెలిపారు. జిల్లా పంచాయతీ అధికారి ఆదేశాను సారంగా మంగళవారం ఇంచార్జి ఎంపీడీవో ఆధ్వర్యంలో నంగునూరు గ్రామపంచాయతీ పాలకవర్గం ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేశారు. గ్రామపంచాయతీ చెక్కులపై రెండవ సంతకం చేయుటకు నూతనంగా వార్డు సభ్యురాలు దేవులపల్లి శోభ కనకయ్యలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో యంపీటీసీ కోల సునీత మహేందర్ గౌడ్, మండల కోఆప్షన్ సభ్యుడు యం.డీ రహీం ఫాషా, పంచాయతీ కార్యదర్శి చంద్రకళ, వార్డు సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

బడి పంతుళ్లకు పదోన్నతులు, బదిలీలు



నవతెలంగాణ-మెదక్ ప్రాంతీయ ప్రతినిధి

బదిలీల కోసం మండలాలవారీగా ఎంత మంది ఉపాధ్యాయులు ఉన్నారో లెక్క తీయడంతో పాటు పదోన్నతి పొందే వారి జాబితాను రూపొందించారు. మెదక్ జిల్లాలో 537 ప్రాథమిక పాఠశాలలు, 183 ప్రాథమికోన్నత పాఠశాలలు, 242 ఉన్నత పాఠశాలలు కలిపి 1062 స్కూల్స్ ఉన్నాయి. ఈ జిల్లాలో 1626 పోస్టులు మంజూరవ్వగా 348 పోస్టులు ఖాళీగా ఉన్నాయి. 281 మంది పదోన్నతులు పొందనున్నారు. సిద్దిపేట జిల్లాలో మొత్తం 4837 మంది ఉపాధ్యాయ పోస్టులకు గాను 4142 మంది పనిచేస్తున్నారు. వీరిలో 364 మంది ఉపాధ్యాయులు పదోన్నతి పొందనున్నారు.

సంగారెడ్డి జిల్లాలో 864 ప్రాథమిక, 199 ప్రాథమికోన్నత, 203 ఉన్నత పా ఠశాలలున్నాయి. వీటిల్లో 6128 మం ది ఉపాధ్యాయులున్నారు. ఈ ప్రక్రియలో 2293 పోస్టు లు మంజూరవ్వగా 344 మంది పదోన్నతి పొందే అవ కాశముంది. బదిలీలు, పదోన్నతులకు సంబంధించి ఈ నెల 28, 29, 30 తేదీల్లో ఆన్‌లైన్ పద్ధతిలో దరఖా స్తుల్ని స్వీకరిస్తారు. దరఖాస్తుల స్వీకరించిన తర్వాత ఉపాధ్యాయులు అప్పీళు చేసుకోవచ్చు. జిల్లా, ప్రాంతీ య, రాష్ట్ర స్థాయిలో అప్పీళ్లకు వచ్చాక వాటిని 15 రోజు ల గడువులోపు పరిష్కరించనున్నారు. మూడు జిల్లాల విద్యా శాఖ అధికారులు బదిలీలు, పదోన్నతులకు సంబం ధించిన ప్రక్రియను సవ్యంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు చేస్తున్నారు. ప్రభుత్వం జారీ చేసే మార్గదర్శకాల ప్రకారం ఉపాధ్యాయుల బదిలీలు జరుగుతాయని డీఈఓ రాజేష్ తెలిపారు. ప్రధానోపాధ్యాయులు ఐదు సంవత్సరా లు, ఉపాధ్యాయులు ఎనిమిది సంవత్సరాలుగా ఒకే చోట పనిచేస్తే తప్పని సరిగా బదిలీ చేయాలి. ఇలాంటి వారు మూడు జి ల్లాల్లో ఎంత మంది ఉన్నారనేది ఇప్పటికే డీఈఓ కార్యాలయాల్లో జాబితాలు సిద్ధం చేసి ప్రకటించా రు. బదిలీ చేసే జాబితాల్లో ఉపాధ్యాయుల పేర్లు లేకపోతే పరిశీలన కోసం దరఖాస్తు చేసుకునే వీలు కూడా ఉంది. ఈ నెల 27 నుంచి మార్చి 4 లోపు బదిలీలు, పదోన్నతుల ప్రక్రియ పూర్తి చేయాలని ప్రభుత్వం ప్రకటించినందున ఈ దిశగా విద్యా శాఖ కసరత్తు చేస్తుంది. బదిలీల తంతు పూర్తయిన తర్వాత వెంటనే ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, తర్వాత అర్హులైన ఎస్‌జీటీ, భాషా పండింతులకు స్కూల్ అసిస్టెంట్లుగా పదోన్నతులు కల్పిస్తారు.



పంతుళ్ల బదిలీలు, పదోన్నతులకు సంబంధించిన షెడ్యూల్ వచ్చేసింది. సంగారెడ్డి, మెదక్, సిద్దిపేట మూడు జిల్లాల్లోనూ విద్యా శాఖ ఆ ప్రక్రియ కోసం కసరత్తు చేస్తోంది. జిల్లాలో మంజూరు పోస్టులు, ఖాళీలు, పదోన్నతులెన్ని అనే వివరాల్ని సిద్ధం చేసింది. ప్రభుత్వ మార్గదర్శకాల మేరకు జిల్లా విద్యా శాఖ బదిలీల ప్రక్రియను పూర్తి చేయనుంది. ఎంతో కాలంగా ఉపాధ్యాయులు ఎదురు చూస్తున్న బదిలీలు, పదోన్నతుల ప్రక్రియ ఈ నెల 27 నుంచి ప్రారంభం కానుంది. ఒక విద్యా శాఖ అధికారులు మరో పక్క ఉపాధ్యాయులు అదే పనిలో నిమగ్నమయ్యారు.

సంగారెడ్డి జిల్లా

పోస్టు	మంజూరు	ఖాళీ	పదోన్నతి
హెచ్ఎంలు	203	132	71
ఎస్ఎ-గణితం	422	52	41
ఎస్ఎ-భౌతికశాస్త్రం	304	37	32
ఎస్ఎ-జీవశాస్త్రం	281	28	28
ఎస్ఎ-సాంఘీక శాస్త్రం	429	62	47
ఎస్ఎ-తెలుగు	162	32	19
ఎస్ఎ-హిందీ	122	18	13
ఎస్ఎ-ఆంగ్లం	228	42	37
ఎస్ఎ-ఉర్దూ	32	06	04
ఎస్ఎ-ఫిజికల్ డైరెక్టర్	48	22	16
పీఎస్-హెచ్ఎంలు	62	47	36
మొత్తం	**2293**	**478**	**344**

మెదక్ జిల్లా

పోస్టు	మంజూరు	ఖాళీలు	పదోన్నతి
గ్రేడ్-2 హెచ్ఎంలు	136	68	68
పీఎస్‌హెచ్ఎంతెలుగు	114	58	58
ఎస్ఏ-బయోసైన్స్	229	50	35
ఎస్ఏ-ఇంగ్లీష్	216	23	16
ఎస్ఏ-హిందీ	70	10	07
ఎస్ఏ-మాథ్స్	292	27	19
ఎస్ఏ-ఫిజికల్ సైన్స్	205	13	09
ఎస్ఏఫిజికల్ఎడ్యుకేషన్	20	05	03
ఎస్ఏ-సోషల్ స్టడీస్	247	77	53
ఎస్ఏ-తెలుగు	90	15	11
ఎస్ఏ-ఉర్దూ	07	02	02
మొత్తం	**1626**	**348**	**281**

సిద్దిపేట జిల్లా

పోస్టు	మంజూరు	ఖాళీలు	పదోన్నతి
జీహెచ్ఎం2	220	69	69
ఎస్ఏ-గణితం	379	29	20
ఎస్ఏ-భౌతికశాస్త్రం	293	17	12
ఎస్ఏ-జీవశాస్త్రం	322	67	46
ఎస్ఏ-సాంఘీకశాస్త్రం	351	107	75
ఎస్ఏ-తెలుగు	140	28	19
ఎస్ఏ-హిందీ	101	15	10
ఎస్ఏ-ఆంగ్లం	311	31	21
ఎస్ఏ-ఉర్దూ	03	02	01
ఎస్ఏ-ఫిజికల్ డైరెక్టర్	21	03	02
ఎస్ఏ-హెచ్ఎం	165	89	89
మొత్తం	**1955**	**457**	**364**

పేదల డబ్బులు వృథా కావొద్దన్నదే నా తపన

- ఆర్థిక శాఖ మంత్రి హరీశ్‌రావు

నవ తెలంగాణ-సిద్దిపేట

'పేదల డబ్బు వృథా కావొద్దన్నదే నా తపన. ప్రభుత్వ ఆసుపత్రిలో అన్ని రకాల సౌకర్యాలు కల్పించాం. ప్రజలు వాటిని సద్వినియోగం చేసుకోవాలి' అని ఆర్థిక, వైద్య ఆరోగ్య శాఖ మంత్రి హరీశ్‌రావు అన్నారు. మంగళవారం క్యాంపు కార్యాలయంలో 47 మందికి రూ.17 లక్షల సీఎంఆర్ఎఫ్ చెక్కులను, కల్యాణ లక్ష్మీ, షాదీ ముబారక్, వికలాంగులకు సబ్సిడీ చెక్కులను మంత్రి అందజేశారు. ఈ సదర్భంగా ఆయన మాట్లాడుతూ సీఎం రిలీఫ్ ఫండ్ కింద అతి ఎక్కువగా సహాయం చేసిన నియోజకవర్గ సిద్దిపేట అని, రూ.26 కోట్ల మేర నిధులు సహాయం చేశామని తెలిపారు. నార్మల్ డెలివరీ కోసం అందరూ ఆసక్తి చూపాలన్నారు. ఏప్రిల్‌లో న్యూట్రీషన్ కిట్ అందిస్తామన్నారు. పేదలకు బీఆర్ఎస్ సర్కారు అండగా ఉందన్నారు. అంతకు ముందు పట్టణంలోని 1వ వార్డు నుంచి 21వ మున్సిపాలిటీ వార్డులు కలుపుతూ నిర్మిస్తున్న బీటీ రోడ్డు పనులకు, శ్రీ సంతోషిమాత దేవాలయంలో సీజీఎఫ్ నిధులతో చేపట్టిన అభివృద్ధి పనులకు మంత్రి శంకుస్థాపన చేశారు. పట్టణంలోని మినీ గూడ్స్ డీసీఎం ట్రాన్స్ పోర్ట్ అసోసియేషన్ కార్యాలయంను, సంతోషిమాత ఆలయ ప్రాంగణంలో పునర్నిర్మాణం జరిగిన అన్నదాన భవనాన్ని ప్రారంభించారు. ఆలయంలో అమ్మవారికి మంత్రి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జడ్పీ చైర్ పర్సన్ రోజా శర్మ సుడా చైర్మన్ రవీందర్ రెడ్డి, రాష్ట్ర నర్సింగ్ కౌన్సిల్ మెంబర్ సాయిరాం, మాజీ మున్సిపల్ చైర్మన్ రాజనర్సు, ఆలయ కమిటీ చైర్మన్ మాంకాల నవీన్, ఈవో విశ్వనాథ శర్మ, డి డబ్ల్యు ఓ రాంగోపాల్ రెడ్డి , నాయకులు తదితరులు పాల్గొన్నారు.



నవతెలంగాణ-సిద్దిపేట

సిద్దిపేట పట్టణ శివారు ఎల్లమ్మ గుడి నుంచి ఇల్లంతకుంట రోడ్డు విస్తరణ కోసం రూ.66 కోట్ల వ్యయంతో మొదటి విడతగా సిద్దిపేట నుంచి చిన్నకోడూర్ వరకూ 10 కిలో మీటర్ల మేర నాలుగు లేన్ల రహదారి నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశానని, సిద్దిపేట నలువైపులా నాలుగు లైన్ల రహదారుల పనులు జరుగుతున్నాయని ఆర్థిక శాఖ మంత్రి హరీశ్‌రావు అన్నారు. మంగళవారం నాలుగు లైన్ల రోడ్డు పనుల కోసం మంత్రి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిత్యం ట్రాఫిక్ పెరుగుతున్న దృష్ట్యా ప్రజా సౌకర్యార్థం రహదారి విస్తరణ చేస్తున్నామన్నారు. ఎల్లమ్మ దేవాలయం నుంచి చిన్నకోడూర్ వరకూ నాలుగు లేన్ల రహదారి, బటర్ ఫ్లై లైట్స్‌తో అభివృద్ధి చేపడతామన్నారు. రాబోయే రోజుల్లో రంగనాయక సాగర్‌ను పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దుతామన్నారు. రంగనాయక సాగర్ నుంచి నీరు వదలాలని, రైతుల కోరిక మేరకు నేడు నీరు వదులుతున్నామని, కాంగ్రెస్, బీజేపీ నాయకులు కాళేశ్వరం నీళ్లతో ఎకరం భూమి పారలేదని ఆరోపిస్తున్నారని విమర్శించారు. రైతుల పంట పొలాల్లో నీరు పారుతుంటే వారికి కండ్లు ఉండి చూడలేకపోతున్నారని, ప్రతిపక్ష పార్టీల తీరుపై విమర్శలు చేశారు. కాళేశ్వరం ఫలితం ఏమిటో మా గ్రామాలకు వచ్చి పారే నీళ్లను చూస్తే తెలుస్తుందని ప్రతిపక్షాల నాయకులకు సూచించారు. సీఎం కేసీఆర్ రైతుల పంటలకు నీళ్ళు అందించాలని సూచించారని, చివరి రైతు వరకూ నీరు అందించేలా అధికారులు చొరవ చూపాలని కోరారు. ఈ కార్యక్రమంలో జెడ్పీ చైర్ పర్సన్ రోజాశర్మ చిన్నకోడూర్ ఎంపీపీ మాణిక్ రెడ్డి, ప్రజాప్రతినిధులు రాజనర్సు, విజేందర్ రెడ్డి, రవీందర్ రెడ్డి, సంపత్ రెడ్డి, వేణుగోపాల్ రెడ్డి, మల్లికార్జున్ తదితరులు పాల్గొన్నారు.



ఆరోగ్య తెలంగాణే ప్రభుత్వ లక్ష్యం

జిల్లా కలెక్టర్ శరత్

నవతెలంగాణ-హత్నూర

ఆరోగ్య తెలంగాణే లక్ష్యంగా ప్రభుత్వం పనిచేస్తున్నదని సంగారెడ్డి జిల్లా కలెక్టర్ శరత్ అన్నారు. మంగళవారం హత్నూర మండలంలోని చింతల్ చెరువు గ్రామంలో కంటి వెలుగు శిబిరాన్ని పరిశీలించి మాట్లాడారు. ప్రజలకు కంటి సమస్యలు ఉండరాదన్న లక్ష్యంతో ప్రభుత్వం ప్రతీ ఊరిలో మిషన్‌తో సహా డాక్టర్ స్వయంగా వచ్చి పరీక్షలు చేయడంతో పాటు అవసరమైన ఉచిత చికిత్సలు చేస్తున్నారన్నారు. 18ఏండ్లు నిండిన ప్రతీ ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలన్నారు. అనంతరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులతో మాట్లాడారు. ఉపాధ్యాయులు చెప్పే పాఠాలను అర్థం చేసుకొని కష్టపడి చదివి ఉన్నత స్థాయికి ఎదిగి మంచి పేరు తేవాలని విద్యార్థులకు సూచించారు. విద్యార్థులకు సాయంత్రం అల్పాహారం అందిస్తున్న సర్పంచ్ అంబటి సుధాకర్, మాజీ డైరెక్టర్ ముక్కిడి రాములను కలెక్టర్ అభినందించారు. అధికారులు, ప్రజా ప్రతినిధులు స్థానికులు పాల్గొన్నారు.



కంటి వెలుగు కార్యక్రమాన్ని పరిశీలించిన ఎమ్మెల్యే



నవ తెలంగాణ-జోగిపేట

జోగిపేట మున్సిపల్ పరిధిలోని రెండో వార్డులో కొనసాగుతున్న కంటి వెలుగు కార్యక్రమాన్ని ఎమ్మెల్యే చంటి క్రాంతి కిరణ్ మంగళవారం ఆకస్మికంగా పరిశీలించారు. వార్డులో ఏర్పాటుచేసిన కేంద్రానికి వెళ్లి ప్రజలను అడిగి తెలుసుకున్నారు. కంటి పరీక్షలు ఎలా చూస్తున్నారు.. అద్దాలు ఎలా ఉన్నాయి అంటూ ప్రజలతో ముచ్చటించారు. ఉచితంగా కంటి పరీక్షలు ప్రభుత్వం ఏర్పాటు చేయడంతో ప్రజలు సంతోషం వ్యక్తం చేసినట్లు ఎమ్మెల్యే తెలిపారు. కంటి చూపు సమస్యలు ఉన్న ప్రతి ఒక్కరికి ఈ కార్యక్రమం ఉపయోగపడేలా వైద్య సిబ్బంది కషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మెన్ గూడెం మల్లయ్య, కమిషనర్ రవిబాబు, వైస్ చైర్మెన్ ప్రవీణ్, కౌన్సిలర్లు భాగ్యలక్ష్మి ప్రవీణ్, చందర్, దుర్గేష్, తదితరులు పాల్గొన్నారు.

రైతులకు రుణాలు మాఫీ చేయాలి

నవతెలంగాణ-చిన్నకోడూరు

రైతాంగం అనేక కష్టనష్టాలను ఓర్చి వరి, మిర్చి సాగు చేస్తున్నారని, మొదట్లోనే మొగిపురుగు, దోమ తెగుళ్లు, ముడత ఎండు తెగుళ్లతో విపరీతంగా పెరిగి నష్టాలను చవిచూస్తున్నారని రైతు సంఘం రాష్ట్ర నాయకులు నక్కల యాదవరెడ్డి అన్నారు. తెలంగాణ రైతు సంఘం మండల కమిటీ సమావేశం నకిరెడ్డి బాల్రెడ్డి అధ్యక్షతన మండల కేంద్రంలో నిర్వహించారు. రైతులు తెగుళ్ల వలన విపరీతంగా నష్టపోతున్నారని మండలంలో అన్ని గ్రామాలలో అధికారులు మరియు శాస్త్రవేత్తలు తిరిగి రైతులకు భరోసా కల్పించాలని తెలంగాణ రైతు సంఘం తరపున డిమాండ్ చేశారు. క్షేత్రస్థాయిలో పంటల పరిశీలన చేయకపోవడం వల్ల దీనిని అదునుగా చూసుకుని విత్తన కంపెనీలే శాస్త్రవేత్తలుగా షాపుల యజమానులు అధికారులుగా వ్యవహరిస్తున్నారని ధ్వజమెత్తారు. అధికారులు క్షేత్రస్థాయిలో పంటల పరిశీలన చేయకపోవడం వల్ల ఇదే అదునుగా చూసి విపరీతంగా రేట్లు పెంచి రసాయన, పురుగు మందులు పౌడరు, గుళికలు అమ్ముతున్నారనీ, ప్రభుత్వ వ్యవసాయ రంగం ఎటువంటి చర్యలు తీసుకోకపోవడం చాలా బాధాకరం అని అన్నారు. ప్రభుత్వం షాపులకు మరియు డీలర్లకు ధరల నియంత్రణలో చర్యలు తీసుకోకపోతే రైతుల విచ్చలవిడిగా తెగుళ్ళ మందులకు ఖర్చుపెట్టి చివరకు ఫలితము రాకపోతే ఆత్మహత్యలు పెరిగే అవకాశం ఉన్నదని వెంటనే చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అదేవిధంగా జనవరి 26న జిల్లా మార్కెట్ నుంచి కలెక్టరేట్ దాకా రైతులు ట్రాక్టర్ల ర్యాలీ నిర్వహించాలని, అదేవిధంగా ఏప్రిల్ 5వ తారీఖున కనీస మద్దతు ధరల చట్టాన్ని పార్లమెంటులో అమలు చేయాలని రైతులందరూ ఢిల్లీకి చేరుకొని పార్లమెంటు ముందు నిరసన కార్యక్రమాలు చేపట్టాలని సూచించారు. కార్పొరేట్లకు అప్పులు ఏ విధంగా మాఫీ చేసారో అదే తరహాలో దేశ రైతాంగ అప్పులు మొత్తం మాఫీ చేయాలని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలను డిమాండ్ చేస్తూ కౌలు రైతులకు పంట నష్టం పంట బీమా సౌకర్యం కల్పించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో జిల్లా అధ్యక్షులు చల్లార తిరుపతిరెడ్డి, రైతులు రాజా వర్ధన్ రెడ్డి, బాలయ్య, సుధాకర్ రెడ్డి, రాజిరెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, బాపిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.



ఓటు ప్రాముఖ్యత తెలియాలి: కలెక్టర్

కలెక్టరేట్లో ముగ్గుల పోటీలు



నవతెలంగాణ-సంగారెడ్డి

ఓటు ప్రాముఖ్యత ప్రతి ఒక్కరికీ తెలియాలని, ఓటు బలమైన ఆయుధమని జిల్లా కలెక్టర్ డాక్టర్ శరత్ పేర్కొన్నారు. ఈనెల 25న జాతీయ ఓటరు దినోత్సవాన్ని పురస్కరించుకొని మంగళవారం సమీకృత కలెక్టరేట్లో మహిళా ఉద్యోగులకు ఓటు విలువ, ప్రాముఖ్యతపై ముగ్గుల పోటీలు నిర్వహించారు. కలెక్టరేట్‌లోని వివిధ శాఖల మహిళా ఉద్యోగులు ఉత్సాహంగా ముగ్గులు వేశారు. విజేతలకు ప్రథమ, ద్వితీయ, తృతీయ, ప్రోత్సాహక బహుమతులను ఈనెల 25న జాతీయ ఓటరు దినోత్సవం నాడు అందజేస్తారని కలెక్టర్ తెలిపారు. రంగవల్లి పోటీలో పాల్గొన్న మహిళా ఉద్యోగులందరినీ కలెక్టర్ అభినందించారు. డీటీఓ కవిత, డీపీఆర్ఓ విజయలక్ష్మి, మహిళా శిశు సంక్షేమ అధికారి పద్మావతి న్యాయ నిర్ణేతలుగా వ్యవహరించారు. కార్యక్రమంలో డీఆర్‌డిఓ శ్రీనివాసరావు, పాడి పరిశ్రమ డీడీ మురళి, ఎన్నికల విభాగపు సూపరిండెంట్ తిరుమల రావు, కలెక్టరేట్ సూపరింటెండెంట్ లు,వివిధ శాఖల మహిళా ఉద్యోగులు పాల్గొన్నారు.

బంగారు తెలంగాణలో కార్మికులకు వేతనాలేవి?

గ్రామ పంచాయతీ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి తునికి మహేష్



నవతెలంగాణ-సిద్దిపేటరూరల్

బంగారు తెలంగాణలో కార్మికులకు నేటివరకూ వేతనాలు రాలేదని గ్రామపంచాయతీ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి సునీకి మహేష్ అన్నారు. మంగళవారం నారాయణరావుపేట మండల పరిధిలోని గ్రామపంచాయతీ కార్యాలయంలో విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ సిద్దిపేట జిల్లా వ్యాప్తంగా కొన్ని మండలాలలో కార్మికులకు జీతాలు నెలల తరబడి పెండింగులో ఉండటం వల్ల అనేక ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి కార్మికుల సమస్యలను పరిష్కరించాలని, లేని పక్షంలో సీఐటీయూ ఆధ్వర్యంలో కలెక్టర్ కార్యాలయం ముట్టడిస్తామని హెచ్చరించారు. ఫిబ్రవరి 12 నుంచి 27 వరకు పాలకుర్తి నుండి పట్నం వరకు పాదయాత్ర కొనసాగుతుందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం 51 జీవోను సవరణ చేయాలని.మల్టీపర్పస్ వర్కర్స్ విధానాన్ని రద్దు చేయాలన్నారు. కారోబార్ బిల్ కలెక్టర్లకు ప్రత్యేక హోదా ఇవ్వాలని.10 లక్షల ఇన్సూరెన్స్ సౌకర్యం కల్పించాలని పిఎఫ్, ఈఎస్ఐ సౌకర్యం కల్పించాలని రాష్ట్రంలో మరో ఉద్యమానికి సిద్ధమవుతున్నామని అందుకు కార్మిక వర్గం సిద్ధం కావాలన్నారు.కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కార్మిక వ్యతిరేక విధానాలు అవలంబిస్తూ రాష్ట్రంలో గ్రామపంచాయతీ కార్మికులకు 19వ పిఆర్సి అన్ని తరగతుల ఉద్యోగులకు అమలు చేసి గ్రామపంచాయతీ ఉద్యోగ కార్మికులకు అమలు చేయకపోవడం వల్ల తీవ్ర నిరుత్సాహం మిగిల్చిందన్నారు.ఈ కార్యక్రమంలో మండల ఉపాధ్యక్షులు రాకం నరేష్, కార్మికులు బాలు, ప్రశాంత్, మల్లయ్య, రాజు, కారోబార్ రాజలింగం, దేవేందర్ తదితరులు పాల్గొన్నారు.

ప్రజల గొంతుక నవతెలంగాణ



నవతెలంగాణ దుబ్బాక రూరల్

కార్మిక, కర్షక, బడుగు బలహీన, సంపన్న వర్గాల ప్రజా సమస్యల పరిష్కారానికి నవతెలంగాణ తెలుగు దినపత్రిక గొంతుకగా పని చేస్తోందని తెలంగాణ రాష్ట్ర జిల్లా పరిషత్, మండల పరిషత్, గ్రామపంచాయత్ స్టాండింగ్ కౌన్సెల్ రామవరం చంద్రశేఖర్‌రెడ్డి, తిమ్మాపూర్ ఎంపీటీసీ రామవరం మాధవిరెడ్డి దంపతులు అన్నారు. మంగళవారం హైదరాబాద్‌లోని జూబ్లీహిల్స్‌లో నవతెలంగాణ 2023 క్యాలెండర్‌ను వారు ఆవిష్కరించి మాట్లాడారు. నిత్యం కొత్త కోణంలో ప్రజా సమస్యలను రాస్తూ అధికారులకు, పాలకులకు చేరవేయడంలో ముందంజలో ఉందన్నారు. మరోవైపు ప్రజా సమస్యలను ఎప్పటికప్పుడు వెలికితీస్తూ, వాటి పరిష్కారానికి ఈ పత్రిక వారధిగా నిలబడుతోందన్నారు. ప్రభుత్వ పథకాలను సైతం ప్రజలకు చేరవేస్తుందని కొనియాడారు. దినదినాభివృద్ధి చెందుతూ 7 వసంతాలు పూర్తి చేసుకున్న ఈ పత్రికకు ప్రజల్లో మంచి గుర్తింపు, ఆదరణ పొందుతోందన్నారు. రానున్న రోజుల్లో మరింతగా ఈ పత్రిక తన ఉనికిని చాటాలని ఆకాంక్షించారు. ఆర్సీఆర్ దంపతుల వెంట జర్నలిస్ట్ భాస్కర్ రెడ్డి, మారెడ్డి మల్లికార్జున్ రెడ్డి, కడతాల అరవింద్ రెడ్డి,అజయ్ తదితరులు ఉన్నారు

గుడికందుల అభివృద్ధికి సంపూర్ణ సహకారం

మెదక్ పార్లమెంటు సభ్యులు కొత్త ప్రభాకర్ రెడ్డి.




నవతెలంగాణ-తొగుట

గుడికందుల అభివృద్ధికి సంపూర్ణ సహకారం అందిస్తామని మెదక్ పార్లమెంటు సభ్యులు, జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు కొత్త ప్రభాకర్ రెడ్డి పేర్కొన్నారు. మంగళవారం మండలంలోని గుడికందుల గ్రామంలో ఎంపీ పర్యటించారు. రూ 10 లక్షలతో నిర్మిస్తున్న ముదిరాజ్, రజక సంఘాల రూ.5 లక్షల చొప్పున, రెడ్డి సంఘం ఫంక్షన్ హాల్ నిర్మాణం కోసం రూ.10 లక్షలు మంజూరు చేస్తామని హామీ ఇచ్చారు. రూ.10 లక్షలతో నిర్మించ తలపెట్టిన ఎస్సీ కమ్యూనిటీ హాల్ కు భూమి పూజ చేశారు. అనంతరం బీఆర్ఎస్ నాయకులు ఈశ్వర్ తండ్రి మల్లయ్య ఇటీవల మరణించగా వారి కుటుంబాన్ని పరామర్శించారు. గాయలపాలయిన ఎండి సయ్యద్, పోచయ్య, సిద్ధిరా ములు, రాజిరెడ్డి కుటుంబాలను పరామర్శిం చారు.పలువురకి ఆర్థిక సహాయం అందించారు. అంతకు ముందు ఎంపీ భైరవ స్వామి దేవాలయం లో ప్రత్యేక పూజలు నిర్వహించారు.అకాల మరణం చెందిన తొగుటకు చెందిన ముచ్చర్ల మల్లేశం, రామోల్ల కర్ణాకర్ కుటుంబాలకు అండగా ఉంటామని పేర్కొన్నారు. ఇరు కుటుంబాలను పరామర్శించి ఆర్థిక సహాయం అందించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు జీడిపల్లి రాంరెడ్డి, ఏఎంసి చైర్మన్ దోమల కొమురయ్య, పిఏసీఎస్ చైర్మన్ కన్నయ్య గారి హరికృష్ణ రెడ్డి, సర్పంచ్ గంగని గళ్ళ మల్లయ్య,సర్పంచ్ ల ఫోరం అధ్యక్షుడు సిరినేని గోవర్ధన్ రెడ్డి, సర్పంచ్ తోయేటి ఎల్లయ్య,ఎంపీటీసీ సుతారి రమేష్, వేల్పుల స్వామి పాల్గొన్నారు.

తగ్గేదేలే..


వరి నాట్లు వేస్తున్న పురుషులు



నవతెలంగాణ-కొండాపూర్

ప్రస్తుత పరిస్థితుల్లో వ్యవసాయ కూలీలకు డిమాండ్ బాగా పెరిగింది. దీంతో రోజురోజుకూ కూలీ ధర పెరుగుతూనే ఉన్నది. ఇన్ని రోజులు మహిళలే వ్యవసాయంలోని అన్ని పనులు చేసేవారు. పురుషులు కేవలం పొలం దున్నడం, ఎరువులు చల్లడం, నీటి సాగు చూసుకునేవారు. వరిలో నాటు నుంచి రెండు మూడు సార్లు కలుపుతీయడం, పత్తి మొక్కజొన్న లాంటి పంటల్లో విత్తనాలు నాటిన నుంచి కలుపుతోపాటు చేను కోయడం వరకు మహిళలే అన్ని పనులు చేస్తుండేవారు. దీనికితోడు వరినాట్ల సమయంలో రైతులందరూ ఒకేసారి నాట్లు మొదలుపెట్టడంతో మహిళా కూలీల కొరత తీవ్రంగా ఉండేది. దీంతో పలు ప్రాంతాల్లో పురుషులు కూడా ఆడవారికి ధీటుగా నాట్లు వేస్తున్నారు. ఇలాంటి సంఘటనే మండలంలోని తెర్పోల్ గ్రామంలో మంగళవారం కనిపించింది. గ్రామంలోని ఓ రైతు పొలంలో పురుష కూలీలు వరినాటు వేయడం స్థానికులను ఆకర్షించింది. కాగా రైతు మేకల గోపాల్ మాట్లాడుతూ.. నేడు ఉన్న డిమాండ్‌కు ఎకరా పొలం నాటు వేయడానికి మహిళా కూలీలు రూ. 8వేలు అడుగుతున్నారన్నారు. అయితే రూ.5వేలకే పురుష కూలీలు ఎకరా పొలం నాటు వేశారని.. దీంతో కొంత వరకు పెట్టుబడి మిగిలిందన్నారు.

నవతెలంగాణ
సంగారెడ్డి
బుధవారం 25 జనవరి 2023



గీతం బీ-స్కూల్లో 'అల్గారిథమిక్ ట్రేడింగ్'పై వర్క్‌షాప్

నవతెలంగాణ-పటాన్‌చెరు

గీతం స్కూల్ ఆఫ్ బిజినెస్, హైదరాబాద్ (జీఎస్బీ)బీ నేషనల్ స్టాక్ ఎక్స్ఛేంజ్ (ఎన్ఎస్ఈ) అకాడమీలు సంయుక్తంగా ఈనెల 31న 'ఆల్గోరిథమిక్ ట్రేడింగ్ అండ్ కంప్యూటేషనల్ ఫైనాన్స్ యూజింగ్ పైథాన్ అండ్ ఆర్' పై రెండ్రోజుల వర్చువల్ వర్క్ షాప్ నిర్వహించనున్నాయి. గతంలో అనివార్య కారణాల వల్ల వాయిదాపడిన ఈ వర్క్‌షాప్ తిరిగి ఈ నెలాఖరున నిర్వహించనున్నట్టు జీఎస్బీ ఫైనాన్స్ విభాగాధిపతి ప్రొఫెసర్ ఆర్. రాధిక మంగళవారం విడుదల చేసిన ప్రకటనలో వెల్లడించారు.సెక్యూరిటీ మార్కెట్లలో పాల్గొనేవారి నైపుణ్యాలు, సామర్థ్యాలను అభివృద్ధి చేయడం ఈ వర్క్‌షాప్ లక్ష్యమన్నారు. ఇందులో పాల్గొనే వారందరికీ అల్గారిథమిక్ ట్రేడింగ్ పరిచయం చేయడంతో పాటు, వారిని నిజ-సమయ వ్యూహాలతో సన్నద్ధం చేయనున్నట్టు వివరించారు.సిగ్నస్ కన్సల్టెన్సీ సర్వీసెస్ సీఈవో ఎం.అరవింద్, క్యాపిటల్ మార్కెట్‌ని ఎస్ఎంఈఎల్. కన్సన్, గీతం అధ్యాపకులు తను విస్తృతమైన ట్రేడింగ్ అనుభవంతో ఈ వర్క్ షాప్ నిర్వహిస్తున్నట్టు తెలిపారు.ఆసక్తి గల వారు తమ పేర్ల నమోదు, ఇతర వివరాల కోసం డాక్టర్ ఎన్.రూపలత 9848117823ని సంప్రదించాలని లేదా finghbsws21@gitam.eduకు ఈ-మెయిల్ చేయాలని ప్రొఫెసర్ రాధిక సూచించారు.

కాలనీలో మౌలిక వసతుల ఏర్పాటుకు చర్యలు

నవతెలంగాణ-పటాన్‌చెరు



వివిధ పథకాల ద్వారా ప్రభుత్వం అందిస్తున్న నిధులతో గ్రామంలోని అన్ని కాలనీల్లో మౌలిక వసతుల ఏర్పాటుకు కృషి చేస్తున్నామని ఎమ్మెల్యే మహిపాల్‌రెడ్డి అన్నారు. పటాన్‌చెరు మండలం ముత్తంగి గ్రామ పరిధిలోని రామరాజునగర్‌లో నూతన సీసీరోడ్డు నిర్మాణ పనులకు మంగళవారం ఎమ్మెల్యే శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గ్రామంలోని అన్ని కాలనీల్లో మౌలిక వసతుల ఏర్పాటుకు కృషి చేస్తున్నట్లు తెలిపారు. సర్పంచ్ ఉపేందర్, వైస్ ఎంపీపీ స్వప్న శ్రీనివాస్, ఉప సర్పంచ్ లింగా రెడ్డి, బీఆర్ఎస్ నాయకులు దశరథ్ రెడ్డి, వెంకట్ రెడ్డి, మెరాజ్‌ఖాన్, పార్టీ గ్రామాధ్యక్షులు రామ కృష్ణ, నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.



నిరుపేదలకు అండగా బీఆర్ఎస్

నవతెలంగాణ-జహీరాబాద్

ఆపద కాలంలో నిరుపేదలకు బీఆర్ఎస్ ప్రభుత్వం అండగా ఉంటున్నదని ఎమ్మెల్యే మాణిక్‌రావు అన్నారు.జహీరాబాద్ మండలంలోని దిడిగి గ్రామానికి చెందిన మొహమ్మద్ నజీబ్ ఉర్ రహమాన్ అనారోగ్యానికి గురై ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స పొందాడు. కాగా అతనికి ముఖ్యమంత్రి సహాయనిధి కింద రూ.60,000 మంజూరు అయ్యాయి. ఇందుకు సంబంధించిన చెక్కును మంగళవారం క్యాంపు కార్యాలయంలో లబ్దిదారుడి కుటుంబ సభ్యులకు ఎమ్మెల్యే అందజేశారు. ఆత్మ కమిటీ ఛైర్మెన్ పెంటరెడ్డి, బీఆర్ఎస్ మొగుడంపల్లి మండలాధ్యక్షుడు శ్రీనివాస్ రెడ్డి, మాజీ పీఏసీఎస్ ఛైర్మెన్ సంజీవ్ రెడ్డి తదితరులు ఉన్నారు.



సాయికిరణ్ కుటుంబానికి ఎమ్మెల్యే పరామర్శ

నవతెలంగాణ-రామచంద్రాపురం

చికాగో దేశంలోని గవర్నర్స్ స్టేట్ యూనివర్సిటీలో విద్యను అభ్యసిస్తూ నల్లజాతీయుల కాల్పుల్లో గాయపడ్డ భారతినగర్ డివిజన్‌కు చెందిన సాయిచరణ్ కుటుంబాన్ని పటాన్చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి పరామర్శించారు. ఘటనకు సంబంధించిన వివరాలను అడిగి తెలుసుకున్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తరపున అండగా ఉంటామని ధైర్యం చెప్పారు. ఇలాంటి సంఘటన జరగటం దురదృష్టకరమని, సాయి చరణ్ త్వరగా కోలుకోవాలని ఆ భగవంతుడిని ప్రార్థిస్తున్నానని ఎమ్మెల్యే జీఎంఆర్ తెలిపారు. ఎమ్మెల్యే వెంట స్థానిక కార్పొరేటర్ సింధు ఆదర్శ్ రెడ్డి, బీఆర్ఎస్ నాయకులు ఉన్నారు.



వలిమా వేడుకలో పాల్గొన్న ఎమ్మెల్యే

నవతెలంగాణ-న్యాల్‌కల్

మండలంలోని రేజింతల్ గ్రామ సర్పంచ్ కుతుబొద్దిన్ సోదరుడి వలిమా వేడుక సోమవారం రాత్రి జరిగింది. ఈ వేడుకలో జహీరాబాద్ ఎమ్మెల్యే కె మాణిక్‌రావు, ఎమ్మెల్సీ తనయుడు తన్వీర్, మండల ప్రజా ప్రతినిధులు పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు. కాగా వలిమాకు విచ్చేసిన వారిని శాలువాతో ఘనంగా సన్మానించారు. సర్పంచులు మండల నాయకులు భాస్కర్, నరసింహారెడ్డి, రవికుమార్, నిరంజన్‌రెడ్డి, కల్‌బేమల్ మహిపాల్, శేఖర్ రెడ్డి, వినోద్, అశోక్ డాక్టర్, ఆసిఫ్, శ్రీనివాస్, విష్ణువర్ధన్ రెడ్డి, రాజేందర్ రెడ్డి, నసిర్, వివిధ పార్టీల నాయకులు ప్రజలు పాల్గొన్నారు.



ఘనంగా ఐనోలు మల్లన్న జాతర

నవతెలంగాణ-పటాన్‌చెరు

మండలంలోని ఐనోలు గ్రామంలో నిర్వహిస్తున్న శ్రీశ్రీశ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వామి జాతర మహోత్సవంలో బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు గూడెం మధుసూదన్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయం అభివృద్ధికి సంపూర్ణ సహకారం అందిస్తామన్నారు. ఈ సందర్భంగా స్థానిక ప్రజాప్రతినిధులు, ఆలయ కమిటీ సభ్యులు గూడెం మధుసూదన్ రెడ్డిని ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు శంకర్ రెడ్డి, గ్రామ పెద్దలు, కార్యకర్తలు పాల్గొన్నారు.



చల్మెడలో రూ.10 లక్షలతో సీసీరోడ్డు పనులు

నవతెలంగాణ-మునిపల్లి

మండలం పెద్ద చల్మెడ గ్రామంలో పది లక్షల రూపాయల నిధులతో సీసీరోడ్డు పనులకు మునిపల్లి మండల పరిషత్ అధ్యక్షురాలు శైలజ, జెడ్పీటీసీ సభ్యురాలు మీనాక్షి మంగళవారం శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల నాయకులు శివశంకర్, స్థానిక సర్పంచ్ ప్రభు, అంతారం సర్పంచ్ ఎడ్ల శంకర్ తదితరులు పాల్గొన్నారు.



ముస్తాబైన సరస్వతి ఆలయం

నవతెలంగాణ-న్యాల్‌కల్

మండలంలోని రాఘవపూర్ పం చవటి క్షేత్రంలో సరస్వతి ఆల యం వసంత పంచమికి ముస్తా బైంది. పం చవటి ఆలయ పీఠాధిపతి కాశీనాథ్ బాబా ఆధ్వర్యంలో 28 వరకు అత్య ంత వైభవంగా కార్యక్రమాలు జరుగనున్నాయి. భక్తులు ప్రజలు పెద్ద సంఖ్యలో వచ్చి అమ్మవారి ఆశీస్సులు పొందాలని నిర్వాహకులు విజ్ఞప్తి చేస్తు న్నారు. 26న వసంత పంచమి పిల్లలకు సామూహిక అక్షరాభ్యాసం ఉదయం 9 గంటలకు ఉంటుందన్నారు. 27న శ్రీదేవి భూదేవి సమేత వెంకటేశ్వర స్వామి కళ్యాణం జరుగుతుంది. 28 తేదీ వరకు సరస్వతి ఆలయంలో పలు కార్యక్రమాలను చేపట్టనున్నారు.

మూడు గంటలకే స్కూలు బంద్

- చదువుకు దూరం అవుతున్న విద్యార్థులు
- పలుమార్లు ఫిర్యాదు చేసినా పట్టించుకోని అధికారులు

నవతెలంగాణ-పుల్కల్



ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం నాలుగు గంటల వరకు పాఠశాలలను కొనసాగించాలని ఆదేశాలు ఉన్నప్పటికీ.. ముద్దాయిపేట గ్రామ ప్రాథమిక పాఠశాలను మాత్రం మధ్యాహ్నం మూడు గంటలకే బంద్ చేస్తున్నారు. దీంతో విద్యార్థులు విద్యకు దూరమవుతున్నారు. ప్రైవేటు పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలల్లో మెరుగైన విద్య అందుతున్నదని ఒకవైపు ప్రభుత్వం చెబుతున్నప్పటికీ.. ఇక్కడ మాత్రం అది అమలు కాకపోవడం విడ్డూరంగా ఉన్నదని విద్యార్థుల తల్లిదండ్రులు ఆవేదన వ్యక్తం చేస్తు న్నారు. ఈ విషయాన్ని పలుమార్లు సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లినప్పటికీ.. ఫలితం లేకుండా పోయిందని వాపోయారు. ఉదయం 11 గంటలకు ఉపాధ్యాయులు పాఠశాలకు వచ్చి.. మధ్యాహ్నం మూడు గంటలకే వెళ్లిపోవడం సమంజసమా అని ప్రశ్నించారు. ఈ విషయమై ఉపాధ్యాయులను ప్రశ్నిస్తే.. నిర్లక్ష్యంగా సమాధానం చెబుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి విద్యార్థులకు న్యాయం చేయాలని కోరుతున్నారు.

విధుల పట్ల నిర్లక్ష్యం వహిస్తే సహించేది లేదు

ఈ విషయాన్ని ఇంతవరకూ మా దృష్టికి ఎవరూ తీసుకు రాలేదు. వెంటనే ముద్దాయిపేట పాఠశాలను తనిఖీ చేసి సదరు ఉపాధ్యాయులపై తగు చర్యలు తీసుకుంటాం. ఇలా వచ్చి అలా వెళ్ళిపోవడం సరికాదు. ఉదయం 10 గంటలనుంచి సాయంత్రం ఐదు గంటల వరకు పాఠశాలల్లోనే ఉండి విద్యార్థులకు మెరుగైన విద్యను అందించాలి. విద్యార్థులు ఉన్నత స్థాయికి ఎదగడానికి తోడ్పాటును అందించాలి. కాగా నిర్లక్ష్యం వహించినట్టు తేలితే జిల్లా విద్యాధికారికి రిఫర్ చేస్తాం. అన్ని గ్రామాల్లోని పాఠశాల ఉపాధ్యా యులు సమయపాలన పాటించాలి. లేనియెడల ఎంతటి వారైనా చట్టరీత్యా చర్యలు తీసుకుంటాం.

-అంజయ్య, మండల విద్యాధికారి

నేటినుంచే అందోల్ మండల స్థాయి కబడ్డీ టోర్నమెంట్

నవతెలంగాణ-జోగిపేట

కీర్తిశేషులు ఆకుల అంజయ్య జ్ఞాపకార్థంతో జోగిపేట ఎన్టీఆర్ స్టేడియం ఆవరణలో అందోల్ మండల స్థాయి కబడ్డీ టోర్నమెంట్ పోటీలు నేటి నుంచి ప్రారంభం కానున్నాయని నిర్వాహకులు హరిబాబు, సాయి తేజ, శేఖర్ తెలిపారు. మంగళవారం వారు విలేకరులతో మాట్లాడుతూ.. మండల స్థాయి కబడ్డీ పోటీలు రెండ్రోజులపాటు జరగనున్నాయ న్నారు. కబడ్డీ పోటీలను కీర్తిశేషులు అంజయ్య కుమారుడు జోగిపేట మున్సిపల్ కౌన్సిలర్ ఆకుల సత్యనారాయణ (చిట్టిబాబు) ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభిస్తారన్నారు. ఈ కబడ్డీ పోటీలో గెలుపొందిన జట్లకు మొదటి బహుమతిగా రూ.12,000 నగదు బహుమతితోపాటు ట్రోఫీ, రెండో బహుమతిగా రూ.8000 ట్రోఫీ, మూడో బహుమతిగా రూ.5000 నగదు బహుమతితో పాటు ట్రోఫీ అందజేస్తారన్నారు. పోటీలో పాల్గొనే క్రీడా జట్ల సభ్యులు విధిగా హాజరు కావాలని వారు కోరారు. సభ్యులందరికీ క్రీడా ప్రాంగణంలో అన్నదానం కూడా ఏర్పాటు చేస్తున్నామన్నారు. ఇప్పటివరకు సుమారుగా 15 జట్లు పేర్లు నమోదు చేసుకున్నట్లు వారు తెలిపారు.

ప్రజా ఆమోదం మేరకే అద్దె నిర్ణయం

నవతెలంగాణ-జహీరాబాద్



జహీరాబాద్ పట్టణంలో నూతనంగా నిర్మించిన సమీకృత దుకాణాల కేటాయింపులో.. ప్రజా ఆమోదం మేరకే దుకాణ సముదాయాల ధరలు నిర్ణయించడం జరుగుతుందని కలెక్టర్ డాక్టర్ శరత్ తెలిపారు. జిల్లా కేంద్రంలో జహీరాబాద్ పట్టణానికి చెందిన వివిధ వ్యాపార వేత్తలతో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లా డుతూ.. నూతన సమీకృత దుకాణాల కేటాయింపు విషయమై ప్రభుత్వం నోటిఫికేషన్ ఇవ్వగా.. వ్యాపారస్తులు, నాయకుల అభ్యంతరం మేరకు వాయిదా వేసినట్టు తెలిపారు. ఈ అభ్యంతరాల పరిష్కారానికి సంగారెడ్డిలోని కలెక్టర్ కార్యాలయంలో జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు అడిషనల్ కలెక్టర్ రాజర్షి షా జహీరాబాద్ పట్టణంలోని పలు వ్యాపారస్తులు, పలువురు నాయకులతో సమావేశం ఏర్పాటు చేసి చర్చించారు. ప్రస్తుతం జహీరాబాద్ జాతీయ రహదారిపై ఉన్న అన్ని దుకాణాల కంటే ఈ కాంప్లెక్స్‌లో అద్దె అత్యధికంగా ఉందని అందువల్లనే ఆశావాహులు అనాసక్తిగా ఉన్నారని, అద్దె ప్రారంభ ధరను తగ్గించాలని వ్యాపారస్తులు అధికారుల దృష్టికి తీసుకొని వచ్చారు. గతంలో విధించిన అద్దె కంటే 50 శాతం తగ్గించాలని, నోటిఫికేషన్‌లో ప్రచురితమైన దుకాణాల కొలతలలో తప్పులు ఉన్నాయని దీనివలన వ్యాపారస్తులు తీవ్రంగా నష్టపోతారని వాటిని సరిదిద్దాలని కోరారు. భవనంలో వెనుక వైపు మరియు పై అంతస్తులో ఉన్న దుకాణాల అద్దె ప్రారంభ ధర, ముందు వైపు ఉన్న దుకాణాల ప్రారంభ ధర వ్యత్యాసం ఉండాలని డిమాండ్ చేయడం జరిగింది.వ్యాపారస్తులు దుకాణాల కొరకు బహిరంగ వేలంలో పాల్గొనడానికి దరఖాస్తులు సమర్పించుకోవడానికి మరొక అవకాశం కల్పించాలని, ఏ విధమైన వ్యాపారాలు చేసుకోవాలో, దానికి సంబంధించిన నిబంధనల గురించి క్లుప్తంగా సూచించాలని విజ్ఞప్తి చేశారు. సమావేశంలో చర్చించిన విషయాలను కలెక్టర్ డాక్టర్ శరత్ కుమార్ దృష్టికి తీసుకొని వెళ్లారు. ఈ విషయమై కలెక్టర్ ప్రజా ఆమోదం మేరకే అద్దెలు నిర్ణయిస్తామని తెలిపారు. మున్సిపల్ కమిషనర్ మల్లారెడ్డి, అధికారులు, బీఆర్ఎస్ నాయకులు, మాజీ కౌన్సిలర్ నామా రవి కిరణ్, మాజీ పట్టణ అధ్యక్షుడు మహమ్మద్ యాకూబ్, పట్టణ రజక సం ఘం అధ్యక్షుడు సందీప్ మడివాల్, పలు విభాగాలకు చెందిన వ్యాపారస్తులు అల్లాడి శంకర్, సూరంపల్లి ఆంజనే యులు, శ్రీనివాస్, పాండురంగం, వ్యాపారస్తులు పాల్గొన్నారు.

నిరుపేదలకు కల్యాణ లక్ష్మి, షాదీముబారక్‌లు ఓ వరం

నవతెలంగాణ-జహీరాబాద్



కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ పథకాలు నిరుపేద ఆడ పడుచులకు ఓ వరం లాంటివని ఎమ్మెల్యే మాణిక్‌రావు అన్నారు. మొగుడంపల్లి మండలానికి చెందిన 65 మంది లబ్దిదారులకు రూ.65,07,540 విలువ గల కల్యాణ లక్ష్మీ మరియు షాదీ ముబారాక్ చెక్కులను లబ్దిదారులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. నిరుపేదలకు బీఆర్ఎస్ ప్రభుత్వం ఎల్లవేళలా అండగా నిలుస్తున్నదన్నారు. అన్ని వర్గాల అభ్యున్నతి కోసం అనేక సంక్షేమ కార్యక్రమాలను చేపడుతున్నదన్నారు. పెండింగ్‌లో ఉన్న ఉన్న చెక్కులకు సంబంధించిన వివరాలను అధికారులు వెంటనే అప్లోడ్ చేసి మంజూరు చేయించాలని ఆదేశించారు. ఆత్మ కమిటీ ఛైర్మెన్ పెంటారెడ్డి, జెడ్పీటీసీ అరుణ మోహన్ రెడ్డి, మొగుడంపల్లి బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు శ్రీనివాస్ రెడ్డి, మాజీ ఎంపీపీ విజయ్ కుమార్, మాజీ పీఏసీఎస్ ఛైర్మెన్ సంజీవ్ రెడ్డి, సర్పంచ్ ఫోరమ్ అధ్యక్షులు బంగారి సురేష్, ఆయా గ్రామాల సర్పంచ్‌లు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

సేవాలాల్ జయంతిని సెలవుదినంగా ప్రకటించాలి



నవతెలంగాణ-నారాయణఖేడ్

ఫిబ్రవరి 15ను సేవాలాల్ మహారాజ్ జయంతి సందర్భంగా సెలువు దినంగా ప్రకటించాలని ఆల్ ఇండియా బంజారా ఎంప్లాయిస్ సేవా సంఘ్ నాయకులు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా మంగళవారం ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో డివిజన్ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు వి.మేఘ్యా నాయక్, కే హరిసింగ్ మాట్లాడుతూ.. బంజారాల ఆరాధ్య దైవమైన సంత్ సద్గురు శ్రీ సేవాలాల్ మహారాజ్ జయంతిని ప్రభుత్వం అధికారికంగా నిర్వహించడం హర్షణీయమన్నారు. అదేవిధంగా ఫిబ్రవరి 15ను జనరల్ హాలిడేగా ఇచ్చినట్లయితే బంజారా ఉద్యోగులు, విద్యార్థులు కుటుంబ సభ్యులతో పండుగను ఘనంగా జరుపుకునే అవకాశం ఉంటుందన్నారు. నేటి నుంచి 30 వరకు మహారాష్ట్రలోని జల్గవ్ జిల్లా గోద్రీ ప్రాంతంలో జరిగే అఖిలభారత బంజారా కుంభమేళాలో బంజారా ఎంప్లాయిస్ తరపున అధిక సంఖ్యలో పాల్గొనాలని, త్వరలో చేపట్టబోయే ప్రమోషన్లలో జీవో నంబర్ 33 ప్రకారం 10శాతం అమలు చేయాలని, అడక్వసితో సంబంధం లేకుండా రూల్ ఆఫ్ రిజర్వేషన్ పాటించాలని ప్రభుత్వాన్ని కోరుతూ.. సంఘం తరపున ఇప్పటి వరకు చేసిన కార్య క్రమాలు, భవిష్యత్తులో చేపట్టబోయే కార్యక్రమాల గురించి ఈ సమావేశంలో చర్చించారు. జిల్లా గౌరవ అధ్యక్షులు కే గురునాథ్, అసోసియేట్ అధ్యక్షులు జీవన్ రాథోడ్, గౌరవ సలహాదారులు శివనాయక్,కాశీనాథ్ జాదవ్, డివిజన్ అసో సియేట్ అధ్యక్షులు గణపతి, నారాయణఖేడ్ మండల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు శివరాంనాయక్, రతన్‌సింగ్, నాగిల్‌గిద్ద మండలాధ్యక్ష ప్రధానకార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధి, సంక్షేమమే లక్ష్యంగా పనిచేస్తున్నాం



నవతెలంగాణ-రామచంద్రాపురం

నూతనంగా ఏర్పడిన తెల్లాపూర్ మున్సిపల్ పరిధిలో అభివృద్ధి, సంక్షేమమే లక్ష్యంగా పనిచేస్తున్నామని పటాన్చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. తెల్లాపూర్ మున్సిపల్ పరిధిలోని వివిధ వార్డుల్లో 23 కోట్ల రూపాయల అంచనా వ్యయంతో చేపట్టనున్న వివిధ అభివృద్ధి పనులకు మున్సిపల్ ఛైర్మెన్ లలితా సోమిరెడ్డి, వైస్ ఛైర్మెన్ రాములు గౌడ్, కౌన్సిలర్లతో కలిసి ఎమ్మెల్యే జీఎంఆర్ శంకుస్థాపన చేశారు. మున్సిపల్ పరిధిలో ఎమ్మెల్యే జీఎంఆర్ సుడిగాలి పర్యటన చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశాల్లో ఆయన మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి కేసీఆర్ ఇటీవల నారాయణఖేడ్ సభలో ప్రకటించిన రూ.25 కోట్ల నిధులతో మున్సిపల్ పరిధిలోని ప్రతీ వార్డులో వివిధ అభివృద్ధి పనులు చేపడుతున్నామన్నారు. ప్రజల అవసరాలకు అనుగుణంగా అభివృద్ధి కార్యక్రమాలను రూపొందిస్తున్నామన్నారు. ప్రజలకు ఇచ్చిన ప్రతి హామీని నెరవేరుస్తున్నామని పేర్కొన్నారు. రాష్ట్ర రాజధానికి అత్యంత సమీపంలో ఉన్న తెల్లాపూర్ మున్సిపల్ అన్ని రంగాల్లో దూసుకు వెళ్తోందని అన్నారు. స్థానిక ప్రజాప్రతినిధులు, కో ఆప్షన్ సభ్యులు, మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్, భారత రాష్ట్ర సమితి సీనియర్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

అంధత్వ నిర్మూలనకే కంటి వెలుగు

నవతెలంగాణ-జహీరాబాద్

రాష్ట్రంలో పూర్తిస్థాయిలో అంధత్వాన్ని నిర్మూలించేందుకే కంటి వెలుగు కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్టు ఎమ్మెల్యే మాణిక్‌రావు అన్నారు. మొగుడంపల్లి మండలం కేంద్రంలో కొనసాగుతున్న రెండో విడత కంటి వెలుగు కార్యక్రమంలో మంగళవారం ఎమ్మెల్యే పాల్గొని మాట్లాడారు. అంధత్వాన్ని రూపుమాపేందుకు కంటి వెలుగు కార్యక్రమానికి ముఖ్యమంత్రి కేసీఆర్ శ్రీకారం చుట్టారు అన్నారు. ఈ సదవకాశాన్ని ప్రతి ఒక్కరు వినియోగిం చుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఆత్మ కమిటీ ఛైర్మెన్ పెంటారెడ్డి, జెడ్పీటీసీ అరుణ మోహన్ రెడ్డి, బీఆర్ఎస్ మొగుడంపల్లి మండలాధ్యక్షుడు శ్రీనివాస్ రెడ్డి, మాజీ ఎంపీపీ విజయ్ కుమార్, మాజీ పీఏసీఎస్ ఛైర్మెన్ సంజీవ్ రెడ్డి, సర్పంచ్ ఫోరమ్ అధ్యక్షులు సురేష్, సర్పంచ్‌లు తదితరులు పాల్గొన్నారు.



వీవోఏలకు కనీస వేతనంగా రూ.15 వేలు చెల్లించాలి



నవతెలంగాణ-గుమ్మడిదల

వీవోఏలకు కనీస వేతనంగా రూ.15 వేలు చెల్లించాలని సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు బి.నాగేశ్వరరావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గుమ్మడిదల మండలం బొంతపల్లీ వీరభద్ర స్వామి గుడి అవరణలో మంగళవారం జిన్నారం, గుమ్మడిదల మండలాల వీవోఏల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా నాగేశ్వరరావు మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం ఫిబ్రవరిలో ప్రవేశపెట్టే బడ్జెట్లో వీవోఏలకు కనీస వేతనం రూ.15 వేలు చెల్లించేలా, బడ్జెట్‌లో తగిన కేటాయింపులు చేయాలని డిమాండ్ చేశారు. ప్రస్తుతం సేర్ప్ ద్వారా రూ.3900, గ్రామ సమాఖ్య ద్వారా రూ.2 వేల గౌరవ వేతనం మాత్రమే వస్తున్నదన్నారు. పెరిగిన ధరలకు ఈ వేతనం ఏ మాత్రం సరిపోకపోవట్లేదన్నారు. మహిళా సంఘాల అభివృద్ధికి వీవోఏలు కృషి చేస్తున్నారన్నారు. వారికి గుర్తింపు కార్డులు ఇవ్వాలని, రెగ్యులర్ చేయాలని కోరారు. ఈ డిమాండ్ల సాధన కోసం భవిష్యత్‌లో నిర్వహించబోయే ఆందోళనలో పాల్గొనాలని వీవోఏలకు పిలుపునిచ్చారు. వీవోఏలు కల్పన, మాధవి, బుచ్చమ్మ, నీలవేణి తదితరులు పాల్గొన్నారు.

ప్రమాదపుటంచున ప్రయాణం

- ఆదమరిస్తే అంతే..
- కానరాని రక్షణ చర్యలు

నవతెలంగాణ- కొండాపూర్

మండలంలోని గోపులారం నుంచి మల్లేపల్లి వెళ్లే ప్రధాన రహదారి ప్రమాదకరంగా మారింది. రోడ్డుకు ఒకవైపు సుమారు పది అడుగుల లోయ, మరోపక్క నీరు ఉండడంతో ప్రయాణీకులు ప్రాణాలను అరచేతులో పెట్టుకుని ప్రయాణిస్తున్నారు. ఇంత ప్రమాదకరంగా రోడ్డు ఉన్నప్పటికీ ఎటువంటి రక్షణ చర్యలు చేపట్టడం లేదు. గోపులారం నుంచి ఏ చిన్న పనికైనా జిల్లా కేంద్రానికి వెళ్లాలంటే ఈ రోడ్డు గుండానే వెళ్లాలి. దీంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఈ సమస్యను పరిష్కరించాలని కొన్ని నెలలుగా ఉన్నత అధికారులను, స్థానిక ఎమ్మెల్యేను, ప్రభుత్వ అధికారులను వేడుకున్నా ఫలితం లేకుండా పోయిందని స్థానికులు వాపోతున్నారు. ఎలాంటి ప్రమాదం జరగకముందే స్పందించి సమస్యను పరిష్కరించాలని కోరుతున్నారు.



పెంచిన ఆస్తి పన్నును తగ్గించాలి

నవతెలంగాణ-ఐడిఏబొల్లారం



సామాన్య ప్రజలకు నడ్డివిరిచే విధంగా పెంచిన ఆస్తి పనులను వెంటనే రద్దు చేయాలని కోరుతూ బొల్లారం మున్సిపాల్టీ తాత్కాలిక కార్యాలయం ఎదుట మంగళవారం ధర్నా నిర్వహిం చారు. పెంచిన ఆస్తి పన్నులను సామాన్య ప్రజలు కట్టలేని పరిస్థితిలో కొట్టుమిట్టాడుతున్నారని మున్సిపల్ కౌన్సిలర్ వి.హనుమంత్ రెడ్డి, కార్మిక నాయకులు వి.వరప్రసాద్ రెడ్డిలు ఆందోళన వ్యక్తం చేశారు. పన్ను తగ్గించాలని భారీ ర్యాలీ నిర్వహించారు. అనంతరం అధికారుల తీరుపై ఆగ్రహం వ్యక్తం చేస్తూ స్థానికులతో కలిసి దాదాపు గంట పాటు కార్యాలయం ముందు బైఠాయించి నిరసన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా అధికారులు పెంచిన ఆస్తి పన్నులను సమీక్షించుకొని పేదవాడికి న్యాయం జరిగేలా చర్యలు తీసుకోవాలని కోరారు. ఆస్తి పన్నులు భారీగా పెరగడంతో మున్సిపల్ వ్యాప్తంగా నిరసనలు వ్యక్తం అవుతున్నాయి. పేద ప్రజలకు న్యాయం జరగని పక్షంలో అవసరమైతే ఆందోళన కార్యక్రమాలను పెద్ద ఎత్తున చేపడతామని నాయకులు హెచ్చరించారు. ఈ సందర్భంగా ప్రజా ప్రతినిధులు ప్రజలతో కలిసి మున్సిపల్ ఆర్వో శ్రీధర్‌కి ఈ మేరకు వినతి పత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ చంద్రయ్య, నాయకులు శ్రీనివాస్ రెడ్డి, రాజ్ గోపాల్ (బొల్లారం మున్సిపల్ బీఆర్ఎస్ పార్టీఉపాధ్యక్షులు), రమణయ్య, వెంకటయ్య చక్రపాణి (బొల్లారం మున్సిపల్ బీసి సెల్ అధ్యక్షులు), చంద్రారెడ్డి, నర్సింహా రాజు, దిననాథ్, రాజారామ్, లక్కన్, రవితేజ, చిన్నా, దిగంబర్, వర్మ, ఆజామ్, ఆటో యూనియన్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ఇంటి పన్ను తగ్గించాలని ఎంపీడీఓకు వినతి



నవతెలంగాణ-కొండాపూర్

పెంచిన ఇంటి పనులను వెంటనే తగ్గించాలని సీపీఐ (ఎం) కొండాపూర్ మండల కార్యదర్శి కె రాజయ్య ఆధ్వర్యంలో మంగళవారం ఎంపీడీవో విజయలక్ష్మికి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా రాజయ్య మాట్లాడుతూ.. కొండాపూర్ మండల వ్యాప్తంగా 10శాతం పెంచిన ఇంటి పన్నులను వెంటనే తగ్గించాలన్నారు. మండల వ్యాప్తంగా ప్రజలకు ఉపాధి అవకాశాలు లేక ఇబ్బందులు పడుతున్న తరుణంలో ఇంటి పన్నులు పెంచడం సరికాదన్నారు. వందలు, వేలల్లో పన్నులు వసులు చేస్తుండడంతో సాధారణ ప్రజలు కట్టలేని పరిస్థితి ఉందన్నారు. ఇల్లు అమ్ముకొని పన్నులు కట్టే పరిస్థితి ఏర్పడుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. పెంచిన ఇంటి పన్నులను వెంటనే తగ్గించాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో మండల వ్యాప్తంగా ప్రజలను సమీకరించి పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామన్నారు. నాయకులు బాబురావు, రాములు, అనిల్, సంజీవులు తదితరులున్నారు.

బాలికల అభ్యున్నతికి కృషి చేయాలి

నవతెలంగాణ-సంగారెడ్డి



తారా ప్రభుతో కళాశాల (ఏ) సంగారెడ్డిలో ఎన్ఎస్ఎస్ యూనిట్స్, హెూప్ ఆధ్వర్యంలో జాతీయ బాలిక దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ ప్రవీణ మాట్లాడుతూ.. భారతదేశం పురాతన కాలం నుంచి స్త్రీలకు అత్యంత ప్రాధాన్యత ఇచ్చి మహిళలను దేవతలుగా పూజిస్తున్నదన్నారు. కుటుంబంలో చదివిన స్త్రీ ఉంటే ఆ కుటుంబం ఉన్నతమైన జీవనాన్ని గడుపుతుందన్నారు. బాలికల విద్యకు అత్యంత ప్రాధ్యానత ఇవ్వాలన్నారు. అన్ని విషయాల్లో బాలురతో సమానంగా బాలికలకు అవకాశాలు ఇస్తే.. అన్ని రంగాల్లో వారు రాణించి అద్భుత విజయాలను సాధిస్తారన్నారు. కొన్ని కుటుంబాలు బాలికలకు జన్మనివ్వకుండానే వారిని చంపేయటం, స్త్రీలపై దాడులకు పాల్పడటం, బాల్య వివాహాలు చేయటం, బాలికలను బాల కార్మికులుగా మార్చటం దురదృష్టకరమని ఆందోళన వ్యక్తం చేశారు. అవకాశాలు లభిస్తే అన్ని రంగాల్లో బాలికలు రాణిస్తారని.. స్త్రీలకు సమాన అవకాశాలిస్తే దేశాలు అభివృద్ధి పథంలో ముందుంటాయని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ అధికారులు డాక్టర్ జగదీశ్వర్, డాక్టర్ వెంకటేశం, డాక్టర్ సిద్దులు, డాక్టర్ పద్మజ, డాక్టర్ అభిజిత్, శివ దీప్తి, అధ్యాపక బృందం పాల్గొన్నారు.

నవతెలంగాణ
మెదక్
బుధవారం 25 జనవరి 2023



ఎరువుల ఆన్లైన్ విధానంపై డీలర్లకు అవగాహన

పాల్గొన్న వ్యవసాయ శాఖ ఏడీఏ సురేఖ

నవతెలంగాణ-నర్సాపూర్



నర్సాపూర్ మండల పరిధిలోని రెడ్డిపల్లి గ్రామంలో గల రైతు వేదికలో నర్సాపూర్ కౌడిపల్లి వ్యవసాయ శాఖ డివిజన్ పరిధిలోని ఎరువుల డీలర్లకు ఎరువుల ఆన్లైన్ విధానంపై అవగాహన కల్పించారు. ఈ అవగాహన సదస్సులో ఆన్లైన్ ఎరువుల విధానంపై వ్యవసాయ అధికారులు క్లుప్తంగా వివరించారు. రైతులకు ఎరువులు ఏ విధంగా ఇవ్వాలో తదితర విషయాలను ఎరువుల డీలర్లకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఏడీఏలు సురేఖ, పద్మలు, ఏవోలు రమాదేవి, రాజశేఖర్, అనిల్ కుమార్ శ్వేత, ఏఈవోలు శిరీష, దుర్గాప్రసాద్, డీలర్లు హనుమంతరావు, వెంకట్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, నరసింహులు, రాంప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

చెరువు శిఖం ఆక్రమించి బోరువేసిన వారిపై చర్యలు తీసుకోవాలి

నవతెలంగాణ-తూప్రాన్ రూరల్ (మనోహరాబాద్)



చెరువు శిఖంను ఆక్రమించి అక్రమంగా బోరును వేసుకుని సాగుచేస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలని గ్రామ రైతులు కోరారు. ఈ మేరకు రైతులు మంగళవారం తూప్రాన్ ఆర్డీవో శ్యాంప్రకాష్‌కు వినతి పత్రాన్ని అందజేశారు. చేగుంట మండలం చిట్టోజిపల్లి గ్రామంలోని 115, 18, 15 సర్వే నంబరల్‌లో అక్రమంగా కొందరు రైతులు కబ్జా చేసినట్టు తెలిపారు. అందులో బోరు వేసుకుని సాగు చేసుకుంటున్నట్టు అలాంటి వారి నుంచి శిఖం భూమిని స్వాదీనం చేసుకోవాలని రైతులు కోరారు. చేగుంట మండల తహశీల్దార్‌కు ఫిర్యాదు చేసి పది రోజులు గడుస్తున్నా ఇప్పటి వరకు ఎలాంటి చర్యలు తీసుకోవడంలేదన్నారు. తగిన చర్యలు తీసుకుని ప్రభుత్వ భూమిని పర్యవేక్షించి స్వాదీనం చేసుకుని పరిరక్షించాలని రైతులు కోరారు. ఈ కార్యక్రమంలో చిట్టోజిపల్లి గ్రామ రైతులు శ్రీనివాస్, మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

చెరువు అభివృద్ధి పనులను చేపట్టడం అభినందనీయం

నవతెలంగాణ-తూప్రాన్ రూరల్ (మనోహరాబాద్)



గ్రామ చెరువు అభివృద్ధి కార్యక్రమాన్ని చేపట్టడం అభినందనీయమని గ్రామ సర్పంచ్ పూల అర్జున్ పేర్కొన్నారు. మంగళవారం మనోహరాబాద్ మండలం పర్కిబండ గ్రామంలోని పటేల్ చెరువు కట్టను సెహగల్ ట్రస్టు సంస్థ ఎన్‌జీవో ఆధ్వర్యంలో కట్ట మరమ్మత్తు పనులను చేపట్టారు. కాగా మంగళవారం పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా గ్రామ పటేల్ చెరువు కట్ట మరమ్మత్తుతో పాటు వెడల్పు చేయడం, బుష్ క్లీనింగ్, చెరువు శిఖం చుట్టూ రైతులకు, ప్రజలకు అనువుగా ఉండే విధంగా వాకింగ్ ట్రాక్‌ను ఏర్పాటు చేస్తున్నట్టు గ్రామ సర్పంచ్ పూల అర్జున్ తెలిపారు. ఈ కార్యక్రమంలో పిట్ల క్రిష్ణ, కార్యదర్శి నాగరాజు, శివకుమార్, సాయి తదితరులు పాల్గొన్నారు.

విద్యా రంగ సమస్యలు పరిష్కరించాలని మానవ హారం

నవతెలంగాణ-మెదక్ టౌన్



పెండింగ్‌లో ఉన్న విద్యా రంగ సమస్యలు పరిష్కరించాలని ఎబీవీపీ మెదక్ శాఖ ఆధ్వర్యంలో రాందాస్ చౌరస్తాలో 500 మంది విద్యార్థులతో మానవహారం నిర్వహించారు. పెండింగ్ లో ఉన్న ఫీజు రియంబర్స్ మెంట్ స్కాలర్షిప్ విడుదల చేయాలని, ప్రభుత్వ కళాశాలల్లో మౌలిక వసతులు కల్పించాలని, యూనివర్సిటీలలో టీచింగ్, నాన్ టీచింగ్ స్టాఫ్ నోటిఫికేషన్ విడుదల చేయాలని డిమాండ్ చేశారు. మెదక్ నగర కార్యదర్శి భాను ప్రసాద్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం విద్యారంగ సమస్యలు పట్టించుకున్న పాపాన పోలేదని ఆరోపించారు. విద్యారంగ సమస్యలను పరిష్కరించకుండా రాష్ట్రప్రభుత్వం నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తుందన్నారు. ఇప్పటికైనా కళ్లు తెరిచి పెండింగ్‌లో ఉన్న విద్యారంగ సమస్యలను పరిష్కరించాలని, లేనియెడల రాష్ట్ర వ్యాప్తంగా పెద్ద ఎత్తున ఉద్యమం చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కార్యకర్తలు ఉదయ్, రంజిత్, రవితేజ, లోహిత్, విష్ణు, మనోజ్, ఆర్తి, విజయలక్ష్మి, సుదీక్ష పటేల్, శివలక్ష్మి, అనిల్, తదితరులు పాల్గొన్నారు.

ఎల్లమ్మకు ఘనంగా బోనాలు

నవతెలంగాణ-పెద్దశంకరంపేట



మండల పరిధిలోని ఉత్తులూర్ గ్రామంలో మంగళవారం సాయంత్రం గౌడసంఘం ఆధ్వర్యంలో బోనాల పండుగను ఘనంగా తీసుకెళ్లి ఆలయంలో ప్రదక్షిణలు నిర్వహించి అమ్మ వారికి సమర్పించారు. ఈ సందర్భంగా భక్తులు అమ్మవారికి ఓడిబియ్యం నిర్వహించారు. ఎల్లమ్మ ఆలయ నాలుగవ వార్షికోత్సవం సందర్భంగా ఇంటింటి నుంచి మహిళలు బోనాలను ఊరేగింపుగా తీసుకెళ్లి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఎమ్మెల్యేను శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ జంగం సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు. ఈ కార్యక్రమానికి నారాయణఖేడ్ ఎమ్మెల్యే మహరెడ్డి భూపాల్ రెడ్డి హాజరై ఆలయంలో శ్రీనివాస్, బీఆర్ఎస్ పార్టీ మండలాధ్యక్షుడు మురళీపంతులు, వైస్ ఎంపీపీ లక్ష్మి రమేష్, సర్పంచ్ పార్వతీ శంకర్ గౌడ్, నాయకులు పున్నయ్య, పీరాగౌడ్, శంకరయ్య తదితరులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయం

నవతెలంగాణ-చిన్న శంకరంపేట



మండల పరిధిలోని మల్లుపల్లి గ్రామానికి చెందిన చౌదరిపల్లి నర్సింలు నివాస పురి గుడిసే ఇటీవల ప్రమాదవశాత్తు కాలిపోయింది. విషయం తెలుసుకున్న మెదక్ ఎమ్మెల్యే పద్మా దేవేందర్ రెడ్డి ఆదేశాల మేరకు బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు పట్లోరి రాజు ఆర్థిక సహాయం అందజేశారు. మంగళవారం బాధితులకు బియ్యం, బట్టలు ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిరాశ్రయులు అయిన నర్సింలు కుటుంబానికి డబుల్ బెడ్రూం ఇల్లు మంజూరు చేయడానికి కృషి చేస్తానని హామి ఇచ్చారు. సర్పంచ్ లక్ష్మి శంకరయ్య రుద్రారం సర్పంచ్ మంచాల లక్ష్మణ్, యేమ చంద్రం, బందెల ప్రభాకర్, మెట్టు గణేష్, యేమ దుర్గపతి, కర్రోల్ల నాగరాజు, ఇమ్మడి నరేష్, అరికెల ఎల్లం, సంతోష్, చిటుకుల శేషాద్రి, షేరి నారాయణ, ఆరికెల కృష్ణ, కంటేష్, పృథ్విరాజ్, లచపతి తదితరులు పాల్గొన్నారు.

శమ్నాపూర్ గ్రామంలో ఉరి వేసుకుని యువకుడు ఆత్మహత్య


నవతెలంగాణ-హవేలీ ఘనపూర్



హవేలీ ఘనపూర్ మండలంలోని శమ్నాపూర్ గ్రామానికి చెందిన పోతరాజు నాగరాజు(28) గత కొంత కాలంగా అనారోగ్యంతో బాధ పడుతున్నాడు. కడుపునొప్పిని భరించలేక మంగళవారం నాగరాజు ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. మృతుడి భార్య రమ్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఏఎస్ఐ రాజు తెలిపారు.

భాషా పండితులకు, పీఈటీలకు పదోన్నతి కల్పించాలి

నవతెలంగాణ-చేగుంట



పీఈటీలకు, భాష పండితులకు పదోన్నతులు కల్పించాలని తపస్సు జిల్లా ప్రధాన కార్యదర్శి చల్ల లక్ష్మణ్ పేర్కొన్నారు. చేగుంటలో మంగళవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో తపస్ జిల్లా ప్రధాన కార్యదర్శి చల్లా లక్ష్మణ్ మాట్లాడుతూ ప్రభుత్వం బదిలీ ప్రక్రియలో 317 జీఓ ద్వారా స్థానికత కోల్పోయిన ఉపాధ్యాయులను ప్రమోషన్ ద్వారా ఖాళీ అయిన స్థానాలలో వారిని వారి సొంత జిల్లాలకు పంపి, వారికి న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. 2023 పిఆర్సి కమిటీని వెంటనే ఏర్పాటు చేయాలని, అలాగే ఉద్యోగులకు డీఏ పాత బకాయిలను వెంటనే చెల్లించాలని కోరారు. పీఈటీల, హిందీ, తెలుగు భాషా పండితులకు పదోన్నతులు కల్పించాలన్నారు. జీపిఎఫ్ పార్టీ ఫైనల్ చెల్లింపులు చేయాలని, ప్రభుత్వ పాఠశాలలో పారిశుధ్య కార్మికులను నియమించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి సురేందర్, చేగుంట, నార్సింగి తపస్ మండల అధ్యక్షులు రావుల వెంకటేష్, మల్లేష్, ఈశ్వరయ్య తదితరులు పాల్గొన్నారు.

అక్రమంగా మట్టిని తరలిస్తే కఠిన చర్యలు

రెండు టిప్పర్ల సీజ్ : తహశీల్దార్ భిక్షపతి

నవతెలంగాణ-తూప్రాన్ రూరల్ (మనోహరాబాద్)



మండలంలో ఎక్కడైనా అక్రమంగా మట్టిని తరలిస్తే చట్టపరమైన చర్యలు తీసుకోవడంతో పాటు వాహనాలను సీజ్‌చేయనున్నట్టు మనోహరాబాద్ తహశీల్దార్ భిక్షపతి హెచ్చరించారు. అక్రమంగా మట్టిని తరలిస్తున్నట్టు అందిన సమాచారంతో సోమవారం అర్ధరాత్రి మండలంలోని కూచారంలో దాడులు నిర్వహించి రెండు టిప్పర్లను సీజ్ చేసినట్టు తహశీల్దార్ తెలిపారు. మంగళవారం తన కార్యాలయంలో విలేఖరులతో మాట్లాడుతూ మండలంలోని పలు గ్రామాల్లో అక్రమ మట్టి దందా కొనసాగుతున్నట్టు తమ దృష్టికి వచ్చిందన్నారు. ఇకపై ఎవరైనా అక్రమంగా అనుమతులు లేకుండా మట్టి దందాను కొనసాగిస్తే, వారిపై చట్టపరమైన చర్యలుంటాయని తెలిపారు. సోమవారం చేసిన దాడిలో రెండు టిప్పర్లను పట్టుకుని పోలీస్టేషన్‌కు తరలించినట్టు తహశీల్దార్ భిక్షపతి తెలిపారు. ఇకపై ప్రతి రోజు అక్రమ మట్టి దందాపై ప్రత్యేక నిఘాను ఏర్పాటు చేయనున్నట్టు తెలిపారు.

సర్వరోగ నివారిణి

వేప చెట్టుకే రోగం వస్తే ..

నవతెలంగాణ-నిజాంపేట


గ్రామీణ ప్రాంతాలలో ఎక్కడ చూసినా వేప చెట్లు కనిపిస్తుంటాయి. పూర్వకాలంలో వేప చెట్టుతో ఎన్నో ఔషధ గుణాలు కలిగిన మందులను తయారు చేసేవారు. మరి వేప చెట్టుకి రోగం వస్తే ఎట్ల పరిస్థితి అంటూ నిజాంపేట గ్రామస్తులు ఆందోళన చెందుతున్నారు. మెదక్ జిల్లా నిజాంపేట మండల కేంద్రంలోని గ్రామ నడి వీధిలో గ్రామ కచేరి, హనుమండ్ల గుడి దగ్గర వేప చెట్టు ఉన్నది. ప్రతినిత్యం వందల మంది ఆ చెట్టు నీడన కూర్చుండేవారు. గ్రామానికి సంబంధించిన ఎలాంటి సమస్యలైనా అక్కడ కూర్చుండి చర్చించుకునేవారు. గ్రామంలో ఎక్కడ చూసినా పచ్చటివేప చెట్లు కనిపిస్తుండేటివి, అవి ప్రస్తుతం ఎక్కడ చూసినా ఎండిపోయి కనిపిస్తున్నాయి. వేప చెట్టు అంటే ఎన్నో ఔషధ గుణాలు కలిగి ఉన్నది. వేప కల్లు, ఉదయం లేవగానే మనిషి వేప పుల్లతో పళ్ళు తోముకుంటే ఆరోగ్యానికి ఎంతో మంచిది అని పూర్వీకులు చెబుతుండేవారు. ఇప్పటికి గ్రామాలలో వేప పుల్లలతోనే పళ్ళు తోముకుంటారు బిపి షుగర్ లాంటి వ్యాధులు దరి చేరవు,. కానీ ఇప్పుడు వేప పుల్లలతోని పళ్ళు తోమాలంటే భయపడుతున్నారు . ప్రభుత్వాలు ప్రతి ఒక్కదాని మీద పరిశోధనలు చేస్తూనే ఉన్నారు, మానవులపై ,పశువులపై, చెట్లపై కూడా పరిశోధనలు జరుపుతున్నారు. కానీ వేప చెట్టుపై కూడా క్షుణ్ణంగా పరిశోధనలు చేసి కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రభుత్వాలపై ఉన్నదని పలువురు గ్రామస్తులు పేర్కొన్నారు,

చెట్టు నీడన కూర్చుండే వారు

ఎండి గౌస్ బాషా. నిజాంపేట



ఒకప్పుడు నిజాంపేట నడి వీధిలో ఈ చెట్టు ఎంతో పచ్చదనంతో ఉండి చల్లటి గాలినిస్తూ పదుల కొద్దిమంది ఈ చెట్టు నీడన కూర్చుండే వారు. ప్రస్తుతం ఈ చెట్టు ఎండిపోవడంతో గ్రామస్తులు ఆందోళన చెందుతున్నారు. ప్రభుత్వాలు స్పందించి చెట్లకు తగిలిన వ్యాధులను గుర్తించి పరిశోధనలు చేయాలని కోరుతున్నాను



చెట్టు ఎండిపోకుండా మందులను కనుక్కోవాలి

భాను ప్రసాద్, నిజాంపేట



తెలంగాణ ప్రభుత్వం అన్నింటి మీద పరిశోధనలు జరుపుతున్నప్పటికీ వేప చెట్లపై కూడా పరిశోధనలు జరిపి వేప చెట్లు ఎందుకు ఎండిపోతున్నాయో ఎవరికి అర్థం కావడం లేదు. వేరే చెట్లు ఎందుకు ఎండిపోవడం లేదు, వేప చెట్లే ఎండిపోవడానికి కారణాలు ఏమిటో ప్రభుత్వాలు వెంటనే స్పందించి వేప చెట్లు ఎండిపోకుండా వెంటనే మందులు కనుక్కోవాలని కోరుచున్నాను.

దోమలతో విషజ్వరాలకు గురవుతున్న హాస్టల్ విద్యార్థులు

- కనీస సౌకర్యాలు కల్పించాలి
- కలిషిత నీరు తాగుతూ ఎలర్జితో విద్యార్థుల ఇబ్బందులు
- ఎస్ఎఫ్ఐ మెదక్ బాధ్యులు జగన్

నవతెలంగాణ-హవేలీ ఘనపూర్

సర్దన బీసీ హాస్టల్ విద్యార్థులు దోమలతో విష జ్వరాలకు గురవుతున్నారని, చాలా సమస్యలతో కొట్టుమిట్టాడుతున్నారని ఎస్ఎఫ్ఐ మెదక్ జిల్లా బాధ్యులు జగన్ అన్నారు. మంగళవారం మండల పరిధిలోని సర్దన బీసీ హాస్టల్‌ను ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో పరిశీలించారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా బాధ్యులు జగన్ మాట్లాడుతూ హాస్టల్లో నీరు నిండిపోవడం వల్ల విద్యార్థులు దుర్వాసనతో ఇబ్బంది పడుతున్నారన్నారు. ఎక్కువ బాత్రూంలు ఉన్నా నాలుగు బాత్రూవమ్‌లతోనే సరిపెడుతూ మిగతా బాత్రూంలకు తాళాలు వేయించారన్నారు. హాస్టల్‌లో విద్యార్థులకు దుస్తులు, బ్యాగులు, గిన్నెలు, గ్లాసులు అందజేయడం లేదన్నారు. విద్యార్థులు స్నానాలు బయట చేయడం వల్ల చలికి వణికి పోతున్నాంన్నారు. హాస్టల్లో విద్యార్థులకు సరైన భోజనం అందించకపోవడంతో ఇబ్బంది పడుతున్నారన్నారు. రాత్రి వేళలో పడుకుందామంటే దోమలు విపరీతంగా ఉండడం వల్ల విద్యార్థులు అందరూ దోమలతో యుద్ధం చేస్తున్నారని వాపోయారు. హాస్టల్లో ఆడుకుందామంటే ఆట వస్తువులు లేక విద్యార్థులు వెలవెలబోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. హాస్టల్ పూర్తిగా శిథిలావస్థకు చేరుకోవడంతో చాలా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. జిల్లా బీసీ వెల్ఫేర్ అధికారుల తనిఖీలు లేకపోవడంతో వార్డెన్లకు ఇష్ట రాజ్యం అయిపోయిందని ఆయన మండిపడ్డారు. అధికారులకు విద్యార్థుల భవిష్యత్తుపై చిత్తశుద్ధి ఉంటే ప్రతి హాస్టల్‌ను పర్యవేక్షణ చేయాలని డిమాండ్ చేశారు. సర్దన బీసీ హాస్టల్ వార్డెన్‌పై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. జిల్లా బీసీ వెల్ఫేర్ అధికారులు బీసీ హాస్టల్ సమస్యలు పరిష్కరించాలని,



సమస్యలను పరిష్కరించని ఎడల హాస్టల్ ముందు ఆందోళన కార్యక్రమం చేపడతామని, జిల్లా బీసీ వెల్ఫేర్ ఆఫీసును ముట్టడి చేపడతామని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు గణేష్, భానుప్రకాష్, రాజు, అజయ్ తదితరులు పాల్గొన్నారు.

పేద ప్రజల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం

- ఎఫ్‌డీసీ ఛైర్మన్ వంటేరు ప్రతాప్‌రెడ్డి

నవతెలంగాణ-తూప్రాన్ రూరల్ (మనోహరాబాద్)



కంటి చూపు చికిత్స కోసం ఆర్థికంగా లేని పేద ప్రజలు కంటి చూపు సమస్యతో ఇబ్బందులు పడకూడదనే లక్ష్యంతో ప్రతి ఒక్కరికి కంటి వైద్యం అందిచేందుకు కంటి వెలుగు కార్యక్రమాన్ని సీఎం కేసీఆర్ చేపట్టారని రాష్ట్ర అటవీ అభివృద్ధి కార్పొరేషన్ ఛైర్మన్ వంటేరు ప్రతాప్‌రెడ్డి పేర్కొన్నారు. రెండవ విడత కంటి వెలుగు కార్యక్రమంలో బాగంగా మండలంలోని కొండాపూర్ గ్రామంలో ఏర్పాటు చేసిన ఉచిత కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా వంటేరు ప్రతాప్‌రెడ్డి మాట్లాడుతూ నిరుపేదలు ఆర్థిక ఇబ్బందులతో కంటి వైద్యం పొందలేక ఇబ్బందులు పడుతున్నారని, వారి కోసం ఉచితంగా కంటి వెలుగు కార్యక్రమాన్ని తీసుకువచ్చినట్టు తెలిపారు. వైద్య శిబిరంలో ప్రతి ఒక్కరికి ఉచితంగా పరీక్షలు నిర్వహించి కంటి అద్దాలు, చికిత్స మందులను అందజేయనున్నట్టు గ్రామాల్లోని ప్రజలు కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈకార్యక్రమంలో జిల్లా డీపిసి మేనేజర్ కృష్ణమూర్తి, ఎంపీపీ పురం నవనీత రవిముదిరాజ్, ఉమ్మడి మండలాల పీఏసీఎస్ ఛైర్మన్ మెట్టు బాలక్రిష్ణారెడ్డి, ఎంపీడీవో అరుంధతి, రాష్ట్ర సర్పంచ్‌ల ఫోరం వర్కింగ్ ప్రెసిడెంట్ చిట్కుల్ మహిపాల్‌రెడ్డి, వైస్ ఎంపీపీ యంజాల విఠల్‌రెడ్డి, సర్పంచ్ చింతల మమత రవిముదిరాజ్, మండల పార్టీ అధ్యక్షులు పురం మహేశ్వర్‌ముదిరాజ్, ఉపసర్పంచ్ కూకల వెంకటేష్‌యాదవ్, బాబుముదిరాజ్, సత్యనారాయణ, రాముయాదవ్, వైద్య సిబ్బంది, ప్రజలు పాల్గొన్నారు.

బాలికల ఆత్మ రక్షణ కోసం కరాటే

- ఎంఈఓ యాదగిరి

నవతెలంగాణ-వెల్దుర్తి



బాలికల ఆత్మ రక్షణ కోసం కరాటే ఎంతగానో ఉపయోగపడుతుందని మండల విద్యాధికారి యాదగిరి అన్నారు మంగళవారం మండల కేంద్రంలోని జెడ్‌పీహెచ్ఎస్ పాఠశాల ఆవరణంలో జాతీయ బాలికల దినోత్సవం పురస్కరించుకొని 300 మంది విద్యార్థిని విద్యార్థులకు పాఠశాల ఫిజికల్ డైరెక్టర్ ప్రతాప్ సింగ్ రాథోడ్ కరాటే శిక్షణ ఇవ్వడం జరిగిందన్నారు. కేంద్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు ప్రతి పాఠశాలలో కరాటే పోటీలు నిర్వహించడం జరుగుతుందన్నారు. అందులో భాగంగానే మండల కేంద్రంలో హైస్కూల్ ప్రాంగణంలో కరాటే పోటీలు నిర్వహించడం జరిగిందన్నారు గతంలో రాష్ట్ర స్థాయి జాతీయస్థాయిలో జరిగిన కరాటే పోటీల్లో పాల్గొని పథకాలను సాధించడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా వారి ఉద్దేశించి మండల విద్యాధికారి యాదగిరి మాట్లాడారు. బాలికలకు కరాటే ఎంతో అవసరం ఎవరిని కొట్టడానికి కాదని ఆత్మ రక్షణకు అవసరమన్నారు. సమాజంలో ఆడపిల్లలపై జరుగుతున్న అఘాయిత్యాలను ఎదుర్కొవడానికి కరాటే అవసరమేనన్నారు పాఠశాల ఇన్చార్జి ప్రధానోపాధ్యాయుడు సాంబయ్య మాట్లాడుతూ విద్యార్థుల్లో కరాటే శిక్షణతో శరీర దృఢత్వం, మానసిక ఉల్లాసం పెంపొందుతుందన్నారు.

ఘనంగా మార్కండేయ స్వామి జయంతి









నవతెలంగాణ-కౌడిపల్లి

మండల కేంద్రమైన కౌడిపల్లిలో మార్కండేయ మహర్షి జయంతిని మండల పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో మంగళవారం ఘనంగా నిర్వహించారు. మండల పద్మశాలి సంఘం అధ్యక్షుడు పిశ్కే నర్సింహులు ఆధ్వర్యంలో స్థానిక బస్టాండ్ వద్ద సంఘం సభ్యులు మార్కండేయ మహర్షి చిత్రపటానికి పూల మాలవేసి నివాళులర్పించారు. ఐకమత్యంగా ఉండి పద్మశాలిల అభివృద్ధికి కృషి చేయాలని తెలిపారు. ఈకార్యక్రమంలో పద్మశాలి సంఘం నాయకులు డాక్టర్ పురుషోత్తం, పద్మ దుర్గయ్య, సంభారపు తిరుమలేష్, సగ్గం భీమేష్, మంత్రి కృష్ణ, పోల శేఖర్, లక్ష్మణ్, పి శ్రీనివాస్, కే శ్రీనివాస్, సాలె శ్రీనివాస్, శ్యాంకుమార్, వనం రవి, కృష్ణ, అంకం ఆంజనేయులు, వెంకటేశ్ పాల్గొన్నారు

నవతెలంగాణ-చేగుంట : మార్కండేయ జయంతిని పురస్కరించుకొని చేగుంట చేనేత పద్మశాలి సంఘం వారు మంగళవారం మార్కండేయ చిత్రపటానికి పూలమాల వేసి జయంతి వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మార్కండేయ పద్మశాలి కుల బాంధవుడన్నారు.

నవతెలంగాణ-పెద్దశంకరంపేట : పద్మశాలి కులస్తులు ఐకమత్యంగా ఉండాలని మండల పద్మశాలి సంఘం అధ్యక్షులు గుజ్జరి కనకరాజు అన్నారు. మంగళవారం పెద్దశంకరంపేట పట్టణంలోని మార్కండేయ ఆలయంలో మండల, పట్టణ పద్మశాలి సంఘాల ఆధ్వర్యంలో మార్కండేయ జయంతి సందర్భంగా జెండాను ఆవిష్కరించారు. మార్కండేయ ఆలయంలో స్వామి వారికి కనకరాజు దంపతులతో పాటు మండల పద్మశాలి సంఘం సభ్యులు ప్రత్యేక పూజలు నిర్వహించి అభిషేకాలు చేశారు. చేనేత కార్మికులకు ఉపాధిలేకుండా. పోయిందని చేనేత బంధు పథకం ప్రభుత్వం ప్రవేశపెట్టాలని ప్రభుత్వానికి విన్నవించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ జంగం శ్రీనివాస్, పట్టణ పద్మశాలి సంఘం అధ్యక్షులు వద్నర్ల మల్లేశం, మండల బీఆర్ఎస్ అధ్యక్షులు మురళీ పంతులు, ఎంపీటీసీ వీణా సుబాష్ గౌడ్, నాయకులు ఆర్ఎన్, సంతోష్, పద్మశాలి సంఘం బాధ్యులు అనిల్, డాక్టర్ పదాల రవి, లింగం, రాము, విఠల్, వెంకటేశం, రమేష్, పెంటయ్య, పడాల నాగరాజు, తదితరులున్నారు.

నవతెలంగాణ-హవెలిఘనపూర్ : పద్మశాలిల ఆరాధ్య దైవం స్వామి మార్కండేయ జయంతి వేడుకలను మండల కేంద్రంలో ఆయన చిత్రపటానికి పూలమాలు వేసి జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. హవేలీ ఘనపూర్ మండలంలోని మంగళవారం పద్మశాలిల కుల బంధువు మార్కండేయ స్వామి జయంతి ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పద్మశాలి సంఘం నాయకులు శ్రీపాల్ గణపతి, ఓంకార్ కృష్ణ, సంఘ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

సమాజ సేవను బాధ్యతగా ముందుకు రావాలి

హెల్ప్‌ఏజ్ ప్రొటెక్షన్ ఆఫీసర్ మహేష్



నవతెలంగాణ-తూప్రాన్ రూరల్ (మనోహరాబాద్)

హెల్ప్‌ఏజ్ ఇండియా స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో ప్రతి వారం మండలంలోని గ్రామాల్లో సందర్శించి వృద్ధులకు ఉచితంగా బీపీ, షుగర్ పరీక్షలు నిర్వహించి వారికి మందులను ఉచితంగా అందజేస్తున్నట్టు హెల్ప్‌ఏజ్ ఇండియా స్వచ్ఛంద సంస్థ ప్రొటెక్షన్ ఆఫీసర్ నక్క మహేష్ తెలిపారు. మంగళవారం తూప్రాన్ మున్సిపల్ కేంద్రంలో ఉచిత దంత వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా మహేష్ మాట్లాడుతూ మైండ్ ట్రీ సాఫ్ట్‌వేర్ కంపెనీ ఆర్థిక సహాయంతో ఈ ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ శిబిరానికి వివిధ గ్రామాలకు చెందిన వృద్ధులు పాల్గొని దంతాలను పెట్టించుకోవడం, బలహీనంగా ఉన్న దంతాలను తీసేయించుకోవడం జరిగిందన్నారు. హెల్ప్ ఏజ్ ఇండియా స్వచ్ఛంద సంస్థ ద్వార ప్రతి వారానికి ఒకసారి సందర్శించి ఉచితంగా పరీక్షలు నిర్వహించి మందులను అందజేస్తున్నట్టు తెలిపారు. హెల్ప్‌ఏజ్ చేస్తున్న సేవలను గుర్తించిన మైండ్ ట్రీ కంపెనీ ద్వార ఆర్థిక సహాయం అందించడం గర్వకారణమని, ఇలాగే ప్రతి కంపెనీ కూడా ముందుకు వచ్చి బాధ్యతగా సమాజ సేవకు పాటుపడాలని సూచించారు. ఈ వైద్య శిబిరంలో దంతవైద్యులు అజయ్, డాక్టర్ గౌస్, ఫార్మసిస్టు రమేష్, డాక్టర్ పాల్, అంబులెన్స్ సిబ్బంది అధిక సంఖ్యలో ప్రజలు పాల్గొన్నారు.

ఎంపీడీవోను సన్మానించిన ఎంపీటీసీల పోరం

నవతెలంగాణ-చిన్న శంకరంపేట



చిన్న శంకరంపేట మండల పరిషత్ అభివృద్ధి అధికారిగా ఇటీవల కడవెరుగు ప్రవీణ్ పదవి బాధ్యతలు చేపట్టారు. మండల ఎంపీటీసీల పోరం తరపున మంగళవారం ఎంపీడీవోకు మర్యాద పూర్వకంగా శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఎంపీఓ గిరిధర్ రెడ్డి, వైస్ ఎంపీపీ సత్యనారాయణ గౌడ్, మండల ఎంపీటీసీల పోరం అధ్యక్షులు శివకుమార్, గజగట్ల పల్లి ఎంపీటీసీ చంద్రం ప్రసాద్ గౌడ్, అంజగౌడ్, జంగా రాయి పీఏసీఎస్ మాజీ ఛైర్మన్ ఆవుల గోపాల్ రెడ్డి పాల్గొన్నారు.

ఒంటరి మహిళపై లైంగిక దాడి

నవతెలంగాణ-వెల్దుర్తి

ఒంటరిగా ఉన్న మహిళపై లైంగికదాడికి పాల్పడిన వ్యక్తిపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై మధుసూదన్ గౌడ్ తెలిపారు. ఎస్ఐ తెలిపిన వివరాల ప్రకారం చర్లపల్లి గ్రామానికి చెందిన 24 ఏళ్ల యువతి తన ఇంట్లో ఒంటరిగా ఉండడాన్ని గమనించి అదే గ్రామానికి చెందిన కృష్ణయ్య ఇంట్లోకి చొరబడి ఆమెపై లైంగికదాడికి పాల్పడ్డాడు. బాధితురాలి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేసున్నామని ఎస్ఐ మధుసూదన్ గౌడ్ తెలిపారు. నిందితుడైన కృష్ణయ్యను అదుపులోకి తీసుకొని రిమాండ్‌కు తరలించినట్లు ఎస్ఐ తెలిపారు.

కాంగ్రెస్ కార్యకర్త కుటుంబానికి పరామర్శ

నవతెలంగాణ-చేగుంట



చేగుంట మండలం పోలంపల్లి గ్రామంలో ఇటీవల కాంగ్రెస్ పార్టీ నాయకులు కొండి శ్రీనివాస్ తండ్రి మృతి చెందారు. విషయం తెలుసుకొని శ్రీనివాస్ కుటుంబాన్ని కాంగ్రెస్ కార్యకర్తలతో కలిసి, దుబ్బాక నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి చెరుకు శ్రీనివాసరెడ్డి మంగళవారం పరామర్శించి ఓదార్చారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు కాశ బోయిన శ్రీనివాస్, వడ్ల నవీన్ కుమార్, స్టాలిన్ నర్సింలు, పుర్రె ఆగమయ్య పాల్గొన్నారు.

శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి ఆలయంలో పూజలు

నవతెలంగాణ-చేగుంట



అమ్మవారి ఆత్మార్పణ దినోత్సవ సందర్భంగా చేగుంట పట్టణం రైల్వేస్టేషన్లో ఉన్న జై వాసవి శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి ఆలయంలో మంగళవారం మహిళలందరూ సామూహిక కుంకుమార్చన, లలితా పారాయణం చేసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. తమ కుటుంబ సభ్యులు, ప్రజలందరూ బాగుండాలని అమ్మవారిని వేడుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ అయిత వెంకటలక్ష్మి, ఆర్యవైశ్య సంఘం సభ్యులు, వాసవి కన్యకా పరమేశ్వరి ఆలయ కార్యకర్తలు పాల్గొన్నారు.

ఆరు బయట మలవిసర్జన వద్దు, మరుగుదొడ్డి ముద్దు

నవతెలంగాణ-చేగుంట



ఆరుబయట మలవిసర్జన వద్దు మరుగుదొడ్డి ముద్దు, ప్రతి ఒక్కరు మరుగుదొడ్డి నిర్మించుకోవాలని సర్పంచ్ కొటారి అశోక్ పేర్కొన్నారు. చేగుంట మండలం చిన్నశివనురు గ్రామంలో మహిళా సంఘాల సభ్యులతో గ్రామపంచాయతీ కార్యాలయంలో మంగళవారం ప్రత్యేక గ్రామసభ నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ మహిళా సంఘాల గ్రూప్ సమస్యలు ఏమి ఉన్న సర్పంచ్ దృష్టికి తీసుకురావాలన్నారు. అలాగే ప్రతి ఒక్కరు గ్రామంలో సామూహిక మరుగుదొడ్లు పూర్తిగా నిర్మించాలని, మహిళలు ఆరుబయటకు మలవిసర్జనకు వెళ్లొద్దని, మహిళలకు ఏమన్నా సమస్యలు ఉంటే తెలపాలని కోరారు. పరిశుభ్రత, శానిటేషన్ గురించి వివరించారు. తడి చెత్త, పొడి చెత్తను వేరు చేయడం కోసం గ్రామంలో రెండు బుట్టలు అందజేశామన్నారు. పాఠశాలలో మరుగుదొడ్లు లేక ఇబ్బంది పడుతున్న బాలికలకు త్వరగా మరుగుదొడ్డి నిర్మించి బాలికలకు అందజేస్తామని సర్పంచ్ కొటారి అశోక హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ స్వామి, వార్డు సభ్యులు, గ్రామ పంచాయతీ కార్యదర్శి ఎల్లం, గ్రామ మహిళా సంఘాల సభ్యురాలు, మహిళలు, పాఠశాల ఉపాధ్యాయులు, బాలికలు తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ 4
సిద్దిపేట
బుధవారం 25 జనవరి 2023



షెడ్యూల్‌కులాల రైతులకు రైతు శిక్షణ కార్యక్రమం



నవతెలంగాణ-ములుగు

కొండా లక్ష్మణ్ ఉద్యాన విశ్వవిద్యాలయంలో మంగళవారం షెడ్యూల్ కులాల రైతులకు వైస్ ఛాన్సలర్ ఆధ్వర్యంలో శిక్షణ ఇచ్చారు. లింగార్షక బుట్టలు, సోలార్ లైట్ ట్రాప్స్ వాడకంతో పురుగుల మందుల వినియోగం తగ్గుతుందని, ఆహార పంటలలో రసాయనిక అవిశేషాలు తగ్గించొచ్చని, రైతులు రసాయన పురుగుల మందులు మీద పూర్తిగా ఆధారపడకుండా ప్రత్యామ్నాయ మార్గాలపై దృష్టి సారించాలన్నారు. ఉద్యానవసిటీ వైస్ ఛాన్సలర్ డాక్టర్ బీ నీరజ ప్రభాకర్ అన్నారు. మంగళవారం ములుగులోని కొండా లక్ష్మణ్ తెలంగాణ రాష్ట్ర విశ్వవిద్యాలయం ప్రధాన ప్రాంగణంలో జరిగిన షెడ్యూల్ కులాల రైతుల శిక్షణ కార్యక్రమంలో వైస్ ఛాన్సలర్ రైతులకు అంగర్షక బుట్టలు, సోలార్ లైట్ ట్రాక్స్ రైతులకు అందించారు ఈ కార్యక్రమంలో ఉద్యానవసితి అధికారులు ఉద్యాన అధికారులు తదితరులు పాల్గొన్నారు.

ఆదర్శ పాఠశాలలో అడ్మిషన్లకు నోటిఫికేషన్



నవతెలంగాణ-దౌల్తాబాద్ : తెలంగాణ ఆదర్శ పాఠశాల 2023-24 విద్యా సంవత్సరానికి రాష్ట్ర ప్రభుత్వం నోటిఫికేషన్ విడుదల చేశామని ప్రిన్సిపాల్ నర్సింగరావు యజ్ఞశ్రీ తెలిపారు. సోమవారం విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడుతూ ఆరో తరగతిలో 100 సీట్లు, 7, 8, 9, 10 తరగతిలో ఖాళీలకు సంబంధించిన దరఖాస్తులను స్వీకరిస్తామన్నారు. ఈనెల 10 నుండి ఫిబ్రవరి వరకు 15 వరకు దరఖాస్తుకు చేయడానికి చివరి గడువు, హాల్ టికెట్ ను డౌన్లోడ్ చేసుకోవచ్చున్నారు. ఏప్రిల్ ఎనిమిదో తేదీ వరకు హాల్ టికెట్లు డౌన్లోడ్ చేసుకోవచ్చు ఏప్రిల్ 16వ తేదీన రాత పరీక్షలు నిర్వహించడం జరుగుతుందనిది. మే 25వ తేదీన31 వరకు పాఠశాల వారీగా ఎంపికైన జాబితాను విడుదల చేయడం జరుగుతుంది. ప్రదర్శన తేదీ 24 ఏప్రిల్ 2023- 3104-2023 ధ్రువీకరణ పత్రాలను పరిశీలన కొనసాగుతుంది.తరగతుల నిర్వహణ జూన్ ఒకటో తేదీన జరుగుతుంది. దరఖాస్తు చేయుటకు పరీక్ష ఫీజు ఓసి విద్యార్థులకు 200 రూపాయల ఫీజు, ఎస్సీ, ఎస్టీ బీసీ, ఈడ ప్లస్ విద్యార్థి విద్యార్థులకు 125 రూపాయలు చెల్లించాలని తెలిపారు.

ఫుట్‌బాల్ అసోసియేషన్ ఏర్పాటు

నవతెలంగాణ-కొండపాక



కొండపాక మండలం ఫుట్‌బాల్ అసోసియేషన్ ఏర్పాటయింది. అధ్యక్షులుగా శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శిగా ఎండి అజహార్ షరీఫ్ ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మండలంలో ఫుట్ బాల్ క్రీడ అభివృద్ధికి తమ వంతు కృషి చేస్తామన్నారు.

ఆర్థిక సహాయం అందజేత

నవతెలంగాణ-జగదేవపూర్



జగదేవపూర్ మండల పరిధిలోని తిగుల్ గ్రామానికి చెందిన చింత లక్ష్మయ్య(48) అనారోగ్యంతో బాధ పడుతూ మృతి చెందాడు. విషయం తెలుసుకున్న స్థానిక సర్పంచ్ కప్పర భాను ప్రకాష్ రావు బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. అనంతరం ఆ కుటుంబానికి రూ.3 వేల ఆర్థిక సహాయం అందజేశారు. కార్యక్రమంలో చింత సత్యనారాయణ, నిల రమేష్, చింత బాల్ నర్సయ్య చౌదరి, కరుణాకర్, గణేష్ తదితరులు ఉన్నారు.

వైభవంగా ఎల్లమ్మ జమదగ్ని కల్యాణం



నవతెలంగాణ-దుబ్బాక

దుబ్బాక పరిధిలోని అక్బర్ పేట భూంపల్లి మండలం పోతారెడ్డిపేట గ్రామంలో జరుగుతున్న రేణుక ఎల్లమ్మ జమదగ్ని కల్యాణ మహోత్సవానికి మెదక్ ఎంపీ కొత్త ప్రభాకర్ రెడ్డి మంగళవారం హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఏఎంసీ చైర్ పర్సన్ జ్యోతి కృష్ణ,ఉపసర్పంచ్ రవి చారి, గౌడ సంఘం ప్రతినిధులు ఎంపీ ప్రభాకర్ రెడ్డిని శాలువాతో సన్మానించారు. జెడ్పీటీసీ కడతాల రవీందర్ రెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ శేర్ల కైలాష్,గౌడ సంఘం నాయకులు, బీఆర్ఎస్ నాయకులు ఉన్నారు.

శస్త్రచికిత్స కోసం రూ.10 వేల ఆర్థిక సహాయం

నవతెలంగాణ-బెజ్జంకి



మండల పరిధిలోని గాగిల్లపూర్ గ్రామానికి చెందిన మండల ఫొటోగ్రాఫర్స్ అసోసియేషన్ సభ్యుడు కటోజ్వల సంతోష్ కిడ్నీ సంబంధిత వ్యాధితో గత కొంత కాలంగా బాధపడుతున్నాడు. బాధితుడి శస్త్రచికిత్స కోసం మంగళవారం మండల ఫొటో మరియు వీడియో గ్రాఫర్స్ అసోసియేషన్ సభ్యులు రూ.10 వేలు ఆర్థిక సహాయం అందజేశారు. రాష్ట్ర ఫోటో మరియు వీడియో గ్రాపర్స్ అసోసియేషన్ కార్యవర్గ సభ్యులు, కరీంనగర్ అధ్యక్షుడు సిరి రవిలకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండలాధ్యక్షుడు బండిపెల్లి నరేశ్, గంగాధర శ్రీను,రాజ్ కూమార్,టేకు రమేశ్ పాల్గొన్నారు.

రామేశ్వరంపల్లిలో వాటర్ క్యాన్లు పంపిణీ



నవతెలంగాణ-దుబ్బాక

దుబ్బాక పరిధిలోని అక్బర్ పేట భూంపల్లి మండలం రామేశ్వరంపల్లి గ్రామంలో మెదక్ ఎంపీ కొత్త ప్రభాకర్ రెడ్డి చేతుల మీదుగా 200 మందికి వాటర్ క్యాన్లను పంపిణీ చేశారు. ఎంపీ ప్రభాకర్ రెడ్డి సొంత డబ్బులతో వాటర్ క్యాన్లను కొనుగోలు చేసి పంపిణీ చేశారు. సర్పంచ్ పల్లె సుగుణ, ఉప సర్పంచ్ శ్యామ రవి, జెడ్పీటీసీ కద్తాల రవీందర్ రెడ్డి, పంచాయతీ సెక్రెటరీ రఘురామకృష్ణ, వైస్ ఎంపీపీ అస్క రవి, పిఏసిఎస్ చైర్మన్ శేర్ల కైలాష్,బి ఆర్ ఎస్ నాయకులు చింతల కృష్ణ,పలువురు పాల్గొన్నారు.

మంత్రి హరీశ్‌రావుకు కృతజ్ఞతలు

నవతెలంగాణ-సిద్దిపేట



బదిలీలు, పదోన్నతులు ఇప్పించడంలో కీలక భూమిక పోషించిన ఆర్థిక, వైద్య ఆరోగ్యశాఖా మంత్రి హరీశ్‌రావుకు పీఆర్టీయూ సిద్దిపేట జిల్లా ఆధ్వర్యంలో కృతజ్ఞతా సభ, పీఆర్టీయూ 2023 డైరీ ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహించినట్లు జిల్లా శాఖ అధ్యక్షులు ఆదరాసుపల్లి శశిధర్ శర్మ తెలిపారు. ఈ కార్యక్రమంలో శాసనమండలి సభ్యులు కూర రఘోత్తంరెడ్డి, ప్రధాన కార్యదర్శి పంతం వెంకటరాజం, గౌరవాధ్యక్షులు మల్లుగారి ఇంద్రసేనారెడ్డి , వివిధ మండలాల అధ్యక్ష , ప్రధాన కార్యదర్శులు, రాష్ట్ర, జిల్లా, మండల బాధ్యులు, మహిళా ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

యోగ శిక్షకులు తోట సతీష్‌కు అభినందనలు

నవతెలంగాణ - సిద్దిపేట



కేలో ఇండియా యూత్ గేమ్స్ లో యోగా టెక్నికల్ అఫీషియల్‌గా నియామకమైన యోగ శిక్షకులు తోట సతీష్‌ను ఆర్థిక శాఖ మంత్రి హరీశ్‌రావు అభినందించారు. ఈ పోటీలు మధ్యప్రదేశ్ రాష్ట్రంలోని ఉజ్జయినిలో ఫిబ్రవరి 1 నుండి 3 వరకు నిర్వహిస్తారు. ఎమ్మెల్సీ కూర రఘోత్తం రెడ్డి, జిల్లా విద్యాధికారి శ్రీనివాస్ రెడ్డి, తెలంగాణ యోగాసన స్పోర్ట్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు శ్రీధర్ రావు, ప్రధాన కార్యదర్శి నందనం కృపాకర్, వైస్ ప్రెసిడెంట్ రామచందర్, జాయింట్ సెక్రెటరీ రాంరెడ్డి, స్పోర్ట్స్ క్లబ్ కన్వీనర్ పాల సాయిరాం, జిల్లా యోగాసన స్పోర్ట్స్ అసోసియేషన్ గౌరవ అధ్యక్షులు కొమురవెల్లి అంజయ్య, అధ్యక్షులు తోట అశోక్, ప్రధాన కార్యదర్శి నిమ్మ శ్రీనివాస్ రెడ్డి, చీఫ్ ప్యాట్రన్ చిప్ప ప్రభాకర్, జిల్లా యువజన క్రీడా అధికారి నాగేందర్, వ్యాయామ విద్య ఉపాధ్యాయ సంఘం(పేట టిఎస్)ప్రధాన కార్యదర్శి హరికృష్ణ వివిధ సంఘాల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు సతీష్ ను అభినందించారు.

వరిలో మొగిపురుగు ఉధృతి







నవతెలంగాణ-కొమురవెల్లి

వరి పంటలో మొగి పురుగు (కాండం తొలుచు పురుగు) ఉధృతి అధికంగా ఉందని, రైతులు నివారణ చర్యలు చేపట్టాలని డివిజన్ ఏడిఏ రాధిక అన్నారు. మంగళవారం జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు మండలంలోని రామ్‌సాగర్, అయినాపూర్, తపాస్ పల్లి, కిష్టంపేట, కొమురవెల్లి గ్రామాల్లో వరి నాటిన పొలాలను మండల వ్యవసాయ అధికారి నరేష్‌తో కలిసి పరిశీలించారు. ప్రస్తుతం వరి పంటలో కాండం తొలుచు పురుగు (మొగి పురుగు) ఉధృతి ఎక్కువగా ఉందని, రైతులు పంట దశను బట్టి పురుగు మందులు పిచికారీ చేయాలన్నారు. నాటు వేసి పిలక దశలో ఉన్న వరి పంటలో మొదటగా కార్టాప్ హైడ్రో క్లోరైడ్ 4 జీ ఎకరానికి 8 కిలోలు లేదా క్లోరాంత్ర నిల్రోల్ 0.4జీ ఎకరానికి 4 కిలోలు చల్లుకోవాలన్నారు. పురుగు ఉధృతి మరి ఎక్కువగా ఉన్నట్లయితే కార్టాప్ హైడ్రో క్లోరైడ్ 50ఎస్, పి, లీటర్ నీటికి 2 గ్రాములు లేదా బారాజైడ్ (నోవాల్యూరాను ంఎమమేక్టిన్ బెంజ్ఏట్) ఎకరానికి 300 మిల్లి లీటర్ పిచికారీ చేయాలన్నారు. లేదా కోరాజెన్ 60 మి.లీ ఒక ఎకరానికి పిచికారీ చేయాలన్నారు, ఈ కార్యక్రమంలో ఏఈఓ లు రామ్ సాగర్ సర్పంచ్ తాడూరి రవీందర్ పలు గ్రామాల రైతులు తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ -గజ్వేల్

గజ్వేల్ మండలం సింగాటం, బెజవామా, పిడిచాడు, మున్సిపల్ పరిధిలోని ప్రజ్ఞాపూర్ గ్రామాల్లో వరి పంటలను మంగళవారం పరిశీలించినట్లు మండల వ్యవసాయ అధికారి నాగరాజు తెలిపారు. ప్రస్తుతం వరిలో మొగిపురుగు, కాండంతొలిచే పురుగు ఉధృతి ఎక్కువగా ఉన్నట్లు గుర్తించామన్నారు. రైతులు వ్యవసాయాధికారుల సూచనలు పాటించి వరిలో సస్యరక్షణ చర్యలు తీసుకోవాలన్నారు.

నవతెలంగాణ-మర్కుక్

ప్రస్తుత పరిస్థితులలో వరిలో మోగి పురుగు, కాండంతొలిచే పురుగు ఉధృతి ఎక్కువగా ఉండటం వలన రైతులు తగిన జాగ్రత్తలు తీసుకుంటూ, సస్యరక్షణ చర్యలు చేపట్టాలని సహాయ వ్యవసాయ సంచాలకులు అనిల్ కుమార్ సూచించారు. మంగళవారం ఆయన పలు గ్రామాలలోని వరి పొలాలను మండల వ్యవసాయాధికారి డా.టినాగేందర్ రెడ్డితో కలిసి పరిశీలించారు. అనంతరం వారు మాట్లాడుతూ నారు దశలో ఆశిస్తే ,వరి పోట్టకు వచ్చిన తరువాత తెల్లకంకులు బయటకు వస్తాయన్నారు.ఆలస్యంగా, ముదురు నారు నాటడం, కరువు పరిస్థితులు, తక్కువ రాత్రి ఉష్ణోగ్రతలు ఉండి, సూర్యరశ్మి రోజుకు 7 గంటలు కంటే ఎక్కువ, నత్రజని తక్కువగా వాడటం వలన కాండం బలహీనం పడటం వలన పురుగు ఆశించడానికి ముఖ్యకారణామన్నారు. ముఖ్యంగా యాసంగి వరి పైరులో ఎక్కువగా ఆశిస్తుంది అని తెలియజేసారు. వరి నాటిన 10 నుంచి 15 రోజుల మధ్యలో కార్టాప్ హైడ్రోక్లోరైడ్ గుళికలు 4 కిలోలు , బరోజ్ 3 కిలోలు గుళికలు, ఫ్లూబెండమైడ్ గుళికలు 5 కిలోలు, పిప్రోనిల్ 6 కిలోలు గులికలు 10 కిలోల ఇసుకలో కలిపి తప్పనిసరిగా చల్లు కోవాలన్నారు.ఈ కార్యక్రమంలో ఏఈవో రజనీ కాంత్, రైతులు తదితరులున్నారు.

నవతెలంగాణ-మిరుదొడ్డి

మొగిపురుగు వ్యాప్తి చెందడంతో వరి పంటలు తీవ్రంగా దెబ్బతింటున్నాయని వ్యవసాయ అధికారి మల్లేశం, ఎంపీపీ గజ్జల సాయిలు, ఆత్మ కమిటీ చైర్మన్ భాస్కర చారి అన్నారు. అన్నదాతలు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని వ్యవసాయ అధికారుల సూచనలతో మందులు పిచికారీ చేయాలన్నారు. మిరుదొడ్డి మండలం లింగుపల్లి గ్రామంలోని వరి పంటను స్థానిక ప్రజా ప్రతినిధులతో కలిసి వ్యవసాయ అధికారులు పరిశీలించారు. వరి పంటలో మొగి పురుగు తీవ్రతతో పంటలు దెబ్బతింటున్నాయని రైతులు అధికారులకు తెలియజేశారు. వ్యవసాయ అధికారులు సూచించిన మందులను చల్లితే ముగింపు తగ్గుతుందని తెలిపారు. అన్నదాతలు తప్పనిసరిగా వ్యవసాయ విస్తీర్ణ అధికారుల సూచనలు పాటించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ సాయిలు, ఆత్మ కమిటీ చైర్మన్ భాస్కరాచారి, వైస్ ఎంపీపీ పోలీస్ రాజులు, సర్పంచ్ల ఫోరం అధ్యక్షుడు బాలరాజు, మండల అధ్యక్షుడు అంజిరెడ్డి, మహిళ అధ్యక్షురాలు సుజాత, సర్పంచ్ బాల నరసింహులు, నాయకులు లింగం, పలువురు పాల్గొన్నారు.

నవతెలంగాణ-దౌల్తాబాద్

ప్రస్తుత యాసంగి సీజన్లో వరి పంటలకు మొగి పురుగు ఆశిస్తోందని వ్యవసాయ శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ శ్యాంసుందర్ అన్నారు. మంగళవారం మండల పరిధిలోని సూరంపల్లి, అహ్మద్ నగర్, ఉప్పరపల్లి గ్రామాల్లో వ్యవసాయ పొలాలను పరిశీలించామన్నారు. అధికారుల సూచనల మేరకు సస్యరక్షణ చర్యలు తీసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో ఏవో గోవిందరాజులు, ఏఈఓలు ప్రవీణ్ , సంతోష్ రైతులు పాల్గొన్నారు.

నవతెలంగాణ-తొగుట

రైతులు వరి పంటపై సస్యరక్షణ చర్యలు తీసుకో వాలని మండల వ్యవసాయ అధికారి మోహన్ అన్నారు.మంగళవారం చందాపూర్, జప్తిలింగారెడ్డి పల్లి గ్రామాలలో వరి పొలాలను పరిశీలించారు. వరి పంట పొలంలో మొగి పురుగు ఉధృతి గమనించి నివారణ కోసం సూచనలు చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మోగి పురుగు తొలి దశ అయినచో క్లోరన్తరనిలిప్రొ 0.4 గ్రాముల గుళికలు ఎకరాకు 4 కేజీ లు లేదా కార్తప్ హ్యాడ్రో క్లోరైడ్ 4 గ్రాముల గుళికలు ఎకరాకు 8 కేజీలు వాడాలని తెలిపారు.ఫైప్రోనిల్ గుళికలు 6 కేజీలు, కార్త ఫైడ్రోక్లోరైడ్ 50 శాతం మందుని ఎకరాకు 400 గ్రాములు,ఎసిఫేట్ 400 గ్రాములు వాడాలని సూచించారు.ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారి నవీన్,సర్పంచ్ బోడ్డు నర్సింలు, ఉప సర్పంచ్ సురేష్ గౌడ్,టీఆర్ఎస్ పార్టీ మాజీ మండల అధ్యక్షుడు సిలివేరి మల్లారెడ్డి,ఉప సర్పం చ్ సురేష్ గౌడ్,నాయకులు సుభాష్ గౌడ్,పంచాయ తీ కార్యదర్శి వేలాద్రి తదితరులు ఉన్నారు.







తెలంగాణ రాష్ట్రం దేశానికి దిక్సూచి

- ఆర్థిక శాఖ మంత్రి హరీశ్ రావు

నవ తెలంగాణ-సిద్దిపేట



గడిచిన 8 ఏళ్లుగా తెలంగాణ అన్ని రంగాల్లో అభివృద్ధి చెంది దేశానికి దిక్సూచిగా నిలిచిందని రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి హరీశ్‌రావు అన్నారు. మంగళవారం క్యాంపు కార్యాలయంలో రూ. 90 లక్షల విలువగల 278 వివిధ సహాయ ఉపకరణాలు, రిట్రోఫిట్టేడ్ మోటర్ వాహనాలు 21తో పాటు, వీల్ చైర్స్, సంక కర్రలు, ట్రై సైకిల్స్ , కాలిపర్స్ తదితర ఉపకారణాలు, సబ్సిడీ రుణాలు మొత్తం రూ.7,20,000 మంత్రి హరీశ్ రావు, జెడ్పి చైర్ పర్సన్ రోజా శర్మ, రాష్ట్ర వికలాంగుల కార్పొరేషన్ చైర్మన్ కే.వాసుదేవరెడ్డి వికలాంగులకు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలో ఎక్కడా లేనివిధంగా అనేక సంక్షేమ కార్యక్రమాలు తెలంగాణ రాష్ట్రంలో అమలవుతున్నాయని తెలిపారు. గతంలో ఏ ప్రభుత్వ పథకం అందలన్నా అది పైరవీలతో నడిచేదని, కానీ నేడు స్వరాష్ట్రంలో అర్హులైన వారందరికీ ఇంటి వద్దకు వచ్చి సేవలందిస్తున్నామని వివరించారు. దేశంలో ఏ రాష్ట్రంలో లేని విధంగా వికలాంగులకు నెలకు రూ.3016 పెన్షన్ అందించడమే కాకుండా 100 శాతం సబ్సిడీతో అనేక సహాయ ఉపకరణాలు అందిస్తున్న ఏకైక రాష్ట్రం తెలంగాణ రాష్ట్రమని అన్నారు. ప్రభుత్వం అందిస్తున్న సహాయ సహకారాలను వినియోగించుకొని ఆర్థికంగా ఎదగాలని వికలాంగులకు సూచించారు. మనకు అన్ని విధాలుగా అండగా ఉంటున్న ప్రభుత్వానికి మనం కూడా అండగా నిలిచి కృతజ్ఞత చాటుకోవాలని కోరారు. వికలాంగుల కార్పొరేషన్ చైర్మన్ వాసుదేవ రెడ్డి మాట్లాడుతూ వికలాంగుల కార్పొరేషన్ ద్వారా రూ.93 లక్షల విలువ గల పరికరాలు, సబ్సిడీ రుణాల చెక్కులను 288మంది వికలాంగుల లబ్ది దారులుకు అందజేశామన్నారు. మంత్రులు హరీశ్‌రావు, కొప్పుల ఈశ్వర్ సారథ్యంలో వికలాంగుల సంక్షేమానికి ప్రాధాన్యతనిస్తూ నిధులు కేటాయిస్తున్నారని తెలిపారు. చిట్యాలపల్లి కృష్ణకు రూ.1,80,000, పండగ శోభకు రూ.1,40,000తో పాటు 8 మందికి రూ.50 వేల విలువగల చెక్కులను అందజేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ మంజుల రాజనర్సు, డి డబ్ల్యు ఓ రాంగోపాల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

కంటి వెలుగు కార్యక్రమాన్ని పరిశీలించిన ఎమ్మెల్సీ

నవతెలంగాణ-వర్గల్

మండలంలోని అనంతగిరిపల్లి గ్రామంలో కంటివెలుగు కార్యక్రమం ప్రారంభం సందర్భంగా ఉమ్మడి మెదక్ జిల్లా ఎమ్మెల్సీ యాదవ రెడ్డి పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏ జీవి అయిన ఈ ప్రకృతిని చూడాలన్నా. ఆ అందాలను ఆస్వాదించాలన్నా నేత్రాలతోనే సాధ్యమని, ఇలాంటి కళ్లకు ఎలాంటి ఇబ్బందులు రావొద్దని కేసీఆర్ ప్రభుత్వం కంటి వెలుగును ప్రారంభించిందన్నారు. గ్రామాలలో ప్రతి ఒక్కరు కంటి వెలుగులో పాల్గొని తమ కళను పరీక్షించుకోవాలని చెప్పారు. అనంతరం గ్రామంలో జరుగుతున్న పలు అభివృద్ధి పనులను పరిశీలించారు. ప్రాథమిక పాఠశాల నిర్మాణం బాగా జరుగుతుందని కితాబిచ్చారు. మరో రెండు గదులు అవసరముండగా అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిశీలిస్తానని ఎమ్మెల్సీ తెలిపారు. కార్యక్రమాలలో గడ ఆఫీసర్ ముత్యం రెడ్డి, సర్పంచ్ అప్పిడి సునిత, ఉపసర్పంచి కనకరాజు, ఎంపీటీసీ వెంకటేశ్ గౌడ్, జడ్పీటిసి బాలమల్లు యాదవ్, ఎంపీడీవో స్వర్ణకుమారి, మండల వైద్యాధికారిణి డాక్టర్ హరిత ఎంపిపి లత రమేష్ గౌడ్, పిఏసిఎస్ చైర్మన్ రామకృష్ణారెడ్డి,డిపిఓ దేవికా దేవి, డిఎల్పిఓ వేదవతి,పిఎసిఎస్ డైరెక్టర్ బుచ్చమ్మ,వార్డు సభ్యులు, గ్రామ సెక్రెటరీ నరేందర్,టిఆర్ఎస్ పార్టీ గ్రామ అధ్యక్షుడు తుమ్మల నరసింహులు మరియు గ్రామస్తులు అందరూ పాల్గొన్నారు.

నవతెలంగాణ-జగదేవపూర్

కంటి వెలుగు దేశానికి ఆదర్శమని బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు పనుగట్ల శ్రీనివాస్ గౌడ్ అన్నారు. జగదేవపూర్ మండల కేంద్రంలో మంగళవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో కొనసాగుతున్న కంటి వెలుగు కార్యక్రమ దేశానికి ఆదర్శమన్నారు. కేసీఆర్ ఆలోచనా విధానం గొప్పదన్నారు. మనిషికి అన్ని అవయవాల్లో కళ్లు ప్రధానమైనవని, కళ్ల లేనిది ప్రపంచాన్ని చూడలేమన్నారు. ప్రతి ఒక్కరూ కంటి వెలుగు కార్యక్రమాన్ని వినియగించుకోవాలని తెలిపారు.

నవతెలంగాణ-హుస్నాబాద్ రూరల్

ప్రజలు కంటి వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ రాయిరెడ్డి రాజారెడ్డి అన్నారు. మంగళవారం హుస్నాబాద్ మండలంలోని బంజరపల్లి గ్రామంలో కంటి వైద్య శిబిరాన్ని ప్రారంభించారు ఈ సందర్భంగా మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రజల శ్రేయస్ కోసం ప్రతి గ్రామంలోకంటి వైద్య శిబిరాలను ఏర్పాటు చేసిందన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ లకావత్ మానస సుభాష్, ఎంపీడీవో కుమారస్వామి, వైద్యాధికారులు పాల్గొన్నారు.



నవతెలంగాణ-దుబ్బాక

దుబ్బాక పురపాలిక కేంద్రంలోని 16 వార్డులో ఏర్పాటు చేసిన కంటి వెలుగు కేంద్రాన్ని మెదక్ ఎంపీ కొత్త ప్రభాకర్ రెడ్డి, మున్సిపల్ చైర్ పర్సన్ గన్నె వనిత భూమిరెడ్డితో కలిసి మంగళవారం పరిశీలించారు. సీఎం కేసీఆర్ సర్కార్ ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కంటి వెలుగు రెండో విడత కార్యక్రమాన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు.ఈ సందర్భంగా ఆయన సీఎం కేసీఆర్,రాష్ట్ర ఆర్థిక,వైద్యారోగ్య శాఖ మంత్రి తన్నీరు హరీష్ రావులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.16 వ వార్డు కౌన్సిలర్ దేవుని లలితా చంద్రయ్య,మున్సిపల్ కమిషనర్ పాతూరి గణేష్ రెడ్డి,బి.ఆర్.ఎస్ నాయకులు,కార్యకర్తలు ఉన్నారు.







రైతు సంక్షేమానికి ప్రభుత్వం కృషి



నవతెలంగాణ- గజ్వేల్

రైతు సంక్షేమానికి ప్రభుత్వం కృషి చేస్తుందని గజ్వేల్ డివిజన్ ఆత్మ కమిటీ చైర్మన్ ఉడేము కృష్ణారెడ్డి, గజ్వేల్ ఏడీఏ బాబు నాయక్ తెలిపారు. మంగళవారం గజ్వేల్ మండలం షేర్‌పల్లి, దిలాల్పూర్ గ్రామాల్లో పంట పొలాలను పరిశీలించి రైతులకు పలు సూచనలు సలహాలు అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ యాసంగి వరి పంట పిలక దశలో ఉందని అక్కడక్కడ ఎదుగుదల లోపించినట్టు కనిపిస్తుందని దీన్ని నివారించేందుకు నీటి తడులు వేసుకోవాలని వారు సూచించారు. అంతేకాకుండా ఉదయమే బోరు నీరు పారించాలని వారు సూచించారు. వరిలో మోగి పురుగు ఆశించినట్టు దీని నివారించేందుకు హైడ్రో క్లోరైడ్ ఫోర్ జి గుళికలు ఎకరాకు 7 నుండి 8 కిలోలు లేదా కార్బో పురాన్ 3జి గుల్కలు ఎకరాకు పది కిలోలు చల్లుకోవాలన్నారు. ఒక ఎకరాకు 200 లీటర్ల ద్రావణి పిచికారి చేయాలన్నారు. ఈ రైతు సమితి అధ్యక్షులు రాజిరెడ్డి ,కార్యక్రమంలో ఆత్మా డైరెక్టర్లు, ఏ ఈ ఓ మాధవి, రైతులు పాల్గొన్నారు.

సీఎంఆర్‌ఎఫ్ చెక్కుల పంపిణీ

నవతెలంగాణ-కొండపాక



కొండపాక గ్రామానికి చెందిన నలుగురికి మంజూరైన సీఎంఆర్‌ఎఫ్ చెక్కులను తెలంగాణ జాగృతి గ్రేటర్ హైదరాబాద్ అధ్యక్షుడు అనంతల ప్రశాంత్ మంగళవారం అందజేశారు. జాలిగమ సంపూర్ణ, బైరోజు లక్ష్మి, గుబ్బ లలిత, చక్కని రాజమల్లుకు సీఎంఆర్‌ఎఫ్ చెక్కులు మంజూరయ్యాయి. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి సహాయనిధి పేదలకు వరమన్నారు.

ఇంటర్ ఫలితాలలో ప్రథమ స్థానంలో నిలపాలి

- జిల్లా కలెక్టర్ ప్రశాంత్ జీవన్‌పాటిల్



నవతెలంగాణ-కొండపాక

ఇంటర్ ఫలితాలలో జిల్లాను రాష్ట్రంలో ప్రథమ స్థానంలో నిలపాలని జిల్లా కలెక్టర్ ప్రశాంత్ జీవన్‌పాటిల్ అన్నారు. మంగళవారం సమీకృత జిల్లా కార్యాలయ సముదాయంలోని సమావేశ మందిరంలో జిల్లా మొత్తం బీసీ, ఎస్సీ, ట్రైబల్ వెల్ఫేర్, మోడల్ స్కూల్, కేజీబీవీ, ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్స్‌తో నిర్వహించిన సమావేశంలో కలెక్టర్ మాట్లాడారు. రాష్ట్ర ఆర్థిక, వైద్య ఆరోగ్య శాఖ మంత్రి తన్నీరు హరీశ్‌రావు సూచనల మేరకు రాష్ట్రంలో జిల్లా ఇంటర్ ఫలితాలలో క్రీతం సంవత్సరం 68 శాతం రిజల్ట్‌తో 6వ స్థానంలో ఉన్నందున ఈ సంవత్సరం మొదటి స్థానంలో నిలపాలనే దృఢ సంకల్పంతో అధికారులు అందరూ పని చేయాలని ఆదేశించారు. చదువులో వెనుకబడిన విద్యార్థులను గుర్తించి వారిని ప్రోత్సహించాలన్నారు. విద్యార్థులను లెక్చరర్లు దత్తత తీసుకుని బోధించాలన్నారు. చేర్యాల ప్రభుత్వ జూనియర్ కళాశాలను డీఐవో పర్యవేక్షిస్తూ మంచి ఫలితాలు వచ్చేలా చూడాలన్నారు. అధికారులు అలసత్వం ప్రదర్శిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. కార్యక్రమంలో జిల్లా ఇంటర్మీడియెట్ అధికారి సూర్య ప్రకాశ్, జిల్లా ఎడ్యుకేషన్ అధికారి శ్రీనివాస్ రెడ్డి, ఆర్సిఓ లు, ప్రిన్సిపాళ్ల తదితరులు పాల్గొన్నారు

ఇసుక రవాణాలో వ్యవసాయ వాహనాలు

- కొరవడిన సంబంధిత అధికారుల నిఘా
- మోయతుమ్మెదలో విచ్చలవిడిగా ఇసుక అక్రమ తవ్వకాలు
- ఇతర ప్రాంతాలకు అక్రమంగా తరలిస్తున్న మాఫియదారులు

నవతెలంగాణ-బెజ్జంకి



వ్యవసాయ పనులకు ఉపయోగించే వాహనాలను యజమానులు ఇసుకను అక్రమంగా చేయడానికి ఉపయోగిస్తున్నారు. విచ్చలవిడిగా ఇసుక అక్రమ రవాణా సాగుతున్నా సంబధిత అధికారుల నిఘా కొరవడింది. అధికారుల అండతోనే మోయతుమ్మెద వాగులో విచ్చలవిడిగా ఇసుకను అక్రమంగా తవ్వకాలు చేస్తూ అందికాడికి దోపిడీ చేస్తున్నారనే ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. మండల పరిధిలోని గాగీల్లపూర్ గ్రామ శివారులోని మోయతుమ్మెద వాగులో ఇసుక అక్రమ రవాణ మాఫియదారులు అధికారుల అనుమతుల్లేకుండా విచ్చలవిడిగా ఇసుక తవ్వకాలు జరుపుకుంటూ ఇతర ప్రాంతాలకు రవాణ చేస్తున్నారని గ్రామస్తులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. స్థానిక అవసరాలతో పేరుతో మాఫియదారులు ఇసుకను ఇతర ప్రాంతాలకు తరలిస్తున్న సంబధిత అధికారులు చూసిచూడనట్టు వ్యవహరించడంలో గ్రామస్తులు అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా సంబధిత అధికారులు మోయతుమ్మెదలో విచ్చలవిడిగా సాగుతున్న ఇసుక అక్రమ రవాణపై చర్యలు చేపట్టాలని గ్రామస్తులు విజ్ఞప్తి చేస్తున్నారు.

బీఆర్‌ఎస్ బలోపేతానికి సైనికుల్లా కృషి చేయాలి

నవతెలంగాణ-మిరుదొడ్డి



బీఆర్‌ఎస్ పార్టీ బలోపేతానికి కార్యకర్తలు సైనికుల్లా కృషి చేయాలని ఎంపీపీ గజ్జల సాయిలు, ఆత్మ కమిటీ చైర్మన్ భాస్కర్ చారి, మహిళా మండల అధ్యక్షురాలు సుజాత అన్నారు. మంగళవారం మిరుదొడ్డి మండలం లింగుపల్లి గ్రామంలో బీఆర్ఎస్ పార్టీ నూతన కమిటీని ఎన్నుకున్నారు. బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు, మెదక్ ఎంపీ కొత్త ప్రభాకర్ రెడ్డి ఆదేశాల మేరకు మండలంలోని అన్ని గ్రామాల్లో నూతన కమిటీలను ఏర్పాటు చేయడం జరుగుతుందని వెల్లడించారు. రాబోయే రోజుల్లో గ్రామాల్లో పార్టీని బలోపేతం చేయడానికి నూతన కమిటీ కృషి చేయాలన్నారు. ప్రభుత్వం ప్రవేశపెడుతున్న సంక్షేమ పథకాలను అర్హులైన ప్రతి ఒక్కరికి అందేలా కమిటీ సభ్యులు కృషి చేయాలని సూచించారు. ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించాల్సిన బాధ్యత కమిటీ సభ్యులపై ఎంతైనా ఉందన్నారు. రాబోయే రోజుల్లో బిఆర్ఎస్ పార్టీ దేశంలోనే తిరుగులేని రాజకీయ పార్టీగా ఎదుగుతుందని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు అంజిరెడ్డి మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మల్లేశం గౌడ్, సర్పంచుల ఫోరం మండల అధ్యక్షుడు బాలరాజు, వైస్ ఎంపీపీ పోలీస్ రాజులు, సర్పంచ్ బాల్ నరసింహులు, సీనియర్ నాయకులు సుకూరి లింగం, ఎల్లం, రాజయ్య,రవి, నర్సింలు పలువురు పాల్గొన్నారు.

మంత్రి సహకారంతో సమస్యలు పరిష్కారం

- సర్పంచ్ దామరంచ ప్రతాప్‌రెడ్డి


నవతెలంగాణ-తొగుట



మంత్రి హరీశ్‌రావు సహకారంతో మనకు రావాల్సిన వన్నీ సాధించుకుంటున్నామని సర్పంచ్ దామరంచ ప్రతాప్‌రెడ్డి అన్నారు. మల్లన్నసాగర్ ముంపు గ్రామం ఆర్ అండ్ ఆర్ కాలనీ ఏటీగడ్డ కిష్టాపూర్ గ్రామానికి సంబంధించిన ఓపెన్ ప్లాట్ల కేటాయించిన టోకెన్ నెంబర్లను అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మల్లన్నసాగర్ ప్రాజెక్టు నిర్మాణంలో ఏటిగడ్డకిష్టాపూర్ ముంపునకు గురైనప్పుడు మనందరం ఎంతో బాధపడుతూ దుఃఖాన్ని దిగమింగుకుంటూ సర్వం కోల్పోయి గ్రామాన్ని ఖాళీ చేసి వచ్చామని ఆవేదన వ్యక్తం చేశారు. ఎన్నో వ్యయప్రయాసలకోర్చి ఓపికతో ఓపెన్ ప్లాట్స్ పంచుకుంటున్నామన్నారు. ఈ సందర్భంగా బాణాసంచా కాలుస్తూ గ్రామస్తులు సర్పంచ్‌కు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో కాన్గల్ పీఏసీఎస్ మాజీ చైర్మన్ కూర కుల మల్లేశం తదితరులు పాల్గొన్నారు.

పరిసరాలు, వ్యక్తిగత పరిశుభ్రతపై వ్యాసరచన పోటీలు

నవతెలంగాణ-దుబ్బాక



ఈ నెల 26న రిపబ్లిక్ డేను పురస్కరించుకుని దుబ్బాక పురపాలిక కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల (కేసీఆర్ స్కూల్) లో దుబ్బాక ప్రభుత్వ ప్రాంతీయ ఆసుపత్రి ఆధ్వర్యంలో పరిసరాలు, వ్యక్తిగత పరిశుభ్రత అన్న అంశంపై వ్యాసరచన పోటీలు నిర్వహించారు. మండలంలోని 8 పాఠశాలలకు చెందిన 75 మంది విద్యార్థులు పోటీల్లో పాల్గొన్నారు. ప్రభుత్వ ప్రాంతీయ ఆసుపత్రి సూపరింటెంట్ డా.హేమ రాజ్ సింగ్,ఎంఈఓ జే.ప్రభుదాస్ చేతుల మీదుగా ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. పోటీలో పాల్గొన్న మిగతా విద్యార్థులకు ప్రోత్సాహక బహుమతులను అందజేసినట్లు స్కూల్ హెడ్ మాస్టర్ గాజుల రామచంద్రం తెలిపారు. జూనియర్ కళాశాల లెక్చరర్లు ఇంగు శివకుమార్,డ్యూటీ డాక్టర్ నారాయణరావు, ఆసుపత్రి సిబ్బంది,పాఠశాల ఉపాధ్యాయులు రమేష్, స్వామి, దశరథం, బాలయ్య, స్వప్న, సంతోష పాల్గొన్నారు.

ప్రభుత్వ పాఠశాలకు కుర్చీల అందజేత

నవతెలంగాణ-మర్కుక్



ప్రభుత్వ పాఠశాలలలో మౌలిక సదుపాయాల కల్పన కోసం దాతలు ముందుకు రావడం హర్షణీయమని అంగడికిష్టాపూర్ సర్పంచ్ దుద్దెడ లక్ష్మీ రాములు గౌడ్ అన్నారు. మంగళవారం మండల పరిధిలోని అంగడికిష్టాపూర్ ప్రాథమికోన్నత పాఠశాలకు దాత రాపోలు రూప సుదర్శన్ దంపంతులు,వారి కూతురు రాపోలు వేదాన్షి రూ.10 వేల విలువగల కుర్చీలను, క్యారం బోర్డును పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఓంకార్ రాధాకృష్ణకు అందజేశారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు రామకృష్ణ రెడ్డి, హారిక, నాయకులు కంది నర్సింహాచారి, రాము గౌడ్, నాగరాజు, వీవీలు కృష్ణ, నవీన,విద్యార్థులు, తదితరులున్నారు.

రాష్ట్ర స్థాయి క్రీడల్లో పాల్గొన్న పంచాయతీ సెక్రెటరీలు

సర్పంచ్‌ల ఫోరం మండల అధ్యక్షుడు రాచర్ల నరేష్



నవతెలంగాణ-జగదేవపూర్

మండల కేంద్రంలో నిర్వహిస్తున్న తెలంగాణ రాష్ట్ర స్థాయి క్రికెట్ టోర్నమెంట్‌లో మండల పంచాయతీ సెక్రెటరీలు పాల్గొన్నారు. టాస్ వేసి క్రికెట్ టోర్నమెంట్‌ను ప్రారంభించారు. పంచాయితీ సెక్రెటరీ టీం వర్సెస్ చిన్నాకిష్టాపూర్ క్రీడాకారులు పోటీ పడగా పంచాయితీ సెక్రెటరిలు గెలుపొందారు. వారికి జగదేవపూర్ మండలం సర్పంచ్ ఫోరం అధ్యక్షులు రాచర్ల నరేష్ చేతుల మీదుగా మ్యాన్ ది మ్యాచ్‌ను అందించారు. ఈ సందర్భంగా రాచర్ల నరేష్ మాట్లాడుతూ గెలుపొందిన టీమ్‌కు అభినందనలు తెలిపారు. ఇలా పంచాయితీ సెక్రెటరీలు టోర్నమెంట్‌లో పాల్గొనడం చాలా సంతోషంగా ఉందన్నారు. యువతలో క్రీడాస్ఫూర్తి పెరుగుతుందని వారిని కొనియాడారు. రాష్ట్ర భవిష్యత్ జాతీయ స్థాయిలో క్రికెట్ పోటీలు నిర్వహించడం జరుగుతుందన్నారు. యువత చదువుతో పాటు క్రీడల్లో రాణించాలని, క్రీడలతో మానసిక ఉల్లాసంతో పాటు శరీర దృఢత్వం కలుగుతుందన్నారు. అలాగే క్రీడాకారులు మాట్లాడుతూ రాష్ట్ర స్థాయి టోర్నమెంట్ జగదేవపూర్‌లో నిర్వహించడం చాలా గొప్ప విషయమని రాచర్ల నరేష్‌కు అభినందనలు తెలిపారు.

భావానందపూర్‌లో కొనసాగుతున్న కంటి వెలుగు



నవతెలంగాణ-మర్కుక్

మండలంలోని భావానందపూర్ గ్రామంలో కంటి వెలుగు మంగళవారంతో మూడు రోజుల కు చేరింది. ఈ సందర్భంగా ఎంపీడీవో ప్రవీణ్, గ్రామ సర్పంచ్ నాగరాజులు కంటి వెలుగు కేంద్రాన్ని పరిశీలించి పలు సలహాలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో డా.ఆశాజ్యోతి, డీఈవో గణేష్, అప్తామాలిస్ట్ వికాస్, ఈసీ రాజు, ఏపీఎం ఆనంద్, టిపి స్వామి, పంచాయితీ కార్యదర్శి సత్యనారాయణ, ఏఎన్ఎంలు, ఆశావర్కర్‌లు లత, లక్ష్మీ బాయి తదితరులున్నారు.

పేద ప్రజల సమస్యలను పరిష్కరించడమే లక్ష్యం



నవతెలంగాణ-మర్కుక్

పేద ప్రజల సమస్యలను పరిష్కరించడమే లక్ష్యంగా బీఆర్ఎస్ ప్రభుత్వం కృషి చేస్తున్నదని, పేదల సంక్షేమమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని గంగాపూర్-యుసుఫ్ ఖాన్ పల్లి సర్పంచ్ గడ్డం ప్రసాద్ అన్నారు. మంగళవారం గంగాపూర్ గ్రామానికి చెందిన నాచోని తుల్జాబాయికి రూ.60వేల విలువ చేసే సీఎంఆర్ఎఫ్ చెక్కును అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆపదలో ఆపన్న హస్తాన్ని అందిస్తూ పేదలకు అండగా నిలుస్తూ, నిరంతర సేవలను కొనసాగిస్తున్నదని తెలిపారు. పేదలకు మెరుగైన వైద్యమందించడమే ప్రభుత్వ లక్ష్యమన్నారు. నాయకులు బి.రాంసింగ్, జగన్నాథ్ సింగ్ తదితరులున్నారు.

పాదయాత్రకు రక్షణ కల్పించాలి

నవతెలంగాణ-నంగునూరు

వైఎస్ఆర్ తెలంగాణ పార్టీ అధినేత్రి వై.యస్ షర్మిల చేపట్టిన మహాప్రజా ప్రస్థాన పాదయాత్రకు సృష్టించిన కారణంగా తాత్కాలిక వాయిదా వేసిన విషయం తెలిసిందే. ఈ యాత్రను ఈ నెల 28 నుంచి నిలిపేసిన చోటు నుంచే పాదయాత్రను ప్రారంభించనున్న అధినేత్రికి రక్షణ కల్పించాలని వైయస్సార్ టీపీ మండల కోఆర్డినేటర్ ఎం.డి. ఇమ్రాన్ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజాస్వామ్యంలో ప్రభుత్వాలు చేపడుతున్న ప్రజావ్యతిరేక విధానాలను ఎండగడుతున్న వై.యస్ షర్మిలను అడ్డుకోవడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు. పాదయాత్రకు లభిస్తున్న ఆదరణ చూసి జీర్ణించుకోలేకపోతున్నారన్నారు. భౌతిక దాడులకు పాల్పడే వారి గురించి ప్రజలు గ్రహిస్తున్నారన్నారు. వారికి తగిన సమయంలో సరైన గుణపాఠం చెబుతారని తెలిపారు. ఈ కార్యక్రమంలో బడే అశోక్, బడుగు సదానందం, బోజు రాములు, నవీన్ తదితరులు పాల్గొన్నారు.

అంగన్వాడి బిల్డింగ్ నిర్మాణ పనుల పరిశీలన

నవతెలంగాణ-మద్దూరు



మండలంలోని వంగపల్లి గ్రామంలో నిర్మిస్తున్న అంగన్వాడి బిల్డింగ్ పనులను ఎంపీటీసీ కూరెల్ల రాజు గౌడ్ మంగళవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అంగన్వాడీ నిర్మాణ పనులను త్వరితగతిన పూర్తి చేసి అందించాలని ఆయన కాంట్రాక్టర్‌ను ఆదేశించారు. ఆయన వెంట బీజేపీ మండల అధ్యక్షుడు నాలుసాని భాస్కర్ రెడ్డి తదితరులు ఉన్నారు

గ్రూప్ 2,3,4 పోటీ పరీక్షలకు ఉచిత శిక్షణ

నవతెలంగాణ-సిద్దిపేట

గ్రూప్ 2, 3, 4 పోటీ పరీక్షలకు ఎస్సీ అభ్యర్థులకు మూడు నెలలపాటు ఉచితంగా శిక్షణ ఇవ్వనున్నట్లు జిల్లా ఎస్సీ అభివృద్ధి శాఖ అధికారి కవిత, స్టడీ సర్కిల్ డైరెక్టర్ శ్రీకాంత్‌లు తెలిపారు. మంగళవారం వారు మాట్లాడుతూ పోటీ పరీక్షలకు ప్రిపేర్ అవుతున్న జిల్లాకు చెందిన అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. ఈ నెల 17 నుంచి 31 లోగా ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలన్నారు. మూడు లక్షల లోపు ఆదాయం కలిగిన అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. డిగ్రీ మార్కుల మెరిట్ ఆధారంగా వందమంది అభ్యర్థులకు సీట్లు కేటాయించబడతాయని తెలిపారు. ఫిబ్రవరి 6న శిక్షణ తరగతులు ప్రారంభమవుతాయని తెలిపారు. వివరాలకు ఫోన్ నెంబర్ 9553167760 లో సంప్రదించాలని సూచించారు.

దేశ రాజకీయాలలో బీఆర్ఎస్ ఎదురులేని శక్తి

ఎంపీటీసి ఫోరం మండలాధ్యక్షులు రాజమైన కృష్ణ యాదవ్



నవతెలంగాణ-మర్కుక్ : దేశ రాజకీయాలలో బీఆర్ఎస్ పార్టీ ఎదురులేని శక్తిగా మారిందని ఎంపీటీసీల ఫోరం మర్కుక్ మండలాధ్యక్షులు రాజమైన కృష్ణ యాదవ్ అన్నారు. మంగళవారం ఆయన 'నవతెలంగాణ'తో మాట్లాడుతూ దేశంలో వివిధ రాష్ట్రాలలో బీఆర్ఎస్ పార్టీకి మంచి ఆదరణ వస్తుందన్నారు. కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ అవినీతి, అక్రమాలు, ప్రధాన మంత్రి మోడి నేతృత్వంలో నియంత, నిరంకుశ ధోరణి కొనసాగిందన్నారు. బడా కార్పొరేట్ సంస్థలకు ఊతమిస్తూ, రైతుల సమస్యలను గాలికొదిలిందన్నారు. దేశంలో బీజేపీ ప్రత్యామ్నాయంగా బీఆర్ఎస్ పార్టీని ప్రజలు చూస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో దామరకుంట ఉపసర్పంచ్ పత్తి అంజనేయులు, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు అప్పాల మల్లేశం, మాదరి బాలనర్సయ్య, బీఆర్ఎస్ దామరకుంట గ్రామాధ్యక్షులు బి.మహేష్ యాదవ్, నాయకులు సంతోష్ యాదవ్, మేర కృష్ణ, బిక్షపతి, వెంకటేష్, తదితరులున్నారు.

చిన్న వయసులో పెళ్లి చేసి జీవితాలు పాడు చేయొద్దు

కేజీబీవీ జాతీయ బాలికల దినోత్సవం సందర్భంగా విద్యార్థుల ర్యాలీ



నవతెలంగాణ-తొగుట : చిన్న వయసులో పెళ్లి చేసి వారి జీవితాలను పాడు చేయవద్దని లర్నింగ్ కర్వ్ స్వచ్ఛంద సంస్థ ప్రతినిధులు అన్నారు. మంగళవారం మండల కేంద్రంలో ఉన్న కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాలలో జాతీయ బాలికల దినోత్సవం పురస్కరించుకొని 'సేనోట్ చైల్డ్ వివాహం' అనే అంశంపై లర్నింగ్ కర్వ్ అనే స్వచ్ఛంద సంస్థ వాళ్ళు విద్యార్థులతో ర్యాలీ నడుస్తు, పాఠశాల పరిసర గ్రామాలలో ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా సంస్థ ప్రతినిధులు మాట్లాడుతూ పిల్లలకు చిన్న వయసులో పెళ్లి చేసి వారి భవిష్యత్తుని పాడు చేయవద్దని తెలిపారు. పిల్లలకు పెళ్ళి కన్నా చదువు ముఖ్యమని తెలిపారు. ఈ ర్యాలీలో శిరీష మాట్లాడుతూ చిన్న వయసులో పెళ్లి, పిల్లల ఆరోగ్యానికి హానికరమని తెలిపారు. కేజీబీవీ యాజమాన్యం, విద్యార్థులు, లర్నింగ్ కర్వ్ ప్రతినిధులు శిరీష, ప్రణీత, వి.స్వర్ణ లత, ఎల్.మాధవి, వై.లత, ఎండి.పర్‌జానా, బి. రాజశ్రీ, ఏ.స్వప్న, బి.స్వప్న, ఎన్. ప్రియాంక, కె.అనురాధ తదితరులు పాల్గొన్నారు.

వరి పంటలను పరిశీలించిన అధికారులు







నవతెలంగాణ-చేర్యాల : మండల పరిధిలోని ముస్త్యాల, వీరన్నపేట గ్రామాలలోని వరి పైరును మంగళవారం మండల వ్యవసాయ శాఖ అధికారి ఎండీ.అఫ్రోజ్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చలి తీవ్రత, మారుతున్న వాతావరణం పరిస్థితుల వల్ల ప్రస్తుతం వరిలో మోగి పురుగు లేదా కాండం తొలిచే పురుగు ఎక్కువగా ఆశిస్తుందని తెలిపారు. కాండం తొలుచు పురుగు నివారణకు నాటు వేసే ముందు నారు కొనలు తుంచుకోవాలన్నారు. వరి నాటిన 10 నుంచి 15 రోజుల మధ్యలో కార్టాప్ హైడ్రోక్లోరైడ్ గుళికలు 4 కిలోలు లేదా బోరాజ్ 3 కిలోలు గుళికలు లేదా ఫ్లూబెండమైడ్ గుళికలు 5 కిలోలు లేదా ఫిప్రోనిల్ 6 కిలోలు గులికలు 10 కిలోల ఇసుకలో కలిపి తప్పనిసరిగా వేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణాధికారి సారిక, రైతులు పాల్గొన్నారు.

నవతెలంగాణ-వర్గల్ : వరిలో వచ్చే మోగి పురుగు సమస్యకి సస్యరక్షణ చర్యలు తీసుకోవాలని ఏడిఏ అనిల్ కుమార్ అన్నారు. మండలంలోని గౌరారం గ్రామంలో మంగళవారం వరిలో వస్తున్న మోగి పురుగు సమస్యను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రస్తుతం వరిలో కాండం తొలుచు పురుగు సమస్య మోగి పురుగు సమస్య ఉన్నందున వరి వేసిన 10 నుంచి 15 రోజుల వ్యవధిలో కార్టాప్ హైడ్రోక్లోరైడ్ గుళికలు 4 కిలోలు లేదా బోరాజ్ 3 కిలోలు గుళికలు లేదా ఫ్లూబెండమైడ్ గుళికలు 5 కిలోలు లేదా ఫిప్రోనిల్ 6 కిలోలు గులికలు 10 కిలోల ఇసుకలో కలిపి తప్పనిసరిగా వేసుకోవాలని తెలిపారు. రైతులందరూ సస్యరక్షణ చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ పరిశీలనలో వ్యవసాయ విస్తరణ అధికారి సంతోష్ కుమార్, రైతులు, పాల్గొన్నారు.

నవతెలంగాణ-హుస్నాబాద్ రూరల్

హుస్నాబాద్ మండలంలోని పందిల్ల గ్రామంలో మంగళవారం వ్యవసాయ అధికారులు వరి పంటలను పరిశీలించారు. వరిలో మోగి పురుగు, కాండం తొలిచే పురుగు ఉధృతిపై అవగాహన కల్పించారు. రైతులు వరి నాటిన 10 నుంచి 15 రోజులలో కార్టాప్ హైడ్రోక్లోరైడ్ గుళికలు, 4 కిలోలు లేదా బోరాజ్ 3 కిలోలు గుళికలు వేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఏఈఓ సుష్మ, అలుమల్ల శంకర్ రెడ్డి, బైరి సంపత్, ఉప్పరపల్లి సంపత్, గోగికారి భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

మార్కండేయ జయంతి వేడుకల్లో పాల్గొన్న మద్దుల

నవతెలంగాణ-దుబ్బాక




దుబ్బాక పురపాలిక కేంద్రంలోని 18 వార్డులో గల శ్రీ మార్కండేయ దేవాలయంలో జరుగుతున్న మార్కండేయ జయంతి ఉత్సవాల్లో బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు ఎంజెబీ ట్రస్ట్ వ్యవస్థాపకులు మద్దుల నాగేశ్వర్ రెడ్డి హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ ఉత్సవాలకు ఎంజెబీ ట్రస్ట్ తరపున రూ.50 వేల విరాళాన్ని దుబ్బాక పద్మశాలి సమాజం అధ్యక్షుడు గాజుల తిరుపతికి అందించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ పద్మశాలీల కులవృత్తి అయిన చేనేత రంగాన్ని ప్రోత్సహించేందుకు దుబ్బాకలో టెక్స్‌టైల్ పార్కు ఏర్పాటుకు తనవంతుగా కృషి చేస్తానన్నారు. పద్మశాలి సమాజం సభ్యులు మద్దుల నాగేశ్వర్ రెడ్డిని శాలువాతో సన్మానించారు. రాష్ట్ర పద్మశాలి కన్వీనర్ బూర మల్లేశం, జిల్లా పద్మశాలి సమాజం అధ్యక్షుడు కస్తూరి సుగుణ సతీష్, జిల్లా కన్వీనర్ బూర మల్లేశం, పద్మశాలి సమాజం సభ్యులు, నాయకులు ఉన్నారు.

బాధిత కుటుంబానికి చెక్కు అందజేత

నవతెలంగాణ-సిద్దిపేట : జిల్లాలో 108 అత్యవసర అంబులెన్స్‌లో పనిచేస్తున్న పైలెట్ లింగాల శ్రీనివాస్ గౌడ్ ప్రమాదవశాత్తు మృతి చెందాడు. మృతుని భార్య లింగాల శ్యామలకి ఈఎంఆర్ఐ గ్రీన్ హెల్త్ సర్వీస్ ద్వారా రూ. 5 లక్షల చెక్కును జిల్లా ప్రోగ్రాం మేనేజర్ షేక్ సలీం, జిల్లా కో ఆర్డినేటర్ కుమారస్వామి మంగళవారం అందజేశారు.



నవతెలంగాణ 6
సంగారెడ్డి
బుధవారం 25 జనవరి 2023



ఎల్లమ్మ ఆలయ పునర్నిర్మాణానికి భారీగా విరాళాల సేకరణ

నవతెలంగాణ-గుమ్మడిదల



గుమ్మడిదల గ్రామంలో శ్రీ రేణుక ఎల్లమ్మ తల్లి దేవాలయ పునర్నిర్మాణానికి దేవాలయ కమిటీ ఆధ్వర్యంలో విరాళా సేకరణ కార్యక్రమానికి అపూర్వమైన ఆదరణ వస్తున్నదని దేవాలయ కమిటీ చైర్మెన్ మద్దుల బాల్ రెడ్డి అన్నారు. ఆలయ నిర్మాణానికి తమవంతు సహాయం అందజేస్తామంటూ గ్రామంలో ప్రతీ కుటుంబం ముందుకు వస్తున్నదన్నారు. కొన్నేండ్ల నుంచి ఆలయం అభివృద్ధికి నోచుకోలేదన్నారు. కాగా ప్రస్తుతం అమ్మవారి ఆలయానికి వచ్చిన భక్తులు ఆశ్చర్యపోయే విధంగా అభివృద్ధి చేసి నూతన విగ్రహవిష్కరణ, అమ్మ వారిని ఏర్పాటు చేయనున్నామన్నారు. విరాళాలు అందజేసిన ప్రతీ ఒక్కరిని శాలువాతో సన్మానించి రసీదును అందజేస్తున్నామన్నారు. పాలకవర్గ సభ్యులు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

ఆటల్లో గెలుపోటములు సహజమే

నవతెలంగాణ-న్యాల్‌కల్



ఆటల్లో గెలుపోటములు సహజమేనని.. ఓటమిని గెలుపునకు నాందిగా తీసుకోవాలని జహీరాబాద్ డీఎస్పీ రఘు అన్నారు. జనవరి 26న గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని క్రికెట్, కబడ్డీ, వాలీబాల్, కోకో పోటీలను ప్రారంభించారు. డీఎస్పీ రఘు బ్యాట్ పట్టి క్రికెట్ ఆడారు. మాట్లాడుతూ.. గ్రామీణ ప్రాంతాల్లో ఆటల పోటీలు నిర్వహించడం ఎంతో అభినందనీయమన్నారు. అనంతరం డీఎస్పీని నిర్వాహకులు డీఎస్పీని సన్మానించారు. డీఎస్పీ రఘు, జహీరాబాద్ రూరల్ సీఐ నోముల వెంకటేష్, ఎస్సై వినయ్ కుమార్, మెటల్‌కుంట సర్పంచ్ పీటర్, పాఠశాల హెచ్‌ఎం ప్రభాకర్ రావు, గ్రామ నాయకులు రాజేందర్ రెడ్డి, గ్రామ యూత్ యువకులు ఉన్నారు.




విద్యార్థులకు అల్పాహారం కోసం పదివేల విరాళం

నవతెలంగాణ-మునిపల్లి

పదో తరగతి విద్యార్థులకు 45 రోజుల సాయంత్రం ప్రత్యేక తరగతులు ఉన్నందున కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు నరేందర్ గౌడ్ సూచన మేరకు, శ్రీ బసవేశ్వర యూత్ అసోసియేషన్ వారు విద్యార్థులకు అల్పాహారం కోసం పదివేల రూపాయల విరాళం అందించారు. ఈ కార్యక్రమంలో బసవేశ్వర యూత్ అధ్యక్షుడు ఆర్.కుమార్, ప్రధాన కార్యదర్శి శివకుమార్, ఉపాధ్యక్షుడు వంశీ, వీరయాదవ్, జగదీశ్వర్ చారి, శాంతయ్య తదితరులు పాల్గొన్నారు.

పెంచిన ఇంటి పన్నులను వెంటనే తగ్గించాలి



నవతెలంగాణ-ఐడిఏబొల్లారం

పెంచిన ఇంటి పన్నులను వెంటనే తగ్గించాలని కౌన్సిలర్, బీఆర్ఎస్ సీనియర్ నేత చంద్రారెడ్డి అన్నారు. మంగళవారం ఆయన మాట్లాడుతూ.. మున్సిపల్ అధికారులు సామాన్య ప్రజలకు ఇంటి పన్నులు అధికంగా పెంచి నడ్డి విరుస్తున్నారని, పెంచిన పన్నుతో పాటు ఏరియర్స్ దానికి తోడు వడ్డీతో కలిసి పది రెట్లు పన్నులు నోటీసు ఇచ్చారని, పేద ప్రజలను దృష్టిలో పెట్టుకొని వెంటనే పన్నులను తగ్గించాలని డిమాండ్ చేశారు.



అంత్యక్రియలకు ఆర్థిక సాయం

నవతెలంగాణ-ఐడిఏబొల్లారం

బొల్లారం మున్సిపల్ పరిధిలోని బీరప్ప బస్తికి చెందిన ఎల్లమ్మ భర్త వీరయ్య అనారోగ్యంతో మృతిచెందాడు. వాళ్లది పేద కుటుంబం కావడంతో బీజేపీ సీనియర్ నేత కేజేఆర్ ఆనందకృష్ణారెడ్డి విషయం తెలిసి మృతుని కుటుంబాన్ని పరామర్శించి అంత్యక్రియల కోసం రూ.5,000 అందజేశారు. దీంతో మృతుని కుటుంబ సభ్యులు కేజేఆర్ ఆనంద్ కృష్ణారెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు.



జాతీయ బాలికల దినోత్సవం

నవతెలంగాణ-గుమ్మడిదల

జాతీయ బాలిక దినోత్సవం సందర్భంగా గుమ్మడిదల ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో మైత్రీ ఫౌండేషన్ ఆధ్వర్యంలో.. మంగళవారం బాలికలపై సమాజంలో జరుగుతున్న అఘాయిత్యాలను ఎలా ఎదురుకోవాలి.. జీవితంలో ఎలా ఎదగాలో మైత్రీ ఫౌండేషన్ చైర్మన్ చెన్నంశెట్టి ఉదయకుమార్ తెలిపారు.స్కూల్ ప్రధాన ఉపాధ్యాయులు అరుణ జ్యోతి ఉపాధ్యాయులు సరోజ, మాధవి, పద్మ, రత్న తదితరులు పాల్గొన్నారు.



మీర్జాపూర్ ప్రభుత్వ పాఠశాలలో ఆటల పోటీలు

నవతెలంగాణ-న్యాల్‌కల్

జనవరి 26న గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని మండలంలోని మీర్జాపూర్(బి) ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థులకుమంగళవారం కబడ్డీ, వాలీబాల్, షటిల్ ఆటల పోటీలు ఆడించారు. కాగా గెలిచిన విద్యార్థులకు గణతంత్ర దినోత్సవం రోజున బహుమతులు అందజేయనున్నారు. ఆటల పోటీల్లో సర్పంచ్ నిర్మలా జగనాథ్ రెడ్డి, పంచాయతీ కార్యదర్శి గాయత్రి, హెచ్‌ఎం కంద్రప్ప, ఉపాధ్యాయులు రాజు నాయక్, కృష్ణకుమార్, విద్యార్థులు ఉన్నారు.



న్యాల్‌కల్ దర్గా ఉత్సవాలకు ఏర్పాట్లు..

నవతెలంగాణ-న్యాల్‌కల్

న్యాల్‌కల్ హజరత్ పిర్‌గైబ్ సాహెబ్ దర్గాలో ఉరుసు ఉత్సవాలకు ఏర్పాట్లు సిద్ధం చేస్తున్నట్టు మండల జెడ్పీటీసీ స్వప్న భాస్కర్ తెలిపారు. ఫిబ్రవరి 3 తేదీ నుంచి 10 తేదీ వరకు జాతర ప్రారంభం కానుంది. ఈ మేరకు మంగళవారం జాతర పోస్టర్ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ శివశంకరయ్య స్వామి, ఉత్సవ కమిటీ సభ్యులు యూనుస్ ఖాన్, సొసైటీ చైర్మెన్ సిద్ధి లింగయ్య స్వామి, నర్సింలు, శివస్వామి, మకుసూద్, బసవరాజ్ పాల్గొన్నారు.

యువత అభ్యున్నతికి కృషి

నవతెలంగాణ-జిన్నారం

యువత అభివృద్ధి చెందడానికి తనవంతు కృషి చేస్తానని జిన్నారం ఎంపీపీ రవీందర్ గౌడ్ అన్నారు. మంగళవారం జిన్నారం మండలం ఊట్ల గ్రామానికి చెందిన మహేష్ శ్రీనివాస్ బృందానికి ఎలక్ట్రిక్ ఐరన్ బాక్సులు అందించారు. స్వయం ఉపాధి కోసం మండలంలో తనవంతు చేయూతను యువతకు అంది సాన్తనని భరోసా ఇచ్చారు. ఊట్ల ఉపసర్పంచ్ రవి, మహేందర్, సాయిలు, నర్సింగ రావు, సాయి, ప్రవీణ్‌చారి, మధు, గిరి, యాదగిరి, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

పేదలకు వెలుగునిచ్చేదే కంటి వెలుగు



నవతెలంగాణ జిన్నారం

పేదల కుటుంబాల్లో వెలుగు నిచ్చే కార్యక్రమమే కంటి వెలుగు అని సంగారెడ్డి జిల్లా కలెక్టర్ డాక్టర్ శరత్ అన్నారు.మండల కేంద్రమైన జిన్నారంలోని స్థానిక గ్రామ పంచాయతీ కార్యాలయం వద్ద కొనసాగుతున్న కంటి వైద్య శిబిరం కార్యక్రమాన్ని మంగళవారం సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రజలకు కంటి సమస్యలు ఉండరాదన్న ఉద్దేశంతో తెలంగాణ ప్రభుత్వం కంటి వెలుగు కార్యక్రమాన్ని చేపట్టిందన్నారు. ఒకప్పుడు కంటికి డాక్టర్ దొరికే వారు కాదని అలాంటిది మీ ఊరికే మిషన్ తో సహా డాక్టర్లే స్వయంగా పరిశీలించడానికి వస్తున్నారన్నారు. జిల్లాలో ప్రతిఒక్కరికి కంటిపరీక్షను నిర్వహించేలా 69 టీంలతో కార్యక్రమాన్ని రూపొందిచా రన్నారు. ఇప్పటికే 64 వేలకు పైగా కళ్లద్దాలను తెప్పించామన్నారు.18 ఏండ్లు పైబడిన వారందరు కంటివెలుగు ను సద్వినియోగం చేసుకోవాలన్నారు. అనంతరం స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలని సందర్శించిన కలెక్టర్ డాక్టర్ శరత్ పదవ తరగతి విద్యార్థులతో ముచ్చటించారు. ప్రత్యేక తరగతులు ఎలా కొనసాగు తున్నాయంటూ విద్యార్థులను వాకబు చేశారు. విద్యార్థులందరూ కష్టపడి చదువుతూ అత్యుత్తమ ఫలితాలు సాధించాలని కలెక్టర్ సూచించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ రాష్ట్ర నేత,జిన్నారం ఎంపీటీసీ టు వెంకటేశం గౌడ్,ఎంపిడిఓ రాములు,జిన్నారం ఉప సర్పంచ్ నీలం సంజీవ, వార్డు సభ్యులు, మాజి ఎంపీటీసీ శ్రీనివాస్ రెడ్డి, సెక్రెటరీ లక్ష్మీకాంతరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

రాజ్యాంగ రక్షణ ప్రజలందరి బాధ్యత

నవతెలంగాణ-మనూర్



అంబేద్కర్, పూలే వంటి మహనీయుల ఆశయాల సాధనకు ప్రతీ ఒక్కరు కృషి చేయాలని, రాజ్యాంగ రక్షణ అనేది ప్రజలందరి బాధ్యత అని నాగల్‌గిద్ద మండల తహసీల్దార్ కిషన్ అన్నారు. కులవివక్ష వ్యతిరేక పోరాట సంఘం (కెవిపిఎస్)-2023 మహనీయుల క్యాలెండర్‌ను తహశీల్దార్ కార్యాలయ ఆవరణలో మంగళవారం ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. మహనీయుల ఆశయాలు లక్ష్యాలు ప్రతిబింబించే విధంగా మహనీయుల ఫోటోలు, నినాదాలతో కేవీపీఎస్ క్యాలెండర్ తీసుకురావడం అభినందనీ యమన్నారు. దేశంలో ఎక్కడా లేని విధంగా రాష్ట్ర ప్రభుత్వం మంచి ఎన్నో సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నదన్నారు.. కేవీపీఎస్ రాష్ట్ర కమిటి సభ్యులు కోటారి నర్సింలు మాట్లాడుతూ.. మహనీయులు అంబేద్కర్, పూలే, కారల్ మార్క్స్, పెరియార్, నారాయణగురు,సాహు మహారాజ్, నెల్సన్ మండేలా.. రిటైర్డ్ ఐఎఎస్ అధికారులు ఎస్ఆర్ శంకరన్, కృష్ణన్ చిత్రపటాలు, నినాదాలతో కేవీపీఎస్ క్యాలెండర్ తీసుకువచ్చామన్నారు. మానీయుల ఆశయ సాధనకు కేవీపీఎస్ నిరంతరం కృషి చేస్తున్నదన్నారు. డిప్యూటీ తాసిల్దార్ మురళీకృష్ణ, సీఐటీయూ జిల్లా నాయకులు చిరంజీవి, వీరశైవ బసవలింగ అధ్యక్షులు హెచ్, నాగ్ శెట్టి పటేల్, పిజిహెచ్‌ఎం భాస్కర్ సార్, సోషల్ మీడియా మండల యువత అధ్యక్షులు యస్, బాలాజీ,ఉపాధ్యాయ సంఘాల భద్యులు రమేష్, సర్దార్, కేవీపీఎస్ జిల్లా సభ్యులు గణపతి, మండల నాయకులు అశోక్, అరుణ్, కల్లుగీత కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు అంజా గౌడ్, ఆర్‌ఐలు రాజిరెడ్డి,రాజ్, చంద్రశేఖర్ పాల్గొన్నారు.

తారా కళాశాలలో కంటి వెలుగు



నవతెలంగాణ-సంగారెడ్డి

తారా ప్రభుత్వ కళాశాలలో ఎన్ఎస్ఎస్ యూనిట్ ఆధ్వర్యంలో సంగారెడ్డి జిల్లా వైద్య అధికారి డీఎంహెచ్ఓ, పీహెచ్‌సీ ఇంద్రనగర్ వారి పూర్తి సహకారంతో కంటి వెలుగు కార్యక్రమం ఉచిత కంటి పరీక్షలను నిర్వహించినట్టు కళాశాల ప్రిన్సిపాల్ ప్రవీణ తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కంటి వెలుగు కార్యక్రమం కళాశాల విద్యార్థులకు ఉచిత కంటి పరీక్షలను అనుభవజ్ఞులైన డాక్టర్ల బృందం ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సదుపాయాన్ని కళాశాల విద్యార్థులు, సిబ్బంది ఉపయోగించుకోవాలన్నారు. ఎన్ఎస్ఎస్ అధికారులు డాక్టర్ జగదీశ్వర్, డాక్టర్ వెంకటేశం, డాక్టర్ సిద్దులు, డాక్టర్ పద్మజ, డాక్టర్ అభిజిత్, శివ దీప్తి, అధ్యాపక బృందం పాల్గొన్నారు.

ఎఫ్‌పీఓ ఏర్పాటుపై అవగాహనా కార్యక్రమం

నవతెలంగాణ-నారాయణఖేడ్



మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ అధ్యక్షతన ఎఫ్‌పిఓ సమావేశాన్ని మంగళవారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల అగ్రికల్చర్ ఆఫీసర్ శంకర్ పాల్గొని మాట్లాడారు. ప్రస్తుతం రైతులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించుకోవటానికి ఎఫ్‌పిఓ చక్కగా ఉపయోగప డుతుందన్నారు. నారాయణఖేడ్ మండలంలోని గ్రామాల్లో ఉన్న రైతుల 5-10 కుటుంబాలు ఒక జట్టుగా.. మొత్తం 75 జట్లు.. ఒక జట్టు రూ. 20,000 సభ్యత్వం చెల్లించి కంపెనీలో వాటాదారులు కావాలన్నారు. 75 జట్లు ఏ రూ.20,000 మొత్తం రూ. 15,00,000 జమ చేసినట్లు అయితే వాటికి సమానముగా ఎస్-ఎస్ఎసి గవ్నమెంట్ వారు రూపాయలు రూ.15,00,000 ఈక్విటీ గ్రాంట్ ఇస్తారన్నారు. పై నిధు లను ఉపయోగించుకొని పిఎస్ఓ అభివృద్ధి చేసుకోవాలని తెలిపారు. సీఎస్ఎ ప్రతినిధులు యాదవ రెడ్డి, శ్రీశైలం, రాజ కుమార్, రాములు, మౌనేష్, సంఘమేష్ ఎంపీడీఓ, ఎంపీపీ జెడ్పీటీసీ, సర్పంచులు, ఎంపీటీసీలు, ఏఈఓలు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో సంక్షిప్త పరిచయ అవగాహన



నవతెలంగాణ-సదాశివపేట

సదాశివపేట ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో మంగళవారం ఉదయం 10 గంటలకు హైదరాబాద్‌కు చెందిన ప్రసిద్ధమైన ఈజే జాబ్స్ వారి సంక్షిప్త పరిచయ అవగాహన కార్యక్రమం (రెజ్యూమ్ ప్రోగ్రాం) జరిగింది. కార్యక్రమంలో రిసోర్స్ పర్సన్లుగా (మార్గదర్శకులుగా) సీనియర్ సేల్స్ మేనేజర్ కె. ప్రవీణ్ కుమార్, డిజిటల్ మేనేజర్ క్రాంతి వ్యవహరించారు. వివిధ ఉద్యోగాలకు సంబంధించి విద్యా ర్థులు తమ సంక్షిప్త పరిచయాన్ని (రెస్యూమ్) ప్రభావ వంత ంగా ఎలా తయారు చేయాలో వివరంగా తెలియ జేశారు. కళాశాలకు చెందిన విద్యార్థులు వివిధ అధ్యాపకులు, కెరీర్ గైడెన్స్ సెల్ కన్వీనర్ డాక్టర్ డి కరుణాకర్, వైస్ ప్రిన్సిపాల్ శ్రీ వినాయక కుమార్, ప్రిన్సిపల్ డాక్టర్ టి.పతంజలి పాల్గొన్నారు.

రోడ్లపై చెత్త తొలగింపు

నవతెలంగాణ-న్యాల్‌కల్

నవతెలంగాణ స్పందన

వడ్డి గ్రామంలో రోడ్లపై పేరుకుపోయిన చెత్తా చెదా రాన్ని మంగళవారం తొలగించారు. 'సమస్యల వలయంలో వడ్డి' అనే శీర్షికన మంగళవారం నవతెలంగాణ పత్రికలో ప్ర చురితమైన కథనానికి ఎంపీడీఓ వెంకటరెడ్డి స్పందించారు. వెంటనే సమస్యలపై దృష్టి సారించాలని ఆదేశించారు. దీం తో పంచాయతీ కార్యదర్శి నరసింహులు పారిశుధ్యంపై ప్రత్యేక దృష్టి పెట్టారు. రోడ్డుపై ఉన్న చెత్తచెదారాన్ని తొలగించారు. సమస్యను ప్రచురించి పరిష్కారానికి కృషి చేసిన నవతెలంగాణకు గ్రామస్తులు ధన్యవాదాలు తెలిపారు.



రక్త దానం ప్రాణదానం

నవతెలంగాణ-ఐడిఏ బొల్లారం



రక్త దానం ప్రాణదానంతో సమానం అని ప్రముఖ సంఘ సేవకుడు, సామాజికవేత్త, మానవతావాది, బీజేపీ సీనియర్ నేత కేజేఆర్ ఆనంద్ కృష్ణారెడ్డి అన్నారు. బొల్లారానికి చెందిన ఓ యువతికి మంగళవారం ఓ ప్రైవేట్ ఆస్పత్రిలో ఆపరేషన్ నిమిత్తం బీ పాజిటివ్ రక్తం అవసరం కావడంతో ఆంధ్రభూమి పాత్రికేయుడు దోమ శ్రీనివాస్ రెడ్డి వెంటనే స్పందించి రక్త దానం చేశారు. దీంతో యువతి కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.

అలుపెరుగని సేవకుడు రసమయి

- పాట నుంచి ప్రజాప్రతినిధిగా ప్రజల్లో సుస్థిరస్థానం
- విన్నూత రీతీలో అనునిత్యం ప్రజల్లోకి
- ప్రభుత్వ పథకాలను ప్రజలకందించడంలో భేష్
- ఇటీవల ఎమ్మెల్యేను ప్రశంసించిన మంత్రి కేటీఆర్

రెక్కాడితేగాని డొక్కాడని బడుగుబలహీన వర్గాల కుటుంబంలో జన్మించి.. వేట్టిచాకిరీకి గురై.. ఎన్నో ఆర్థిక ఇబ్బందులు, ఒడుదుడుకులను ఎదుర్కొంటూ.. చాలీచాలని జీవితం గడుపుతూ... ఉన్నత విద్యనభ్యసించి సాధించిన ప్రభుత్వోద్యోగం కూడా తన కుటుంబ ఆర్థిక స్థితులను మార్చలేకపోయింది. చిన్నతనంలో ఆడుతూ.. పాడుతూ నేర్చుకున్న పాటే..నేడు ధూం-ధాం గాయకుడిగా తనదైన శైలిలో గళం విప్పి ప్రజల్లో సుస్థిరస్థానం సంపాదించి ఎమ్మెల్యేగా ప్రత్యేక గుర్తింపు పొందారు ఎమ్మెల్యే ఎర్పుల రసమయి బాలకిషన్.

నవతెలంగాణ-బెజ్జంకి

దళిత సామాజిక వర్గంలో జన్మించి.. కుటుంబ ఆర్థిక స్థితులవల్ల వెట్టిచాకిరీకి గురయ్యాడు. ఉన్నత విద్యనభ్యసించిన ఆయన తన ఉపాధ్యాయ వృత్తిని తిరస్కరించి రాష్ట్ర సాధన ఉద్యమంలో గాయకుడిగా చేసిన పోరాట స్ఫూర్తి ఆయన జీవితాన్ని మలుపుతిప్పింది. తదనంతరం తెలంగాణ రాష్ట్రం సిద్ధించడం ప్రజా గాయకుడిగా కొనసాగుతున్న క్రమంలోనే మానకోండూర్ నియోజవర్గ టీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీచేయడం.. మేజారిటీతో ఎన్నికై ప్రజలకు ఎమ్మెల్యేగా సేవచేసే యోగ్యతవరించడం వంటి పరిణామాలు అయన జీవితంలో మైలురాయిగా నిలిచాయి. నాటి నుంచి నేటి వరకు ప్రజా సమస్యలను పరిష్కరిస్తూ, నియోజవర్గ అభివృద్ధికి తనవంతు శాయశక్తులా కృషి చేస్తూనే ప్రభుత్వం అమలు చేస్తున్న పలు సంక్షేమ పథకాలకు అనునిత్యం విన్నూత రీతిలో ప్రజల వద్దకెళ్లి అందజేస్తూ అలుపెరుగని ప్రజా సేవకుడిగా గుర్తింపు పొందుతున్నాడు మానకోండూర్ నియోజవర్గ ఎమ్మెల్యే రసమయి బాలకిషన్. సిద్ధిపేట జిల్లాలోని రావురూకుల గ్రామంలో 1965 మే 15న ఎర్పుల మైసమ్మ-రాజయ్య దంపతులకు జన్మించిన చిన్న కూమారుడు రసమయి బాలకిషన్. ఇద్దరు సోదరులు, ఒక సోదరి. కుటుంబ పరిస్థితుల వల్ల దొరల దగ్గర జీతగాడిగా వెట్టిచాకిరీ చేస్తున్న క్రమంలో ఉపాధ్యాయుడు మల్లయ్య సహకారంతో ఉన్నత విద్యాభ్యాసం పూర్తి చేసి ప్రభుత్వోపాధ్యాయుడిగా ఉద్యోగం సాధించాడు. విద్యార్థులకు విద్యాబుద్ధులు నేర్పించిన గొంతు.. తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమంలో ధూం-ధాం కళకారుకుడిగా ముఖ్యపాత్ర పోషించారు. గళమెత్తి పాడిన పాటలు ప్రజలను చైతన్యపరచడంలో ప్రత్యేక గుర్తింపు పొందారు. చాలీచాలని వేతనంతో పలు ఇబ్బందులు ఎదుర్కొంటూ జీవనం గడిపిన రసమయి బాలకిషన్ మానకోండూర్ నియోజకవర్గ ఎమ్మెల్యేగా ఎన్నికై తనదైన శైలిలో గుర్తింపు పొందుతున్నారు. ఎమ్మెల్యేగా పనిచేస్తూనే మరోపక్క తన చదువును కొనసాగించి పొట్టి శ్రీరాములు విశ్వవిద్యాలయ నుండి పీహెచ్ డీ పట్టా పొందారు.

ధూం-ధాం ఒక మైలురాయి

ప్రపంచ చరిత్రలో రసమయి బాలకిషన్ నిర్వహించిన సాంస్కృతిక ధూం-ధాం ఒక మైలురాయిగా నిలిచిపోయింది. తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమంలో ప్రజలను ముందుకు నడిపించడంలో ధూం-ధాం కార్యక్రమానికి ప్రత్యేక గుర్తింపు దక్కింది.తెలంగాణ సామాజాన్ని రాష్ట్ర సాధన ఉద్యమంలో భాగాస్వాములను చేయడంలో ధూం-ధాం సాంస్కృతిక కార్యక్రమం ఎమ్మెల్యే రసమయి జీవిత చరిత్రలో మైలురాయిగా నిలించింది.



అనునిత్యం ప్రజల్లోనే..

మానకోండూర్ నియోజకవర్గ ప్రజలు ఎమ్మెల్యేగా ఎన్నుకోవడంతో అనునిత్యం ప్రజల్లో ఉంటూ విన్నూతనమైన తొలిపొద్దు కార్యక్రమం ద్వార ప్రజలకు చేరువవుతూ తనదైన శైలిలో చీరతో పాటు రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పలు సంక్షేమ పథకాలను లబ్దిదారులకు అందిస్తూ ప్రముఖులతో బేష్ అనుపించుకుంటూ ప్రజల్లో చెరుగని ముద్రగా నిలిచిపోయాడు. కల్యాణ లక్ష్మి, సీఎంఆర్ఎఫ్, రైతుబీమా వంటి పథకాలను నియోజవర్గంలోని లబ్దిదారుల ఇళ్లవద్దకు నేరుగా వెళ్లి అందించడం ప్రత్యేకత నిలుస్తోంది. ఇటీవల రాజన్నసిరిసిల్ల జిల్లాలో నిర్వహించిన రైతు కృతజ్ఞత సభలో తొలిపొద్దు కార్యక్రమం ద్వార ప్రభుత్వ సంక్షేమ పథకాలను లబ్దిదారులకు అందజేస్తున్న విధానంపై మంత్రి కేటీఆర్ ఎమ్మెల్యే రసమయిని ప్రశంసించారు. నియోజవర్గంలోని ప్రజల అవసరాలకు అనుగుణంగా అహర్నిశలు కృషి చేస్తూ పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు,ప్రారంభోత్సవాల నిర్వహిస్తూ పూర్తయిన అభివృద్ధి పనులను ప్రజలకు అందుబాటులోకి తీసుకువస్తున్నారు.

ప్రజల ఆశీర్వాదాలతో..



మానకోండూర్ నియోజకవర్గ ప్రజల ఆశీర్వాదాలతో ఎమ్మెల్యేగా ఎన్నికై ప్రజా సేవకుడిగా పనిచేస్తున్నాను. గాయకుడి నుంచి ఎమ్మెల్యేగా ఎన్నికవ్వడానికి నియోజవర్గ ప్రజలు అవకాశమిచ్చారు. వారి నమ్మకాన్ని వమ్ము చేయకుండా నియోజవర్గ ప్రజలందరికి అందుబాటులో ఉంటూ సీఎం కేసీఆర్, మంత్రులు హరీశ్‌రావు, కేటీఆర్ ప్రోత్సాహం, స్థానిక ప్రజాప్రతినిధుల సహకారం, అధికారుల సమన్వయం, ప్రజలు చూపిస్తున్న ప్రేమతో 90 శాతం అన్ని రంగాల్లో నియోజవర్గ సమగ్రాభివృద్ధికి కృషి చేశాను. మిడ్ మానేరు,అన్నపూర్ణ, తోటపల్లి ఆన్ లైన్ రిజార్వయర్ల ద్వార లక్ష ఎకరాలకు సాగు నీరందించడానికి మహాయజ్ఞం పూర్తి చేశాను. రానున్న రోజుల్లో ప్రభుత్వ అందజేసే దళిత బంధు,డబుల్ ఇండ్లు,పలు సంక్షేమ పథకాలను ఆర్హులకందజేయడంలో ప్రత్యేక చోరవచూపుతాను. మానకోండూర్ నియోజకవర్గ ప్రజల ఆశీర్వాదాలు ఎల్లప్పుడు మరువలేనిది..వారి రుణం తీర్చుకోలేనిది.

– రసమయి బాలకిషన్, మానకోండూర్ ఎమ్మెల్యే

మంచి మనసున్న వ్యక్తి



పాటకు పట్టం కట్టిన ఘనత మానకోండూర్ నియోజకవర్గ ప్రజలది. తొలిపొద్దు కార్యక్రమం ద్వార నియోజవర్గ ప్రజల ఇంటింటికి ప్రభుత్వం అందజేస్తున్న సంక్షేమ పథకాలను అందజేస్తూ సమస్యలను నేరుగా తెలుసుకుని పరిష్కరించేలా చొరవచూపుతున్నారు. సబ్బండ వర్గాల ప్రజలు ఎమ్మెల్యే రసమయిపై చూపిస్తున్న ప్రేమ, ఆదరణ అభినందనీయం. మంచి మనసున్న వ్యక్తి ఎమ్మెల్యే రసమయి బాలకిషన్.

– పాకాల మహిపాల్ రెడ్డి, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు

ఆడపిల్లల కన్నీటితో ప్రాజెక్టు నింపుతారా?

సిద్ధిపేట యూత్ కాంగ్రెస్ అధ్యక్షురాలు ఆంక్ష రెడ్డి

నవతెలంగాణ-అక్కన్నపేట

అక్కన్నపేట మండలం గౌరవెల్లి ప్రాజెక్టులో పెళ్లయిన నిర్వాసిత ఆడపిల్లలు చేస్తున్న నిరసన దీక్షకు సిద్ధిపేట యూత్ కాంగ్రెస్ అధ్యక్షురాలు తూముకుంట ఆంక్ష రెడ్డి, అక్కన్నపేట యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు పాంద్రాల దామోదర్ మంగళవారం సంఘీభావం ప్రకటించారు. ఈ సందర్భంగా ఆంక్ష రెడ్డి మాట్లాడుతూ గత రెండు నెలల నుంచి నిర్వాసిత ఆడపిల్లలు దీక్ష చేస్తున్న స్థానిక ఎమ్మెల్యే సతీష్ కుమార్ పట్టించుకోకపోవడం చాలా దారుణమన్నారు. తెలంగాణ ధనిక రాష్ట్రమంటూ ప్రగల్భాలు పలికే కేసీఆర్‌కు, స్థానిక మంత్రి హరీశ్‌రావుకు ఈ ఆడపిల్లలు కనిపించడం లేదా అని ప్రశ్నించారు. 84 మంది ఆడపిల్లలకు పరిహారం ఇస్తే ప్రభుత్వ ఖజానా ఏమైనా ఖాళీ అవుతుందా? అని ప్రశ్నించారు. వారి భూములు గుంజుకొని వారిని దిక్కులేని వారిని చేయాలని ప్రభుత్వం యోచిస్తోందన్నారు. ప్రతి దాంట్లో ఆడపిల్లలకు సమాన హక్కులు అని చెబుతున్న ప్రభుత్వం, ఇక్కడ నిర్వాసిత ఆడపిల్లలు కనిపించడం లేదా అని ప్రశ్నించారు. కాంగ్రెస్ హయాంలో జరిగిన న్యాయం తప్ప, బీఆర్ఎస్ హయాంలో ఆడపిల్లలు అన్యాయం అవుతున్నారని కడిగిపారేశారు. నిర్వాసితులకు కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందని, వారికి పరిహారం చెల్లించే వరకు పోరాటం ఆగదని హెచ్చరించారు.. యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు దామోదర్ మాట్లాడుతూ పెళ్లి చేసుకున్న ఆడపిల్లలకు పరిహారం ఇవ్వద్దని ఎక్కడైనా రాజ్యాంగంలో ఉందా అని ప్రశ్నించారు. ఒక ఇంట్లో ముగ్గురు ఆడపిల్లలు ఉంటే ముగ్గురికి పెళ్లి చేసి వారి భారాన్ని దించుకుంటారు తల్లిదండ్రులు, అలాంటి వారికి మీరు పరిహారం ఎందుకు ఇవ్వరని ప్రశ్నించారు. ప్రాజెక్టు కోసం వారిని పెళ్లిళ్లు చేసుకోకుండా ఉండాలా అంటూ కడిగిపారేశారు. స్థానిక ఎమ్మెల్యేకు చిత్తశుద్ధి ఉంటే తక్షణమే ఆడపిల్లలకు పరిహారం చెల్లించి వారిని ఆదుకోవాలని అన్నారు. లేనిపక్షంలో యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షులు జంగపల్లి ఐలయ్య, టీపీసీసీ మహిళ ఉపాధ్యక్షురాలు బోనగిరి రజిత, జనరల్ సెక్రటరీ రమాదేవి, హుస్నాబాద్ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షురాలు కమల, కౌన్సిలర్లు చిత్తారి పద్మ, భూక్య సరోజ, సింగిల్ విండో వైస్ చైర్మన్ ఎగ్గిడి ఐలయ్య, గుడాటిపల్లి సర్పంచ్ బద్దం రాజిరెడ్డి, సింగిల్



విండో డైరెక్టర్ బండి కుమార్ హుస్నాబాద్ మండల కాంగ్రెస్ అధ్యక్షుడు బంక చందు, యువజన కాంగ్రెస్ నియోజకవర్గ జనరల్ సెక్రెటరీ శివారెడ్డి, అక్కన్నపేట మండల యూత్ జనరల్ సెక్రెటరీ త్రిమూర్తి, అసెంబ్లీ జనరల్ సెక్రెటరీ నకిర్తి మునిరాజు సోషల్ మీడియా కన్వీనర్ మంద పరశు రాములు, మాజీ ఎంపీటీసీ భాస్కర్ నాయక్, బందారపు రాజయ్య,గుర్రం పద్మ,కోహెడ మండల యూత్ అధ్యక్షుడు దూలం శ్రీనివాస్, హుస్నాబాద్ టౌన్ అధ్యక్షుడు విద్యాసాగర్, అక్కన్నపేట టౌన్ అధ్యక్షుడు దేవుని రాజు, గొల్లపల్లి శ్రీనివాస్, శ్రీకాంత్, జవహర్, విశ్వతేజ, రవి, రాజు, రమేష్ నాయక్,రాజ్ కుమార్, పంగ రాకేష్,నందారపు సంపత్, బందారం శ్రీనివాస్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు వెన్న రాజు, చీకట్ల కిష్టయ్య, చేర్యాల భద్రయ్య, బికియ నాయక్,నిర్వాసిత మహిళలు తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణ అంబేద్కర్ సంఘం రాష్ట్ర కార్యదర్శిగా ఎల్లయ్య

నవతెలంగాణ-అక్కన్నపేట



తెలంగాణ అంబేద్కర్ సంఘం రాష్ట్ర అధ్యక్షులు పోతరాజు లాలయ్య ఆదేశాల మేరకు సిద్దిపేట జిల్లా అక్కన్నపేట మండల కేంద్రానికి చెందిన తొందూరు ఎల్లయ్యను రాష్ట్ర కార్యదర్శిగా నియమించినట్లు రాష్ట్ర అధికార ప్రతినిధి తూముల సదానందం మంగళవారం తెలిపారు. తొందూరు ఎల్లయ్య గత 25 సంవత్సరాలుగా అనేక ఉద్యమాలు, ప్రజాస్వామిక సంఘాలలో పని చేసిన అనుభవాన్ని గుర్తించి రాష్ట్ర కమిటీలో స్థానం కల్పించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఎల్లయ్య మాట్లాడుతూ తనకు రాష్ట్ర కమిటీలో చోటు కల్పించిన రాష్ట్ర కమిటీకి కృతజ్ఞతలు తెలిపారు. రాబోయే రోజుల్లో తెలంగాణ అంబేద్కర్ సంఘం బలోపేతానికి కృషి చేస్తానని తెలిపారు.

నవతెలంగాణ

మృతుని కుటుంబానికి ఆర్థిక సాయం



నవతెలంగాణ-మర్కుక్

మండల కేంద్రమైన మర్కుక్ గ్రామానికి చెందిన ర్యాకం హరీష్ ఇటీవల మృతి చెందాడు. మంగళవారం బీఆర్ఎస్ మర్కుక్ మండలాధ్యక్షులు మర్కుక్ కర్ణాకర్ రెడ్డి రూ. 5వేలు ఇవ్వగా, మర్కుక్ బీఆర్ఎస్ బీసీ సెల్ మండలాధ్యక్షులు, సేవా రత్న అవార్డు గ్రహీత మేకల కనకయ్య ముదిరాజ్ బాధిత కుటుంబాన్ని పరామర్శించి రూ.5 వేలు , మర్కుక్ సర్పంచ్ అచ్చంగారి భాస్కర్ తో కలిసి అందజేశారు. అనంతరం బీఆర్ఎస్ సీనియర్ నాయకులు బబ్బూరి శ్రీనివాస్ గౌడ్ 50 కిలోల బియ్యాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు సతీష్ గౌడ్, ర్యాకం స్వామి, ఎగొండ, నర్సింలు, నరేష్ తదితరులున్నారు.

దేవాలయాలకు రూ.75 వేల విరాళం



నవతెలంగాణ-మద్దూరు

మండలంలోని రేబర్తి గ్రామంలో నిర్మిస్తున్న బీరప్ప గుడికి రూ.50 వేలు, మాతమ్మ గుడికి రూ.25 వేలు విరాళంగా అందించినట్లు రేబర్తి, వంగపల్లి గ్రామాల ఎంపీటీసీ కూరెళ్ల రాజు గౌడ్ మంగళవారం విలేకరులకు తెలిపారు. గ్రామంలో నిర్మిస్తున్న బీరప్ప, మాతమ్మ దేవాలయాలకు తన వంతు విరాళంగా రూ.75 వేలు ఇచ్చినట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ బెల్లపు యాదయ్య, మాజీ సర్పంచ్ బొమ్మగాని శివయ్య గౌడ్, బీజేపీ మద్దూరు మండల అధ్యక్షుడు నాలుసాని భాస్కర్ రెడ్డి, కురుమ సంఘం నాయకులు ఉప్పలయ్య, ఒజ్జల రాజయ్య, ఈరి యాదయ్య, ఈరి లింగయ్య, కూరెళ్ల కిరణ్ ఉన్నారు

దూళ్మిట్ట స్పోర్ట్స్ క్లబ్‌కు రూ.50వేల విరాళం



నవ తెలంగాణ-మద్దూరు

దూళ్మిట్ట మండల కేంద్రంలో ఇటీవల దూళ్మిట్ట స్పోర్ట్స్ క్లబ్ ఆధ్వర్యంలో నిర్వహించిన కబడ్డీ వాలీబాల్ పోటీలలో గెలుపొందిన ప్రథమ విజేతలకు ఎంపీపీ బద్దిపడగ కృష్ణారెడ్డి రూ.50 వేలను దూళ్మిట్ట స్పోర్ట్స్ క్లబ్ సభ్యులకు మంగళవారం అందజేశారు. ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ దూళ్మిట్ట స్పోర్ట్స్ క్లబ్ ఆధ్వర్యంలో నిర్వహించిన కబడ్డీ వాలీబాల్ పోటీలలో గెలుపొందిన వారికి తన వంతుగా ప్రథమ బహుమతి గెలుచుకున్న వారికి కబడ్డీ రూ.25 వేలు, వాలీబాల్ రూ.25 వేల చొప్పున ప్రకటించినట్లు ఆయన తెలిపారు. దూళ్మిట్ట స్పోర్ట్స్ క్లబ్ సభ్యులకు రూ.50 వేలను అందించినట్లు ఆయన తెలిపారు అనంతరం ఎంపీపీని దూళ్మిట్ట స్పోర్ట్స్ క్లబ్ సభ్యులు శాలువా, మెమొంటోతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల నాయకులు పోతుగంటి కిషన్, దూళ్మిట్ట స్పోర్ట్స్ క్లబ్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

నేటి ర్యాలీని జయప్రదం చేయాలి

నవతెలంగాణ-చేర్యాల

చేర్యాల మున్సిపాలిటీలో పెంచిన ఇంటి పన్నులను తగ్గించాలని డిమాండ్ చేస్తూ అఖిలపక్షం, జేఏసీ ఆధ్వర్యంలో బుధవారం పట్టణ కేంద్రంలోని ర్యాలీ నిర్వహిస్తున్నట్లు సీపీఐ(ఎం) పట్టణ కార్యదర్శి రాళ్ల బడి నాగరాజు తెలిపారు. గాంధీ సెంటర్ నుంచి మున్సిపల్ కార్యాలయం వరకు చేపట్టిన ర్యాలీలో ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని రాళ్లబడి నాగరాజు కోరారు.

మంత్రి హరీశ్ రావుకు కృతజ్ఞతలు

నవతెలంగాణ-సిద్దిపేట

శ్రీ సంతోషిమాత దేవాలయానికి ప్రభుత్వం కేటాయించిన రూ.50 లక్షల నిధులతో చేపట్టనున్న పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన మంత్రి హరీశ్ రావుకు ఆలయ ఛైర్మెన్ మాంకాల నవీన్ కుమార్, పాలక మండలి సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జెడ్పీ ఛైర్ పర్సన్ వేలేటి రోజా రాధా కృష్ణ శర్మ, పట్టణ పురపాలక సంఘం మాజీ ఛైర్ పర్సన్ రాజనర్సు, నాయకులు వేణు గోపాల్ రెడ్డి, గంప రాంచందర్, వార్డ్ కౌన్సిలర్ దీప్తి నాగరాజు, ఆలయ పాలక మండలి సభ్యులు గాదగోని సత్యం గౌడ్, కాముని ప్రభాకర్, కొమురవెల్లి కళ్యాణి, గందె మాధురి, గ్యాదరి కృష్ణ, మధుసూదన్ శర్మ, పొకల సంతోష్, ఆలయ ప్రధాన అర్చకులు రామక్రిష్ణ, బ్రహ్మం, తమ్మిశెట్టి వీరేశం, కాచం కాశీనాథ్, బచ్చు రమేష్, బండిపల్లి కిష్టయ్య, రామకృష్ణ, మాత్రు మండలి సభ్యులు ఆలయ సిబ్బంది శంకర్, వాసు, తదితరుల పాల్గొన్నారు.



బాధితులకు సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ









నవతెలంగాణ-కోహెడ

మండలంలోని 55 మంది లబ్దిదారులకు రూ.15,33,500ల విలువ గల సీఎం రిలీఫ్‌ఫండ్ చెక్కులను హుస్నాబాద్‌లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మంగళవారం అందజేసినట్లు ఎంపీపీ కొక్కుల కీర్తి సురేష్, బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు ఆవుల మహేందర్‌లు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆరోగ్యపరంగా నష్టపోయి ఆర్థిక ఇబ్బందులలో ఉన్న నిరుపేద కుటుంబాలకు సీఎం రిలీఫ్‌ఫండ్ ఎంతగానో తోడ్పడుతుందని పేర్కొన్నారు. త్వరితగతిన నిధులు మంజూరయ్యేందుకు సహకరించడం పట్ల లబ్దిదారులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ పొన్నాల లక్ష్మణ్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సూరంపల్లి పర్శరాములు, భీంరెడ్డి రాజిరెడ్డి, కోహెడ మండల యూత్ అధ్యక్షుడు జాలిగం శంకర్, ఎంపీటీసీ కొనె శేఖర్, మైసంపల్లి సర్పంచ్ తాళ్లపల్లి రవీందర్ గౌడ్, గ్రామ శాఖ అధ్యక్షులు పొలవేని కుమారస్వామి, మాజీ మార్కెట్ కమిటీ డైరెక్టర్ పిల్లి సంపత్, నాయకులు కొయ్యడ పర్శరాములు, పిడిశెట్టి రాజు తదితరులు పాల్గొన్నారు.

నవ తెలంగాణ-దుబ్బాక : దుబ్బాక పురపాలిక కేంద్రంలోని 18 వ వార్డుకు చెందిన సబీరా బేగం రూ .28 వేలు, దుర్శోజు లక్ష్మి రూ.14 వేల విలువ గల సీఎంఆర్ఎఫ్ చెక్కులను మున్సిపల్ ఛైర్ పర్సన్ గన్నె వనిత భూమిరెడ్డి మంగళవారం అందజేశారు. జిల్లా మంత్రి హరీశ్‌రావు, మెదక్ ఎంపీ కొత్త ప్రభాకర్ రెడ్డి సహకారంతో మంజూరైన సీఎంఆర్ఎఫ్ చెక్కులను లబ్దిదారులకు అందజేయడం జరుగుతుందన్నారు. బీఆర్ఎస్ వార్డు అధ్యక్షుడు తుమ్మ భానుచందర్, నాయకులు గోనె మధుసూదన్, పలువురున్నారు.

నవతెలంగాణ-మద్దూరు : దూళ్మిట్ట మండలంలోని జాలపల్లి గ్రామానికి చెందిన అల్లాడి రాజు అనే వ్యక్తి ఇటీవల అనారోగ్యానికి గురై ప్రైవేట్ ఆసుపత్రిలో వైద్యం చేయించుకొని సీఎం సహాయ నిధికి దరఖాస్తు చేసుకున్నాడు. సీఎంఆర్ఎఫ్ ద్వారా మంజూరైన రూ.30 వేల చెక్కును బాధితునికి జనగామ ఎమ్మెల్యే ముత్తిరెడ్డి యాదగిరిరెడ్డి అందజేశారు ఈ కార్యక్రమంలో మండల ముదిరాజ్ మహాసభ అధ్యక్షుడు చొప్పరి సాగర్ ముదిరాజ్, జాలపల్లి గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు

నవతెలంగాణ-తొగుట : సీఎం రిలీఫ్ ఫండ్‌తో పేదలకు కొంత వరకు ఆర్థిక మేలు చేకూరుతుందని ఎంపీటీసీ సుతారి లలిత రమేష్ అన్నారు. మంగళవారం మండల కేంద్రానికి చెందిన బల్ల నరేష్‌కు రూ.20వేలు, చిక్కుడు ఆనందంకు రూ.16 వేల విలువ చేసే చెక్కులను అందించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రయివేటు ఆసుపత్రిలో వైద్యం చేయించుకున్న బాధితులకు సీఎం రిలీఫ్ ఫండ్‌తో ఆర్థికంగా సహకారం అందుతుందన్నారు. కార్యక్రమంలో పీఏసీఎస్ వైస్ ఛైర్మన్ కుర్మ యాదగిరి, నాయకులు శ్రీనివాస్ గౌడ్, భాస్కర్ గౌడ్, మహేష్, అరుణ్ కుమార్, నర్సింలు, ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

భవన నిర్మాణ కార్మికులకు ఉచితంగా మోటార్ సైకిల్ ఇవ్వాలి

సమస్యల పరిష్కారానికి కలెక్టరేట్ వద్ద ధర్నాను విజయవంతం చేయాలి



నవతెలంగాణ-కోహెడ : ఈ నెల 28న కలెక్టర్ కార్యాలయం వద్ద ధర్నా కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని సీఐటీయూ అనుబంధ బిల్డింగ్ అండ్ అదర్ కన్స్ట్రక్షన్ వర్కర్స్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి చొప్పరి రవికుమార్ కార్మికులను కోరారు. మంగళవారం మండలంలోని శనిగరం గ్రామంలో కార్మికులతో కలిసి బిల్డింగ్ అండ్ అదర్ కన్స్ట్రక్షన్ వర్కర్స్ యూనియన్ ధర్నా కరపత్రాన్ని ఆవిష్కరించారు. అనంతరం ఆయన విలేకరులతో మాట్లాడుతూ రాష్ట్రంలో భవన నిర్మాణ కార్మికులుగా పనిచేస్తున్న వారందరికి ఉచిత మోటార్ సైకిల్ అందిస్తామని 2022-23 బడ్జెట్ సమావేశంలో అసెంబ్లీ సాక్షిగా ముఖ్యమంత్రి కేసీఆర్ హామీ ఇచ్చారన్నారు. ఈ హామీని వెంటనే అమలు చేయడానికి సంక్షేమ బోర్డులో పేరు నమోదు చేసుకున్న ప్రతి భవన నిర్మాణ కార్మికుడికి ఉచిత మోటార్ వెహికల్ ని అందించాలని డిమాండ్ చేశారు. అలాగే 55 సంవత్సరాలు పూర్తి చేసుకున్న ప్రతి భవన నిర్మాణ కార్మికుడికి ప్రతి నెల 5 వేల రూపాయల పెన్షన్ ఇవ్వాలని ఆయన కోరారు. ఇల్లు లేని వారికి డబుల్ బెడ్‌రూమ్ ఇల్లును మంజూరు చేయాలన్నారు. సమస్యల సాధనకోసం ఈ నెల 28న జరుగుతున్న ధర్నాను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి తిప్పారపు శ్రీనివాస్, భవన నిర్మాణ కార్మికులు సిరికొండ సురేష్, ఉపేందర్, నరేష్, పోషమల్లు, నర్సయ్య, బాలయ్య లక్ష్మి, మల్లవ్వ తదితరులు పాల్గొన్నారు.

యువజన కాంగ్రెస్ మండలాధ్యక్షుడిగా ప్రవీణ్



నవతెలంగాణ-బెజ్జంకి

యువజన కాంగ్రెస్ మండలాధ్యక్షుడిగా మండల కేంద్రానికి చెందిన మంకాల ప్రవీణ్, బెజ్జంకి గ్రామాధ్యక్షుడిగా బండిపెల్లి రాజు నియమాకమైయ్యారు. మంగళవారం కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ జిల్లా అధ్యక్షుడు కవ్వంపల్లి సత్యనారయణ, మండలాధ్యక్షుడు ముక్కీస రత్నాకర్ రెడ్డి, యువజన కాంగ్రెస్ రాష్ట్ర కార్యదర్శి పులి కృష్ణ, నియోజకవర్గ యువజన నాయకులు వినయ్, శ్రావణ్ నూతనంగా నియమాకమైన ఇరువురికి తిమ్మాపూర్ మండలం నుస్తులాపూర్ గ్రామంలో నియమాకపత్రాలందజేశారు. తనపై నమ్మకంతో యువజన కాంగ్రెస్ మండలాధ్యక్షుడి నియమాకానికి సహకరించిన మాజీ ఎంపీ పొన్నం ప్రభాకర్, నియోజకవర్గ, మండల కాంగ్రెస్ నాయకులకు మంకాల ప్రవీణ్ కృతజ్ఞతలు తెలిపారు.

విద్యార్థులకు నోట్ బుక్స్ అందజేత



నవతెలంగాణ-చిన్నకోడూరు

చిన్న కోడూరు మండల పరిధి మల్లారం గ్రామంలోని ప్రాథమికోన్నత పాఠశాల విద్యార్థులకు స్కూల్ బ్యాగ్‌లు, దుస్తులు, నోటుబుక్కులు, పెన్సిలను బీఆర్ఎస్ మైనార్టీ సెల్ జిల్లా ప్రెసిడెంట్ ఫక్రుద్దీన్ అందజేశారు. కార్యక్రమంలో మల్లారం సర్పంచ్ చుంచు జ్యోతి ఆంజనేయులు, ఉపసర్పంచ్ హరీష్, ఎంపిటిసి ఎం బాలయ్య, ఏఎంసీ చైర్మన్ భూమయ్య, పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

వసంత పంచమి ప్రత్యేక బస్సులు

నవతెలంగాణ-సంగారెడ్డి

వసంత పంచమి సందర్భముగా ఈ నెల 26న వర్గల్ శ్రీ విద్యాసరస్వతి అమ్మవారి క్షేత్రం వరకు, టిఎస్ఆర్టీసి మెదక్ రీజియన్ పరిధిలోని ఆయా డిపోల నుంచి భక్తుల సౌకర్యార్థం బస్సులను నడుపుతున్నది.ౕరకు ప్రత్యేక బస్సులు నడుపుతున్నది. ప్రయాణికులు అమ్మవారి క్షేత్రం నందు అక్షరాభ్యాసము, అర్చన కార్యక్రములను చేసుకొని అమ్మవారి కృపా కటాక్షములకు పాత్రులు కావాలని ఆర్టీసీ అధికారులు కోరారు. పూర్తి వివరాలకు 9959226270, 9959226271 ఫోన్ నంబర్లలో సంప్రదిం చాలని ఆర్టీసీ అధికారులు సూచించారు.

కరాటే శిక్షణకు ఏజెన్సీల నుంచి దరఖాస్తుల ఆహ్వానం

నవతెలంగాణ-సంగారెడ్డి

జిల్లాలోని 264 ప్రాథమిక ఉన్నత పాఠశాలలో రాణి లక్ష్మీబాయి రక్షణ పరిక్షణ ప్రశిక్షాణ్, పేరట జరుగు కార్యక్రమానికి ఆత్మ రక్షణ కరాటే శిక్షణ ఇచ్చేందుకుగాను అర్హులైన ఏజెన్సీల నుంచి దరఖాస్తులు ఈనెల 24 నుండి 28 వరకు స్వీకరించబడుతుందని విద్యాధికారి తెలిపారు మరిన్ని వివరాలకు సమగ్ర శిక్షణ కార్యాలయంలో సంప్రదించవలసిందిగా జిల్లా విద్యాధికారి తెలిపారు.

విద్యార్థులను కొట్టిన ఉపాధ్యాయుడు సస్పెండ్

ఉత్తర్వులు జారీచేసిన జిల్లా విద్యాధికారి శ్రీనివాస్ రెడ్డి

నవతెలంగాణ-సిద్దిపేటరూరల్:

విద్యార్థులను కర్రతో చితకబాదిన ఉపాధ్యాయుడిని సస్పెండ్ చేస్తూ జిల్లా విద్యాధికారి శ్రీనివాస్ రెడ్డి మంగళవారం తెలిపారు. వివరాల్లోకి వెళితే గత 18వ తేదీన మండల పరిధిలోని పుల్లూరు ప్రాథమిక పాఠశాలకు చెందిన ఐదవ తరగతి విద్యార్థులు టాయిలెట్ కోసం బయటకు వెళ్లి ఆలస్యంగా వచ్చారు. దీంతో ఆగ్రహం వ్యక్తం చేసిన ఉపాధ్యాయుడు శ్రీనివాస్ కర్రతో రక్తం వచ్చేట్లు విద్యార్థులపై విశ్వరూపం చూపించిన విషయం పాఠకులకు తెలిసిందే. దీంతో 19వ తేదీన మండల విద్యాధికారి శ్రీనివాస్ రెడ్డి పాఠశాలకు వచ్చి విద్యార్థులను పరామర్శించి, ఉపాధ్యాయుడి నుంచి సంజాయిషీ, వివరణ పత్రాన్ని స్వీకరించి ఉన్నతాధికారులకు అందించారు. దీంతో విచారణ అనంతరం మంగళవారం జిల్లా విద్యాధికారి శ్రీనివాస్ రెడ్డి విద్యార్థుల పట్ల ప్రవర్తించిన తీరును వ్యతిరేకిస్తూ ఉపాధ్యాయుడిని సస్పెండ్ చేస్తూ ఆదేశాలు జారీ చేశారు.

పార్టీలో ఆత్మీయతను బలోపేతం చేయాలి

ఎమ్మెల్సీ డాక్టర్ యాదవ రెడ్డి



నవతెలంగాణ-గజ్వేల్

గజ్వేల్ నియోజకవర్గంలో బీఆర్ఎస్ పార్టీ నాయకుల్లో ఆత్మీయతను బలోపేతం చేసుకోవాలని, అందరూ ఒకతాటిపై నడిచి ఆత్మీయతను పంచుకోవాలని మెదక్ ఎమ్మెల్సీ డాక్టర్ యాదవ రెడ్డి, గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ చైర్మన్ నేతి చిన్న రాజమౌళి అన్నారు. మంగళవారం గజ్వేల్ మున్సిపల్ పరిధిలోని కోఆప్షన్ సభ్యులుగా ఎన్నికై ఏడాది పూర్తయిన సందర్భంగా కోఆప్షన్ సభ్యులు షరీఫా ఉమ్మర్ ఆధ్వర్యంలో ఆత్మీయత సమ్మేళనం స్థానిక పీఎస్ఆర్ గార్డెన్లో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి వారు హాజరై మాట్లాడుతూ గజ్వేల్ నియోజకవర్గంలో బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు ప్రజా ప్రతినిధుల మధ్య ఆత్మీయతలు పెంచుకోవాలన్నారు. వచ్చే కాలం ఎన్నికల కాలమని ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రాతినిధ్యమైన గజ్వేల్ నియోజకవర్గంలో తో పాటు రాష్ట్రంలో మూడవసారి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అధికారులను తీసుకురావడానికి అందరం కృషి చేయాలన్నారు. కార్యక్రమంలో గజ్వేల్ డివిజన్ ఆత్మ కమిటీ చైర్మన్ కృష్ణారెడ్డి, మున్సిపల్ వైస్ చైర్మన్ జాకీర్, గజ్వేల్ మండల సర్పంచుల ఫోరం అధ్యక్షులు చెరుకు చంద్రమోహన్ రెడ్డి, గజ్వేల్, మర్కుక్ మండలాల బి ఆర్ ఎస్ పార్టీ అధ్యక్షులు మధు, కరుణాకర్ రెడ్డి, మున్సిపల్ కౌన్సిల్ సభ్యులు, పార్టీ కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

కారు బోల్తా.. ఒకరి మృతి



నవతెలంగాణ-చిన్నశంకరంపేట

కారు బోల్తా కొట్టడంతో ఒకరు మృతి చెందారు. పలువురికి గాయాలైన సంఘటన టీ మాందాపూర్ శివారు మెదక్ టూ చేగుంట ప్రధాన రోడ్డుపై చోటు చేసుకుంది. పోలీసుల వివరాల ప్రకారం... సోమవారం రాత్రి 11 గంటల సమయంలో టీ మాందాపూర్ సమీపానగల బ్రిడ్జిపై మెదక్ నుంచి గవలపల్లికి పని నిమిత్తం వచ్చి స్నేహితుడిని కలిసి పనిముగించుకొని తిరిగి మెదక్ వైపు వెళుతున్న సమయంలో ఆల్టో 800 కారు డ్రైవర్ భూరెడ్డి శ్రీకాంత్ రెడ్డి అతివేగంగా అజాగ్రత్తగా నడపడంతో అదుపుతప్పి రోడ్డుకి ఎడమవైపున ఫల్టీ కొట్టింది. దీంతో కారులో ప్రయాణిస్తున్న మార్క్ సిమ్సన్, రాజుకు గాయాలయ్యాయి. మంభోజిపల్లి గ్రామానికి చెందిన కిచ్చన్న గారి వినయ్ కుమార్ తండ్రి బిక్షపతి(24) అక్కడికక్కడే మృతి చెందారు. మృతుడి తండ్రి ఫిర్యాదు మేరకు మృతదేహాన్ని మెదక్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఎస్సై సుభాష్‌గౌడ్ కేసు దర్యాప్తు చేస్తున్నారు.

కార్యకర్తల కుటుంబాలకు బీఆర్ఎస్ అండ



నవ తెలంగాణ కొండపాక

కార్యకర్తల కుటుంబానికి పార్టీ ఎప్పుడూ అండగా ఉంటుందని బీఆర్ఎస్ అధ్యక్షుడు నూనె కుమార్ అన్నారు. దుద్దెడ గ్రామానికి చెందిన పార్టీ కార్యకర్త గుండెల్లి అజయ్ రోడ్డు ప్రమాదంలో మృతి చెందాడు. పార్టీ సభ్యత్వ ఇన్సూరెన్స్ రెండు లక్షలు మంజూరు కావడంతో కుటుంబ సభ్యులకు మంగళవారం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి కార్యకర్తకు పార్టీ అండగా నిలుస్తుందని తెలిపారు.

రైతు సంక్షేమమే రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యం

- 4 లేన్ల రహదారికి శంకుస్థాపన
- రంగనాయక సాగర్ ఎడమ కాలువ ద్వారా సాగునీరు విడుదల
- రాష్ట్ర మంత్రి హరీశ్ రావు





నవతెలంగాణ-చిన్నకోడూరు

రైతు సంక్షేమమే లక్ష్యంగా సీఎం కేసీఆర్, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తున్నదని రాష్ట్ర ఆర్థిక, వైద్య ఆరోగ్య శాఖ మంత్రి హరీశ్ రావు అన్నారు. సిద్దిపేట పట్టణ శివారు ఎల్లమ్మ గుడి నుంచి ఇల్లంతకుంట రోడ్డు విస్తరణలో భాగంగా రూ.66 కోట్ల రూపాయల వ్యయంతో మొదటి విడతగా సిద్దిపేట నుంచి చిన్నకోడూర్ వరకూ 10 కిలో మీటర్ల మేర నాలుగు లేన్ల రహదారి నిర్మాణ పనులకు సిద్దిపేట జిల్లా జెడ్పీ చైర్ పర్సన్ రోజాశర్మ, చిన్నకోడూరు ఎంపీపీ మాణిక్య రెడ్డిలతో కలిసి రాష్ట్ర మంత్రి హరీశ్ రావు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో మంత్రి మాట్లాడుతూ నిత్యం ట్రాఫిక్ పెరుగుతున్న దృష్ట్యా ప్రజా సౌకర్యార్థం రహదారి విస్తరణ చేపడుతున్నామని, సిద్దిపేట ఎల్లమ్మ దేవాలయం నుంచి చిన్నకోడూరు వరకూ నాలుగు లేన్ల రహదారి, బట్టర్ ఫ్లై లైట్స్‌తో అభివృద్ధి చేస్తున్నట్లు తెలిపారు. సిద్దిపేట పట్టణానికి సమీపంలో ఉన్న రంగనాయక సాగర్‌ను పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దుతామన్నారు. సిద్దిపేట చుట్టూ నలు వైపులా 4 లేన్ల రహదారి పనులు జరుగుతున్నాయన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వం ఏర్పడటం కేసీఆర్ సీఎం అయ్యాక ఇవన్నీ జరుగుతున్నాయన్నారు. రంగనాయక సాగర్ నుంచి నీరు వదలాలని రైతుల కోరిక మేరకు మంగళవారం నీరు వదులుతున్నామన్నారు. కాంగ్రెస్, బీజేపి నాయకులు కాళేశ్వరం నీళ్లతో ఎకరం భూమి పారలేదని ఆరోపిస్తున్నారని విమర్శించారు. రైతుల పంట పొలాల్లో నీరు పారుతుంటే వారికి కళ్ళు ఉండి చూడలేకపోతున్నారని ప్రతిపక్ష పార్టీల తీరుపై విమర్శలు చేశారు. కాళేశ్వరం ఫలితం ఏమిటో మా గ్రామాలకు వచ్చి పారే నీళ్లను చూస్తే తెలుస్తుందని ప్రతిపక్షాల నాయకులకు మంత్రి సూచించారు. చివరి రైతు వరకూ నీరు అందించేలా అధికారులు చొరవ చూపాలని సూచించారు. అనంతరం రంగనాయక సాగర్ ఎడమ కాలువ ద్వారా రాష్ట్ర మంత్రి హరీశ్ రావు మంగళవారం ఉదయం జెడ్పీ చైర్ పర్సన్ రోజాశర్మతో కలసి సాగు నీటిని విడుదల చేశారు. ఎడమ కాలువ ద్వారా మొదటి విడత 100 క్యూసెక్కులు, రెండవ విడత 300 క్యూసెక్కులు, నారాయణరావుపేట-చిన్నకోడూరు మండలాల్లోని పలు గ్రామాలు కలిపి మొత్తం 512 క్యూసెక్కుల నీటిని నారాయణరావుపేట మండలం చెరువు, కుంటలు, వాగులు, వంకల్లోకి జలాలు విడుదల చేస్తామని మంత్రి వెల్లడించారు. ఈ చెరువుల్లోకి నీరు చేరడంతో నారాయణరావుపేట మండల పరిధిలోని 4 గ్రామాల రైతులకు ఎంతో మేలు చేకూరుతుందని, నారాయణరావుపేట మండలం పరిధిలో 41 వాటర్ బాడీస్‌లలోని చెరువులు, చెక్ డ్యాములు, కుంటలు, వాగులు, వంకల ద్వారా 2840 ఎకరాల ఆయకట్టుకు సాగునీరు అందనున్నదన్నారు. రంగనాయక సాగర్ ఎడమ కాలువ కింద నారాయణరావుపేట, చిన్నకోడూర్ మండలాలు కలిపి ప్రధాన కాలువ, డిస్ట్రిబ్యూటరీ కెనాల్ పూర్తయినట్లు, మైనర్ కెనాల్, సబ్ మైనర్ కెనాల్, పంట కాల్వల ద్వారా మొత్తం 70 వేల ఎకరాల ఆయకట్టుకు సాగునీరు అందించనున్నట్లు మంత్రి పేర్కొన్నారు. ఇటీవల పలు గ్రామాల రైతులు మంత్రిని కోరిన దరిమిలా చెరువులు, కుంటలు, వాగులు, వంకలను గోదావరి జలాలను విడుదల చేయాలని ఆయా గ్రామ రైతుల కోరిక మేరకు ఆ నీటిని విడుదల చేస్తున్నట్లు తెలిపారు. ఎంపీపి ఉపాధ్యక్షుడు పాపయ్య, రైతు బంధు సమితి సభ్యులు మేడికాయల వెంకటేశం, పిఏసిఎస్ చైర్మన్ లు కనకరాజు, సదానందం, సర్పంచుల ఫోరం అధ్యక్షులు ఉమేష్, చిన్నకోడూరు ఎంపిటీసి పానుగంటి శారద రమేష్ పాల్గొన్నారు.

రైతుల పొట్టకొట్టే ప్రయత్నం చేస్తున్న కేంద్ర ప్రభుత్వం

- గజ్వేల్ మార్కెట్ కమిటీ చైర్మన్ మాదాసు శ్రీనివాస్



నవతెలంగాణ- గజ్వేల్

రైతుల ఆదాయం మీద ఆదాయపు పన్ను వేసే ఆలోచనతో మరోసారి కేంద్ర ప్రభుత్వం రైతుల పొట్టకొట్టే ప్రయత్నం చేస్తున్నదని గజ్వేల్ మార్కెట్ కమిటీ చైర్మన్ మాదాసు శ్రీనివాస్ అన్నారు. మంగళవారం గజ్వేల్ వ్యవసాయ మార్కెట్లో విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ ఆర్థిక సలహాదారు వివేక్ ఒబెరాయ్ రైతులపై ఆదాయపు పన్ను వేసే సమయం వచ్చిందని వ్యాఖ్యానించడం ఆశ్చర్యంగా ఉందని కేంద్ర ప్రభుత్వం ఈ ఆలోచన విరమించాలని లేకుంటే రైతాంగం నుంచి తీవ్ర ప్రతిఘటన ఎదుర్కోక తప్పదన్నారు. 2014 లో మేము అధికారంలోకి వచ్చిన వెంటనే రైతుల ఆదాయాన్ని రెట్టింపు చేస్తామని చెప్పిన బీజేపీ ప్రభుత్వం రైతుల నడ్డివిరిచే నిర్ణయాలు మాత్రమే తీసుకుందన్నారు. కేంద్ర ప్రభుత్వానికి మెజారిటీ ప్రజలు ఆధారపడి జీవనం సాగిస్తున్న వ్యవసాయ రంగంపై అసలు ఒక దృక్పథమే లేకపోవడం శోచనీయమన్నారు. గతంలో కూడా రైతుల వెన్ను విరిచే కార్పొరేట్ అనుకూల వ్యవసాయ చట్టాలను తీసుకువస్తే రైతాంగం వీరోచితంగా పోరాడి చివరికి కేంద్ర ప్రభుత్వం చట్టాలను రద్దుచేసి క్షమాపణ చెప్పాల్సి వచ్చిందని గుర్తుచేశారు. రైతులకు కావాల్సిన మౌళిక సదుపాయాలైన సాగునీరు, కరెంటు,మార్కెటింగ్ కల్పన విషయంలో కేంద్రప్రభుత్వం వద్ద ఒక స్పష్టమైన విధానమే లేదన్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్ ముందుచూపుతో తెలంగాణ రైతాంగం ఇప్పుడిప్పుడే కొంత బాగుపడుతుందని దానిని ఓర్వలేకనే కేంద్రంలోని మోదీ ప్రభుత్వం రైతుల వ్యతిరేక నిర్ణయాలు తీసుకుంటుందన్నారు. కేంద్ర ప్రభుత్వం ప్రజా వ్యతిరేక విధానాలను ఎండగట్టేందుకు, దేశంలోని రైతాంగాన్ని ఒక్కటిగా చేసి కేసిఆర్ ఆధ్వర్యంలో పోరాటం కొనసాగుతుందని మోదీ ప్రభుత్వాన్ని గద్దె దించేందుకు యావత్ రైతాంగం అంతా కేసీఆర్ వెంట కలిసి నడవాలని కోరారు.

ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో మహిళా సాధికారత



నవతెలంగాణ-గజ్వేల్

జాతీయ బాలికా దినోత్సవం సందర్భంగా మహిళా డిగ్రీ కళాశాలలో ప్రిన్సిపాల్ డా.పి వి ఉమా శశి ఆధ్వర్యంలో కార్యక్రమం నిర్వహించారు. ఇందులో భాగంగా బాలికల విద్య బాలికల రక్షణ బాలికలకు స్త్రీలకు గల ప్రభుత్వ పథకాలు, ప్రోత్సాహకాలు గురించి మహిళా సాధికారత విభాగం అధ్యక్షులు పి.సౌజన్య అవగాహన కల్పించారు. అలాగే అధ్యాపకులు విద్యార్థినులు సరైన మార్గంలో నడిచి ఉన్నత స్థానానికి చేరుకోవాలని సూచించారు. ఆడవారిని గౌరవించే సమాజం పురోగమిస్తుందని, ఆడపిల్లల అభివృద్ధి వల్ల సమాజం దేశం అభివృద్ధి పథంలో ముందుకు వెళ్తుందని అన్నారు. అలాగే ఆడపిల్లలు తమ బలహీనతలను అధిగమిస్తే ఎంతో ఉన్నత స్థానానికి చేరుకోగలరన్నారు. ఆ వంతు గా ప్రతి విద్యార్థి తమను తాము మెరుగుపరుచుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థినులు తమ నిజ జీవితంలో వారు ఎదుర్కొన్న వివక్షను, అలాగే వాటిని వారు అధిగమించిన విధానాన్ని పంచుకున్నారు.

రామలింగేశ్వరుడి హుండీ ఆదాయం రూ.3.50 లక్షలు



నవతెలంగాణ-దుబ్బాక

దుబ్బాక పరిధిలోని అక్బర్ పేట భూంపల్లి మండలం రామేశ్వరం పల్లిలో గల కూడవెల్లి శ్రీరామలింగేశ్వర దేవస్థాన హుండీ లెక్కింపు ప్రక్రియ మంగళవారం జరిగింది. గతేడాది 4 ఫిబ్రవరి నుంచి 24 జనవరి 2023 వరకు వచ్చిన ఉండి ఆదాయాన్ని శరభేశ్వర స్వామి దేవస్థానం ఈవో కె.రవికుమార్ పర్యవేక్షణలో లెక్కింపు జరిగిందని రామలింగేశ్వర ఆలయ ఈవో విశ్వనాథ శర్మ తెలిపారు. నోట్ల రూపంలో రూ.3,22,295, చిల్లర నాణేల రూపంలో రూ.27,986 మొత్తంగా రూ.3 లక్షల 50 వేల 281 ఆదాయం సమకూరిందని ఈవో వివరించారు. ఈ హుండీ లెక్కింపు ప్రక్రియకు దుబ్బాక వికాస తరంగిణి సేవా సమితి బృందం సహకారం అందించారని తెలిపారు. ఈ మెత్తం ఆదాయాన్ని బ్యాంకులో జమ చేయనున్నట్లు ఈవో విశ్వనాథ శర్మ వెల్లడించారు. ఆలయ కమిటీ చైర్మన్ పూజారి చంద్రం,ధర్మకర్తల మండలి సభ్యులు,భూంపల్లి పోలీస్ స్టేషన్ ఏఎస్ఐ బిక్యా నాయక్,పోలీసు సిబ్బంది,పలువురు పాల్గొన్నారు

దహన సంస్కారాలకు ఆర్థిక సాయం



నవతెలంగాణ-అక్కన్నపేట

అక్కన్నపేట మండలం చౌటపల్లి గ్రామంలో బోడుమల్ల చిన్న రాజయ్య (82) అనారోగ్యంతో మంగళవారం మృతి చెందారు. ఈ సందర్భంగా సర్పంచ్ గద్దల రమేష్ ఆధ్వర్యంలో నివాళులర్పించి, దహన సంస్కారాలకు రూ.5000ల ఆర్థిక సహాయాన్ని అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామంలో ఎవరు మరణించినా తప్పనిసరిగా రూ.5000 లు అందిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు ఇల్లందుల లావణ్య రమేష్, చుంచు మహేష్, కారోబార్ చుంచు పరుశరాములు, చుంచు రాజశేఖర్, తదితరులు పాల్గొన్నారు.

ఉద్యోగాలు సాధించాలి: ఎమ్మెల్సీ



నవతెలంగాణ-గజ్వేల్

విద్యార్థిని విద్యార్థులు ప్రభుత్వం పంపిణీ చేస్తున్న స్టడీ మెటీరియల్ తీసుకొని రాత్రింబవళ్లు కష్టపడి చదువుకోవాలని మెదక్ ఎమ్మెల్సీ డాక్టర్ యాదవ రెడ్డి, గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ చైర్మన్ నేతి చిన్న రాజమౌళి అన్నారు. మంగళవారం మండల విద్యాధికారి సునీత ఆధ్వర్యంలో విద్యార్థిని విద్యార్థులకు స్టడీ మెటీరియల్ పంపిణీ చేసే కార్యక్రమంలో వారు మాట్లాడుతూ విద్యార్థులు చదువుపై దృష్టి పెట్టి ఉద్యోగాలు సాధించాలని వారు సూచించారు. గతంలో ఏ ప్రభుత్వం కూడా విద్యార్థులకు స్టడీ మెటీరియల్ అందించలేదని ఉద్యోగ అవకాశాలు దక్కలేదని వారు గుర్తు చేశారు. తెలంగాణ ప్రభుత్వం సీఎం కేసీఆర్, మంత్రి హరీశ్‌రావు ప్రత్యేక దృష్టితో స్టడీ మెటీరియల్ ద్వారా చదువుకొని ఉద్యోగ సాధన ఖాయం అవుతుందని భావించి ఇలాంటి కార్యక్రమాలను ప్రోత్సహిస్తున్నారన్నారు. విద్యార్థులు చిత్తశుద్ధితో శ్రద్ధ పెట్టి చదువుకొని ఉద్యోగం సాధించి తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ జాకీర్, ఆత్మ కమిటీ చైర్మన్ కృష్ణారెడ్డి, ఎంపీపీ అమరావతి, జెడ్పిటిసి మల్లేశం, కౌన్సిలర్ గోపాల్ రెడ్డి. మండల విద్యాధికారి సునీత తదితరులు పాల్గొన్నారు.

అంధత్వ నివారణే సీఎం కేసీఆర్ లక్ష్యం



నవతెలంగాణ -గజ్వేల్

అంధత్వ నివారణే లక్ష్యంగా సీఎం కేసీఆర్ చేపట్టిన రెండో విడత కంటి వెలుగు విజయవంతంగా కొనసాగుతుందని మార్కెట్ కమిటీ చైర్మన్ మాదాసు శ్రీనివాస్ అన్నారు. మంగళవారం గజ్వేల్ మండలం అహ్మదీపూర్ గ్రామంలో కంటి వెలుగు శిబిరాన్ని ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో ఉన్న అందరూ కంటి వెలుగు కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. కంటి చూపు మందగించిన వారందరికి ఇది మంచి అవకాశమని పరీక్షలు నిర్వహించుకొని, వైద్యుల సలహామేరకు ఉచితంగా కళ్ల అద్దాలు పొందాలన్నారు.

ఆర్టీసీ స్పెషల్ సర్వీసులను వినియోగించుకోండి

రంగారెడ్డి రీజనల్ మేనేజర్ శ్రీధర్

నవతెలంగాణ - పటాన్‌చెరు

వసంత పంచమి పర్వదినం సందర్భంగా టీఎస్ ఆర్టీసీ గచ్చిబౌలి, ఎంజీబీఎస్ నుండి నడిపే స్పెషల్ సర్వీసులను ప్రయాణికులు సద్వినియోగం చేసుకోవాలని జనవరి 25, 26న నడుపుతున్నారని రంగారెడ్డి రీజనల్ మేనేజర్ శ్రీధర్ తెలిపారు. ఈనెల 25, 26న గచ్చిబౌలి, ఎంజీబీఎస్ నుండి బస్ లను నడుపుతున్నట్లు ఆన్‌లైన్ రిజర్వేషన్ కోసం %ఎఎ్‌.ఐ్‌ఎఏఅశ్రీఱఅవ.ఎఏ% లో బుక్ చేసుకోవాలని తెలిపారు. 25 వ తేదీన గచ్చిబౌలి నుండి 91227 సర్వీస్ నంబర్ తో 18:45 కు హనుమకొండ, 91228 సర్వీస్ నంబర్ తో 19:15 తో విజయవాడ, 91229 సర్వీస్ నంబర్ తో ఖమ్మంకు గచ్చిబౌలి నుండి ఆర్టీసీ సర్వీసులు నడుస్తాయని చెప్పారు. అదేవిధంగా ఎంజీబీఎస్ నుండి 25న 22:00 కు 91232 సర్వీస్, 23:00 కు 91235 సర్వీస్ గా బాసర, 26న ఉదయం 5:00 కు 91237 సర్వీస్, 6:00కు 91238 సర్వీస్ గా బాసర కు బయలు దేరుతాయని చెప్పారు. తిరుగు ప్రయాణంలో బాసర నుండి 14:30 కు 91239 సర్వీస్, 15:30 కు 91240 సర్వీస్ గా, 17:30 కు 91241 సర్వీస్ నంబర్ గా, 18:30 కు 91242 సర్వీస్ నంబర్ గా బాసర నుండి ఎంజీబీఎస్ కు ఆర్టీసీ సర్వీసులు ఉంటాయని పేర్కొన్నారు. కావున వసంత పంచమి పర్వదినం నాడు టీఎస్ ఆర్టీసీ స్పెషల్ బస్సులలో రిజర్వేషన్ చేసికొని సుఖంగా ప్రయాణించాలని ఈ సందర్భంగా ప్రజానీకానికి విజ్ఞప్తి చేశారు.

పుల్లూరు బండపై చక్ర స్నానం

నవతెలంగాణ -సిద్దిపేటరూరల్



స్వయంభూ లక్ష్మీ నరసింహస్వామి క్షేత్రం పుల్లూరు బండ పై ఐదు రోజుల పాటు వైభవంగా జరిగిన జాతర చివరి రోజైన మంగళవారం దేవాలయ వంశపారంపర్య అర్చకులు సంప్రదాయ బద్దంగా నిర్వహించిన చక్ర స్నానం(చక్ర తీర్థం) కార్యక్రమంతో ముగిసింది.. చివరి రోజు సుదర్శన నారసింహ హెూమం,పూర్ణాహుతి నిర్వహించారు. దేవాలయ వంశపారంపర్య అర్చకులు కలకుంట్ల కృష్ణమాచారి, గోవర్ధనం నవీన్ కుమార్, కలకుంట్ల వీణా చారి, చిలకమర్రి నరసింహా చారి,చిలకమర్రి రమణా చారి,శేషం శ్రీవాస్తవ ఆధ్వర్యంలో మధ్యాహ్నం సుదర్శన నారసింహ హెూమం నిర్వహించారు. హెూమం పూర్ణాహుతి అనంతరం సుదర్శన చక్ర పెరుమాళ్ ఉత్సవమూర్తిని,యాగ జలాన్ని తీసుకు వెళ్లి బండపై ఉన్న పవిత్ర పాలగుండం,లక్ష్మీ నరసింహస్వామి గుండాల్లో జలానికి శుద్ధి పూజలు నిర్వహించారు. అనంతరం హెూమ జలాన్ని గుండం జలాల్లో కలిపిన అనంతరం సుదర్శన చక్ర పెరుమాళ్ ఉత్సవ మూర్తికి గుండం లో స్నానం చేయించారు. సంప్రదాయ బద్దంగా వేద మంత్రాలతో అర్చకులు కార్యక్రమాన్ని నిర్వహించారు.. అనంతరం చక్ర పెరుమాళ్ ఉత్సవ మూర్తిని తిరిగి దేవాలయం లోని స్వయంభూ లక్ష్మీ నరసింహస్వామి కోవెల లో ఉంచారు.. దీంతో 5 రోజుల పాటు జరిగిన పుల్లూరు స్వయంభూ లక్ష్మీ నరసింహస్వామి స్వామి బండ జాతర ఘనంగా ముగిసింది.. కమిటీ చైర్మన్, వంశ పారంపర్య అర్చకులు కలకుంట్ల రంగాచార్య, పుల్లూరు గ్రామ సర్పంచ్ పల్లె నరేష్ గౌడ్,కమిటీ డైరెక్టర్లు ఎక్స్ ఆఫీషియో సభ్యులు కలకుంట్ల వెంకట నరసింహా చారి, డైరెక్టర్లు కోడూరి శ్రీనివాస్, మొలుగు లక్ష్మీ మల్లేశం, తదితరులు పాల్గొన్నారు

ద్విచక్రవాహనంపై అదుపు తప్పి వ్యక్తి మృతి

నవతెలంగాణ జగదేవపూర్



ద్విచక్రవాహనం అదుపుతప్పి వ్యక్తి మృతి చెందిన సంఘటన జగదేవపూర్ మండల పరిదిలోని జంగంరెడ్డి పల్లి గ్రామంలో చోటు చేసుకుంది. ఎస్ ఐ కృష్ణమూర్తి తెలిపిన వివరాల ప్రకారం గజ్వేల్ గ్రామానికి చెందిన పెద్దోల్ల ప్రవీణ్ 21 పల్సర్ ద్విచక్ర వాహనంపై పై తన స్నేహితులైన సన్నీ, చరణ్ లతో కలసి కొండపోచమ్మ వద్ద జాతరను పురస్కరించుకుని నిర్వహిస్తున్న ఓ ప్రైవేట్ ఈవెంట్ కు వెళ్లి తిరిగి వస్తున్నా క్రమంలో మంగళవారం తెల్లవారుజామున జగంరెడ్డి పల్లి గ్రామంలో గల మూల మలుపు వద్ద అదుపుతప్పి గుంతలో పడిపోయారు. కాగా అక్కడి నుంచి వారిని గజ్వేల్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు చికిత్స పొందుతూ ప్రవీణ్ మృతి చెందాడు. మిగతా వారికి చికిత్స అందిస్తున్నాట్లు తెలిపారు.బాధితుల కుటుంబ సభ్యుల పిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.